SOME PAGES IN THE
ORIGINAL CONTAIN
FLAWS AND OTHER
DEFECTS WHICH
APPEAR ON THE FILM

పురుషోత్తమకవి, పాటిబండ

కంసవిజయము

సత్తెనపల్లి, 1929

Record no. 569

Puruṣōttamakavi, Pāṭibaṇḍa

Kaṃsavijayamu

Sattenapalli, 1929

Record no. 569

Bibliographic Record Target

పురుషోత్తమకవి, పాటిబండ.

కంసవిజయము / శ్రీ పాటిబండ పురుషోత్తమకవిగారు.- సత్తెనపల్లి : భారతీగ్రంధమండలి, 1929.

(2), ii, 19, 146, iii, (6) p. ;16 cm.

Record no. 569


Purusōttamakavi, Pāṭibaṇḍa.

Kaṃsavijayamu / Śrī Pāṭibaṇḍa Purusōttamakavigāru.- Sattenapalli : Bhāratīgrandhamaṃḍali, 1929.

(2), ii, 19, 146, iii, (6) p. ;16 cm.

Record no. 569

DAMAGE BOOK



సారస్వత నికేతనము
వేటపాలెం
క-89
పుస్తకము పేరు
గ్రంధకర్త
పుస్తకము సంఖ్య 5116 వర్గ సంఖ్య
5116

భారతీగ్రంథమండలి కుసుమము ౩.

ఓమ్.

కంసవిజయము

శ్రీ పాటిబండ పురుషోత్తమకవిగారు



భారతీగ్రంథమండలి,
సత్తెనపల్లి.

౧౯౨౯ వెల రు ౧

తెనాలి,
లలితా ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

ప్రధాన పోషకులు

మహారాజశ్రీ దొడ్డా గంగిరెడ్డిగారు,
గ్రామమున్సబ్, కోటనెమలిపురి.
,, పసుపులేటి నరసయ్యగారు,
చండ్రాజుపాలెం

రాజపోషకులు

మహారాజశ్రీ తేతలి వీరారెడ్డిగారు, రాజమహేంద్రవరము
,, బాలినేని రత్తయ్యగారు,
సత్తెనపల్లి కోఆపరేటివు యూనియన్ ప్రసిడెంటు, పెదకూరపాడు
,, నామాల చినకోటయ్యగారు,
నందిరాజుపాలెం

పోషకులు

మహారాజశ్రీ ఆవుల పిచ్చిరెడ్డిగారు,
పంచాయితికోర్టు ప్రసిడెంటు, దొడ్లేరు.
,, కొత్తపల్లి రామనాథంగారు,
గ్రామకరణం, చండ్రాజుపాలెం.
,, పుణ్యాల హనిమిరెడ్డిగారు,
కోనంకి ఫారెస్టు పంచాయితిప్రసిడెంటు, కోనంకి.
,, మేడికొండూరు ఆనందయ్యగారు,
సత్తెనపల్లి.
,, తంగెడ వెంకటనారాయణరావుగారు,
గ్రామకరణం, తంగెడ.

స హా యు లు

మహారాజశ్రీ. జానపాటి నరసింహారావుగారు

రాయదుర్గం

,, దొంతిరెడ్డి పుల్లారెడ్డిగారు

లంకెలకూరపాడు

,, ద్వారంపూడి వెంకటరెడ్డిగారు

అనపర్తి

,, పుణ్యాల సర్వారెడ్డిగారు

కోనంకి

,, చింతపల్లి సత్యనారాయణగారు

పిన్నలి

,, మాఁటేటి వెంకయ్యగారు

గుండాలపాడు

,, దేవరశెట్టి పెదసత్యనారాయణగారు

బెల్లంకొండ

,, పెండేల నరసింహంగారు

పాపయపాలెం

,, వడ్డమాను వెంకట నరసింహయ్య గారు

సౌపాడు

మ న వి.

ఈ మండలి స్థాపితమై రెండు సంవత్సరములు గతించినను మా నిబంధనము మేర నిర్వర్తింప లేకపోవుట యటుండ మొదటి సంవత్సరపు గ్రంథములనేనియు నింతవఱకు నొసంగఁజాలనందులకుఁ జదువరులును చందాదారులును బ్రార్థితులు. మేమిట్లు నొనరించుటకుఁ గారణము లేకఁబోవలేదు. అదియును బోషణలేకఁ బోవుటయేయని మనవిఁజేయవలసి వచ్చినందులకు వగచుచున్నారము.

ఇదివఱలో విజయ, హిమ్మత్ సింగుల నొసంగియుంటిమి. నేడీ కంసవిజయము నొసంగుచున్నారము. తలంచియుండిన ప్రకారము ముకుందవిలాసము (కాణాద పెద్దన విరచిత ప్రబంధరాజము) నొసంగి యుండవలసినది, కాని కారణాంతరముచే నద్దాని నొసంగఁజాలకఁ బోయితిమి. బహుశః త్వరలో నద్దాని నొసంగఁగలమేమోనని భావింతుము.

ఈ కంసవిజయము శుద్ధాంధ్రకృతిగ కీ॥ శే॥ పాటిబండ పురుషోత్తమకవి విరచితము. తదితర విషయముల నీకృతిని గుఱించి తెలివిడియందుదాహృతం బగుట చర్వితచర్వణ మగునని మానివేసితిమి.

ఈ ప్రాచీనగ్రంథమును మూలమున్నదానిని బయటకు దీసి ప్రకటించుట కవకాశ మొసంగిన యేతత్కృతికర్తల దౌహిత్రులగు శ్రీయుత సంబూరి వేంకట శేషయ్యగారికిని శ్రమఁదలంచి తెలివిడి నొసంగిన యుభయ భాషాప్రవీణ శ్రీయుత మిన్నగంటి గురునాథశర్మగారికిని మేమెంతయుఁ గృతజ్ఞులము.

గ్రంథమండలికి ప్రధాన, రాజ, పోషక, సహాయులుగా చేరి మాకు తోడ్పడిన ఉదారహృదయులకు కృతజ్ఞతానందనము లర్పించుచు యికముందును మండలియందు అభిమానముంచి తోడ్పడ వేడుచున్నారము.

మా యోపినంత భాషాసేవ నీవిధిగఁ జేయఁదలంచితిమి. క్రియాలోపము పొసంగినను మా యాశయలోపము జరుగకుండునటు లొనగూర్ప నాంధ్రసహాశయులఁ బ్రార్థించుచు నింతతో విరమించితి.

భారతీ గ్రంథమండలి.
సత్తెనపల్లి.
శుక్ల చైత్ర శు ౧ లు

ఇట్లు బుధవిధేయుడు,
గాదె రామకోటిరెడ్డి
సంపాదకుఁడు.

ఓమ్.

తెలివిడి.

చదువరులారా!

“విశ్వశ్రేయః కావ్యమ్” అను పలుకును దిలకించి కవిచందురులు గబ్బంబులొనరించి మనయెడఁదలకుఁ బబ్బంబులు గలిగించుచుండిరి. పలురకముల సంతసం బుల్లంబుల వెల్లివిరియుంగాని యయ్యది దీనికి సాటిగాదని యిదివఱకే పెద్దలుద్దవిడి నుడివియుండిరి. అట్టి తులలేని యెలమికి నెలవైన గబ్బికబ్బంబులు దొలుదొలుత జేజేల బాసలోనుండి యల్లనల్లనఁ దెలుఁగునకు దిగినవి. కనుకనే నన్నయ కవితమున నప్పలుకులు గుప్పలుగానొప్పినవి. రానురాను సన్నగిల్లినవి. కనుకఁ దిక్కనకయితలో మిక్కిలి తెలుఁగుపలుకులు కులికినవి. అసలు తెలుఁగుఁ బలుకులతోఁ బద్దెము వ్రాయుట పెద్ద వేఁగు. ఈకొట్టరువు తిక్కన సోమయాజి వ్రాసిన యాంధ్ర భారతోత్తర రామాయణములలోనే అచ్చాంధ్ర నిర్వచన గ్రంథములు పుట్టుటకు విత్తనములుగలవు.

ఆతిక్కనకయితలోని తెనుఁగు నుడికారపు సొంపున కబ్బురంపడియచ్చతెనుఁగున యయాతి చరిత్రమును పొన్నిగంటి తెలఁగన్న వ్రాసెను. దానింగనుటచేతనే అడిదము బాలభాస్కర కృత శుద్ధాంధ్రరామాయణము కూచిమంచి తిమ్మకవి కృతములగు నచ్చ తెలుఁగు నీలాసుందరీ

పరిణయము నచ్చ తెలుఁగు రామాయణము మొదలగు తెలుఁగు పొత్తములు బయలుదేరినవి. పిదప.

కం. వచనము లేకయు వర్ణన రచియింపఁగఁ గొంతవచ్చుఁ
బ్రౌఢులకు అని తిక్కనసోమయాజియు,

ఉ. అచ్చతెలుంగుపద్దె మొకఁడైనను గబ్బములోన నుంచినన్
మెచ్చనియాడుచుందురు

అని పొన్నగంటి తెలఁగన్నయు వామెత్తి వాక్రుచ్చుటం దర్వాతివారు దెలిసికొని తాము వారికంటె మిన్నలగుటకుఁ గాఁబోలు మిగుల జతనంబున రెండు నేమమ్ములం బాటించి " శుద్ధాంధ్ర, నిర్వచన, కావ్యముల వ్రాసిరి.

దండి తన దశకుమారచరితమున "లలితవల్లభారభస దత్త దంత క్షత వ్యసన విహ్వలాధరమణి" యగు మంత్రిగుప్తుఁచే నొక యుచ్ఛ్వాసము నిరోష్ఠ్యముగాఁ బలికించు చెతురుం జూచి వింతనుడికారముల కుబ్బిపోవు రామరాజభూషణుఁడు, ఓష్ఠ్యము – ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము – అచల జిహ్వము మొదలగు రకముల పద్దెములను నుడువఁగా నెమ్మదిగాఁ దిమ్మన్నయరసి తన యచ్చతెల్గు రామాయణమున నయోధ్యకాండలో

సీ. చలి యిక్కడిండి యండెలతేని జిగిసేగ
సింగాణిఁ జెరిచిన చేతకాఁడ

జడదారి నెలదంటఁ జక్రచ్చు అగయాళి
రాకాసిఁ జెండిన రాచకంద

అని దశరథుఁ బెదవి తగులకుండ నేప్పించినాఁ మిశ్రాంధ్ర

మఱి, మఱింగంటి సింగరాచార్యుఁడో
యను నిరోష్ఠ్యరామాయణము వ్రాసి యంతం దనివి సనక సీతాకల్యాణము నచ్చాంధ్రనిరోష్ఠ్యముగా వ్రాసెను. తర్వాతి వారచ్చెరువొంది తమ సత్తి నెఱుకసేయఁగావలయు శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకావ్యముల వ్రాసిరి. అట్టిది పుష్పబాణవిలాస మొండు కలదు. ఒకటి యననేల? నూఱేండ్లనుండి యెన్నియేని వెల్వడినవి. దేవులపల్లి నృసింహశాస్త్రిగారు "అచ్ఛాంధ్రి నిరోష్ఠ్య నిర్గద్య సారంగధరచరిత్రము" వ్రాసిరఁట. తుదకు రాయబహదూరు కందుకూరి వీరేశలింగము గారు సైత మెసరేగి శుద్ధాంధ్రభారతసంగ్రహము. శుద్ధాంధ్ర రసికజనమనోరంజనము వ్రాసి యంత నిలువక శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచన నైషధమును వ్రాసి విడిచిరి. అసమ్మానం గోరిక యేరికుండదు?

రామరాజభూషణుఁ డొకచో 'వర్గపంచకరహితసుగంధి వృత్తము' నొక్కదానిని వ్రాయఁగాఁ గానాదము పెద్దన సోమయాజి 'శేషశైలేశలీల' యను పొత్తమునెల్ల నానేమంబున దొమ్మిది యక్కరములతోడనే వ్రాసెను. అందును ముక్తపదగ్రస్తములుం గూడ గలవు. అది యట్లుండె.

అయ్యలారా!

తమ తలంపుల పెంపుల వెలువరించుటలయందీ నేమమ్ము లెట్టి చదురులకేనిం గొంత యడ్డువడి కయితంపు వెల్లువ సొంపునడగించునని చెప్పకతప్పదు. చవియెఱిఁగిన చదువరుల కీత్రోవ లింపు నింపవని కొందఱందురు. నిజమే. కాని యొక్కయచ్చతెలుంగు నేమమ్మునే పాటించి వ్రాసిన నిట్లను కొనుటకే నిచ్చగింపను. ఈయచ్చతెనుఁగు నేమంపు ముళ్లు కయితంపు వెల్లువ కడ్డుపుల్లలొకవేళ నొకచోటఁ గొంచిక కైతగాండ్రకైన నగుఁగాక చదురులకన్న నోయిసుమంతయుఁ గావు. రెండుబాసల తేనియలంగలిపి త్రాపువలవాటు మొయిఁ జదువరులకు మొదట నెట్టులేనియుండుంగాని దీనికిసైత మెంత చవిలేదు? ఎంతసొంపులేదు? ఎంత కులుకు లేదు! ఒకవేళ లేకున్న నాతప్పుకయి చందురులదేకాని బాసది కాదని యంజలి సేసి విన్నవించుకొనయెదను.

అట్టి యందము చందము గల జిలిబిలి తెలుఁగుల కబ్బమే యీకంసవిజయము. చవిచేటనియెంచు నిరోష్ఠ్య నిర్గద్యాదినియమములు లేవు.

దీనిని వ్రాసిన పురుషోత్తమ కవి సయితము.

« ఏనేలంగలవారి కాపుడమి పల్కే మంచిదెన్నుండెనకా॥
కంస 1—29

అనెను. ఏనేలవారికాచోటి బాసయేకాదు మంచిది « దేశభాషలందు తెలుఁగు లెస్స » యని పెరవారిచే సయితము పేరుఁ గన్నది.

మానుసులకేమి? వేల్పు మెచ్చపలెఁగదా? యని యందురనికాఁబోలు.

« బుత్తిఁ ముత్తత్తిలొసంగు వేల్పుఁ బలుకుల్ వోఁజేసి
కంస. —28

అని జవాబుసెప్పుకొనెను.

౨

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకాలో « పాడిబండ్ల » యను నూరుకలదు అందు « భారద్వాజగోత్రము » వారార్వేల నియోగి బ్రాహ్మణులుండిరి. వారు నిచ్చలు లాఁతులకు లగ్గుసేయు నిచ్చగలవార. ఆవంగడమ్ము నందొకకొమ్మను వెలిగించుచు వీరన్నపట్టె « యుత్తరుండు » కరణికము సేయుచుఁబజనల జడినొండింపక మేళ్ళుగూర్చుచుండును. ఆయుత్తరునకు మన పురుషోత్తముండును గురుమూర్తియు నను కొమరులిరువురు పుట్టిరి.

అందు గురుమూర్తి

సీ. చదివవేలుపు బాససరిముట్టఁ దెల్వి జేఁ దెలుఁగుల గుట్టెల్లఁ దేటపఱిచె.
కంస. 1—25

అను పద్దెమువలన గొప్ప కైతగాఁడని తెలుచున్నది. అతఁడు గద్వాల సంస్థానమును మెట్టి యాతని మెప్పించి „వర్షాశనము,, గైకొనెనఁట. ఇతని యన్నయగు పురుషోత్తముఁడే మనయీ కబ్బంబు వ్రాసిన దొడ్డకయిచందురుఁడు. చమనవులు చమురులు మేల్గొనముల కుమురులు కయిచందురులు నగు నీయిరువురు కొమరులఁ గన్న పాటిబండ ఉత్తరార్యుని పున్నెముల బాగు నెవరు కొండాడఁగలరు ?

పురుషోత్తమకవి కీర్తిశేషుఁడైనది ది 23-7-1882 తేదియఁట. అప్పటికీమేటికి డెబ్బది మూఁడేండ్లున్నవంట. కనుక నితఁడు 1809 వ యేటనే నెలలోనో పుట్టియుండును. నేటి „సోదరకవుల,, వలె నానాటి యీసోదరకవులును గడుంగడు వాసికెక్కి యెదిరికి గుండె గాలమువలె మనిరఁట ఇరువురు నిరుబాసల గడిదేటిన దిట్టలఁట. కాకున్న నచ్చ తెలుఁగు పొత్తము వ్రాయుటరిదికదా?

సిగ్గుమొయి నుగ్గడింప లేదేమోకాని మన పురుషోత్తమ కవియుఁ దన తమ్మునితోఁగూడ గద్వాల వెళ్ళియుండును ఈపాటి లేనిమేటి 1 చిత్రకేతూపాఖ్యానము 2 శివరాత్రి మాహాత్మ్యము మున్నగు పొత్తముల వ్రాసెనఁట. వంశాభిమానులా పొత్తములంగూడ నచ్చొత్తించి చరితార్థులయ్యెదరుగాక. తమకుఁ బిల్లలు పుట్టి పోవుచుండుటచేఁ దల్లిదండ్రులీపట్టిని „పిచ్చయ్య,, యనియుఁ బేరబందుగులు „పురుషోత్తముఁడు,, అనియుఁ బిలుచుచుండిరఁట „పాటిబండ్ల పిచ్చయ్యగారు,, విద్దెలయొజ్జ యనుపేరు తెలుఁగు నాట

నలముకొనుటతోడనే మండెపూడి, తాళ్ళూరు, పాములపాడు మున్నగు నూళ్లనుండి యెందఱో నరుదెంచి విద్దెల నబ్బసించి కయితగాండ్రయిరఁట. ఇతని సిసువు (శిష్యుఁడు) నగు రాయసము హనుమంతరాయ కవి (పాములపాడు) సిసువుల పోటీ పందెమున వ్రాసిన 'ఘూళికోపాఖ్యాన కల్పితకావ్యము, నేటికింగలదఁట „పాటిబండ్ల పిచ్చయ్యగారు,, అని పేరెఱుంగని వృద్ధ సత్తెనపల్లి తాలూకాలో నేటికిని లేఁడనుట పొగడ్తపాల ముందాటుటకాదు. వీరివంగడమువారు గొప్పపదవులలోఁ గల్గరుఁ. వీరిమనుముఁడే సుప్రసిద్ధ న్యాయవాదియు గర్తపురీ నివాసుండును సుకవియు హనుమచ్ఛతకాది గ్రంథకర్తయు నగు శ్రీసూర్యనారాయణరావు పంతులుగారు

3

సహజపాండిత్యుఁడగు బమ్మెర పోతనామాత్యుఁడు శ్రీమదాంధ్రమహాభాగవతము రచించి లోకము నుద్ధరించెను. ఆయాంధ్రభాగవతమునందలి దశమస్కంధములోని పూర్వభాగముం గొంత గ్రహించి మన కవి కంసవిజయము వ్రాసెను. కథ యందఱెఱింగినదియ.

ఇందు దేవకి పెండ్లి మొదలుకొని కంస మరణము వఱకుఁగల కథ వర్ణితము మొదటిపాళమునఁ. బూతన మృతి వఱకు, రెండవ పాళమున బ్రహ్మ గర్వభంగమువఱకు మూఁడవ పాళమునఁ గంసుని మృతి వఱకుఁ గథ కలదు

గోపికావస్త్రాపహరణకథ యేలనో తల్లికి నోట విశ్వముం జూపిన విలాసానంతరమే యిందు వర్ణింపఁబడినది. భాగవతమున వత్సబకాఘాసురవధలు, బ్రహ్మ కాళీయ గర్వభంగములు వర్ణింపఁబడిన యనంతరము గలదు. కృష్ణుఁడు బాల్యము దాఁటిన వెనుక నీకార్యమొనర్చిన నసాధిత్యమని శంకించి కవి గోపికావస్త్రాపహరణకథను ముందునకు మార్చి యుండును. అయినను భాగవతమునఁగూడ గోపికావస్త్రాపహరణము గోపీజనలాలనాదులు పౌగండవయస్కుఁడయియే యొనర్చినట్లు కలదు. కనుక నీమార్పునకుఁ బ్రబలకారణము కన్పింపదు.

మఱియు నిందు సుదర్శనుండను గంధర్వుని శాపవిమోచనము చేయుట, నందుని వరుణనగరమునుండి తెచ్చుట యను విషయము లుజ్జగింపఁబడినవి. ఇవియు శ్రీకృష్ణపరమాత్మమాహాత్మ్యముల బోధించు నవియే కదా?

ఋతువుల భాగవతమునందువలె నొకచోటనే వర్ణింపక వర్షశరదృతువులు మాత్రము రెండుమూఁడు పాళముల వర్ణింపఁబడినవి. ఇది యుచితము. ,, కార్చిచ్చు ,, నకుముందు గ్రీష్మమును వర్ణించిన బాగుగానుండెడిది.

వర్ణనములు

కం॥ పురసింధునగర్తినశశి
సరసీవన మధురతి ప్రసంగవిరహముల్
పరిణయ తనయోదయనయ
విరచనయాత్రాజిద్ధాత్య విభువర్ణనముల్॥

కావ్యమున నుండవలయునని యొకమతము.

ఇందు పురవర్ణనము 1-42 ప. మొదలు సాంగముగాఁగలదు.

వర్షఋతువు. 2-134 శరత్తు. 3-92 నదీవర్ణన 3-8 విరహము రెండుమూడుపాళములను, జలక్రీడ 3-119 సూర్యోదయాదులు 3-147-150 ఇట్లు మఱియు మనోహరవర్ణనములు గలవు.

[illegible] జూచుచుండుటం గాఁబోలు నెట్లు [illegible] మాఁడుఁడు.

[illegible] సున్న మక్కళించినజాలె
[illegible] గుచ్చెళ్ల యందుదోషి. కం. 3-94
[illegible] 168 వటవృక్షము 2-159 మొదలై

[illegible] యును వచనముల నల్లెడవాడెను.

అంత్యప్రాస 2-137; 1-141
శ్లేష 3-28
అతిశయోక్తులు 2-141 స్వభావోక్తులు. 3-94;
అర్థాంతరములు 2-132; 95.

ఇట్లలంకారము లందందుఁ గలవు.

రసములు,

విప్రలంభశృంగారమునకు 3_106 నుండియు
కరుణము 3_21; 1_59

హాస్యభీభత్సములకు 1_168 ఇట్లందం దాయారసము లించుకకలవు. ప్రతినాయకుఁడగు కంసపాత్రమును సంస్కరించి చిత్రించిన బాగుండెడిది.

అనుకరణము.

చ॥ తగులము తెచ్చుటంగలవు
తాతబలాతన కూఁతుఁగోరఁడే?

ఇట్టిపద్యములు పెద్దన్ననుండి పుట్టి [illegible] విచిత్రములుగాఁ గావ్యములందుఁ బ్రవహించు [illegible]

ఈకవికి భాగవతమునం దెంత గాఢభ [illegible] కరణముల చాటఁజాలెడి.

సీ-తోయంబులివియని తొలఁగక చొచ్చెదు
తలఁచెదు గట్టునఁ దరలని [illegible]
మంటితో నాటలు మానవుకోరాడ
దున్నత స్తంభంబులూపఁబోయె
దన్యుల నల్పంబు లడుగంగఁ బోతెదు
రాచవేఁటలఁ జాల నవ్వఁదెచ్చె
దలయవు నీళ్ళకు నడ్డంబు గట్టెదు
ముసలిపై హరివృత్తి మొనయఁజూచె

దంబరంబు మొలకు నడుగవు
తిరిగెదవిాకఁ గల్కి చేతలేల పుత్ర

భాగవతము-దశమ_పూర్వభా_377

అని మర్మంబులెత్తి యశోద పల్కెను.

ఇట్టి పట్టుననే "వలదన్న నీటిలో వదలక తిరిగెద వల నటఁబడి యెత్తె దలమిగుండు...కంస॥ 2పా_67ప_ అని యనుకరింపఁబూనినాఁడు.

చాణూరుఁడు,

[illegible] నను డాసి జలరాశిఁ జొరరాదు
నిగిడి గోత్రముదండ నిలువరాదు
[illegible]ంభిని క్రిందికిఁ బోరాదు
మనుజసింహుఁడ నని మలయరాదు
[illegible]డ వైతుఁ జెయిచాఁపఁగారాదు
బెరసి నాముందటఁ బెరుఁగరాదు
[illegible]హింసకుఁ బోరాదు నను మీాఱి
శోధింతుఁ గానలఁ జొరఁగరాదు

దశమస్కంధము-పూర్వ 1340 ప.

అని భాగవతమునఁ బల్కఁగా

గా. మున్నీటంబడిపోయినగా గడుపులోమోకాళ్లుసాఫ్పించినగా

కంస. 3_197

అని తేలఁ బల్కెను బురుషోత్తముని చాణూరుఁడు.

కృష్ణుఁడు తమ వస్త్రములనపహరింపఁగా గోపికలు

సీ. బహుజీవనముతోడ భాసిల్లియుండుటో
గోత్రంబు నిల్పుటో కూర్మితోడ
మహి నుద్ధరించుటో మనుజ సింహంబవై
ప్రజలఁ గాచుటో కాక బలిఁ దెరల్చి
పిన్నవైయుండియుఁ బెంపువహించుటో
రాజుల గెల్చుటో రణములందు
గురునాజ్ఞసేయుటో గుణనిధివై
బల ప్రఖ్యాతిఁ జూపుటో భద్రిలీల

దశమస్కంధ. పూర్వ 821 ప.

అని మొఱవెట్ట నట్టియెడఁ బురుషోత్తముని గోపిక…

సీ. పుడమి విత్తనములు పోకుండ నిల్పుటో......

కంస.

అని యందురు.

ఇట్లు మహాకూపారంబైన భాగవతమునందు… జిన్నదియగు నీకంసవిజయమునను నొండుత్రోవ… వినువులేక యీదశావతారముల వేసములు వర్ణి… త్తమకవి 3-23 పద్యమునను, దండకమునను 2-206 … యందును 3-157 మఱియు 3-63 మొదలుగాని 66 వఱకు వర్ణించుచును నాగాంగనలు కృష్ణునితో,

గీ. మమ్ము పెండ్లిసేయు మాప్రాణ వల్లభు
ప్రాణమిచ్చితావు భక్తవరద!

నీవుసేయుపెండ్లి నిత్యంబు భద్రంబు
పిన్ననాటిపెండ్లి పెండ్లికాదు.

దశమ-పూర్వ 688

అను ముద్దులొలుకు కమ్మనిపద్దెము ననుకరింపఁబోయి హాస్యాస్పదుఁడై నాఁడు చూడుఁడు.

మొదటిపెండ్లి నేఁడుతుదముట్టె. కం॥ 3-21

దేవకి కంసున కడ్డమువచ్చి

ఉ. అన్న శమింపుమన్న తగదల్లుఁడు గాఁడిది మేనగోడలా
మన్నన సేయుమన్న వినుమానినిఁ జంపుట రాచపాడిగా
… వె మనఁగదన్న మహాత్ములుపోవు త్రోవఁబో
… దరిఁ గదన్న నినుఁగా శరణంబు వేఁడెదన్.

… యిత్తి పటుపద్యము దశమ-పూర్వ 150

… తురు కంస 1-130

… షోత్తముని దేవకి వాయెత్తి విలపించినది.

… ను,

… న్నియు ముద్దరాల బలనీ సేమంబ చింతించు

దశమ-పూర్వ 82

పురుషోత్తముఁడో.

క. చెలియల్ పిన్నది ముద్దరాలెపుడు నీసేమంబ కోరున్

కం 1-59

ని మక్కికి మక్కిగాఁ గుక్కినాఁడు

శరద్రాత్రిం గాన మొనర్పు కృష్ణుసన్నిధికి గోపికలు వచ్చుఘట్టమున భాగవతము నందలి వచనమునకు వచనముఁ బద్యములకుఁ బద్యములు గలవు.

సీ. ప్రాణేశుఁ డెఱింగినఁ బ్రాణంబునకుఁ దెగు
దండించు నెఱింగిన ధరణివిభుఁడు
మామ యెఱింగిన మను వెల్లఁ జెడిపోవుఁ
దలవరి యెఱింగినఁ దగులు సేయు
తలిదండ్రు లెఱింగినఁ దల లెత్త కుండుదు
ఱేరా లెఱింగిన నెత్తిపొడుచు
నాత్మజు లెఱింగిన నాదరింపరు చూడి
బంధువు లెఱింగిన బహిరా[illegible]
ఱితరు లెఱిఁగిరేని నెంతయుఁ జుల్కఁగాఁ
జూతు రిందు నందు సుఖము లేదు
యశము లేదు నిర్భయానందమును లేదు
జారుఁ జేరఁ జనదు చారుముఖికి.

పురుషోత్తముఁడు.

సీ. అమ్మ యెఱింగిన........

ఇట్లు గర్భిణీవర్ణన, వృషభాసుర సర్వవర్ణనములు గోపీవిరహము మొదలైన వానికిం బుట్టినిల్లు భాగవతము.

భాగవతమున నక్రూరుఁడు కృష్ణునిదండకమునఁ బొగడఁ బురుషోత్తముని బ్రహ్మదండకమునఁ బొగడును.

నాగాంగన లింద్రవజ్రమునఁ బొగడ.

"నీయాన యెవ్వారిని నిగ్రహింపం డాయు గ్రిపాపాకృతిం
నందఁ డింకం — దశమ-పూర్వ 689

పాటిగాఁ బోలుఁ బురుషోత్తముం డనుకరింపఁబోయి యతిసర్వత్ర వర్జయేత్ అనినట్లు యతిసర్వత్ర వర్జించి యింద్రవజ్రముం జెప్పెను, చూడు. కంసవిజయము. 3-46

అనుకరణమను కరణము కాని సహజమెట్లగు? సహజానందము కృత్రిమమున కెట్లు లభించును?

దీని ననుకరణ మనుటకంటె భాగవతమయచాంద్ర[illegible] పవిత్రిత మయ్యెననుట యొప్పు? దానియందీకవి [illegible]ర్థుఁ డయ్యెను.

[illegible]ములు.

[illegible] తెలుంగు పొత్తమున సాంస్కృతిక పదము [illegible] తెలఁగన్న తిమ్మకవ్యాదులు నియమము సేసి [illegible]కవియు.

[illegible]దవకుండఁ గావించుచో నూరి
[illegible]సిఁ బొందు పేరుచోట
నవియుఁ బలుకఁబడియె నందును దెలియుట
కలవి కాదటంచు నట్టిమఱుఁగు.

అనియెంగానఁ దద్వ్యతిరిక్త స్థలంబుల సాంస్కృతికము లుండరాదయినను బ్రమాదవశంబునఁ గాఁబోలు నందందుఁ గన్పించుచున్నవి.

ప్రేల సంగతిఁ బూఁదోఁట వసించి— కం. 3-164

కడుపు దోసపండుగతి— 3-130

ఏరీతిఁ— 3- 50

తెల్పుగతి— 3-148

అప్పాల తెప్పలం దేలి — 3-120, 1-49, 1-101

తెలిపిని బొంది నిక్కముగ దేవుఁడు— 2- 61

తెలియంగ నబ్రమే దేవు నడత— 3- 58

ఆయు విడు— 1- 5

సరసులు— 1- 44

ఆచరించు, చరించు మొదలైనవియుం గలవు.

ద్రుతప్రకృతులు కళలుగాఁ బడినవి.

కం. ఆతఁడు చెదురాకొమరుల...నుండ

గా తండ్రి— 1-62

కం. చేకామగ......కుచ్చు

ల్గాకొండ......... 3-53

సుగలం పాఁపతేఁడు......

గాపసిండి— 1-181

మఱియు దుస్సంధులు.

చన నీడ్పెన్నవి— 2-27

ఇట్టివి భాగవతమునందుం గలవు.

"అనిలో నన్ను నెదిర్చి......భూమండలి

న్నసయంబుల్......ఎట్లోర్తున్ను మానాయకా.

భాగవతము. ఉ. భా.

ఎత్తుక—2-11 పట్టుక 2-46 ఈడ్చుక 2-48 కాచుక 2-71 అందుక, 2-88 తోడుక, 2-127 తన్నుక, 2-15. 48.

"కొని" చేరుటకుం బదులు "క" మాత్రము చేరెను. ఇట్టివి విజయవిలాసమునం గుప్పలు కుప్పలు. మఱియుఁ గవి సార్వభౌమకృతిరత్నమగు అచ్చతెలుఁగు రామాయణమున అయోధ్యకాండలో

గీ. అడుగు పట్టుక మొఱసేయఁదొడఁగె నపుడు.

ఆరణ్యకాండమున,

[illegible] మాయు ముదుచుక యుండెఁబో

[illegible]డమున

[illegible] పిట్టుక మొనసి యుచ్చెనఁటిపై నరుగ

[illegible]ండమున

[illegible] గొఱవి కోలలు పట్టుకయేఁగి

[illegible]ఁగలవు. కనుక నివి దోషములుగాఁ బరిగ

[illegible]లయును.

చేతను 2-24 మఱలఁజేతు 2-89

ఏమిసేతునో కందామని 3-50

సేఁగఁ తీతుఁ దెమ్మని 2-178

ఇవి బాలవ్యాకరణ కారుని మతమున నపశబ్దములు.

క్త్వార్థక సంధులుంగలవు.

మఱచిట్లు సేసితి౯ 3_66

మోసంచు 3_77

మేలొందట్లు 1-84 ఇట్టివికలవు.

“వెఱచిట్లంబుధినాధనందనులు దోర్వీర్యంబు,, అని పూర్వకవి ప్రయోగము లుండుటంబట్టి సమాధాన పఱుచుకొన వలయును.

కలుగిమ్మెందెల్పి 1-84 ఇట్టి సుగాగమ విరహిత ప్రయోగంబులుం గలవు.

జవ్వనంపన్నువ 3-93 ఇట్టివి, [illegible] లందం దుండెను గాబు (శబ్దము) 3_83; 1_[illegible]; 1_[illegible]; 2_134; 2_141; ఈపద్యములంగలవు. [illegible] మన్వయించుట లేదు, అర్థము చింత్యము.

1_98 శాస్త్రీత్వేతి, అనియు, దండకమునం [illegible] అనియుం గలదు. అర్థము మృగ్యము.

ఇట్లే యొందందుఁ గొన్నిపద్యంబుల [illegible] గలవు. కొన్నింటిసవరించితింగాని కవియభిప్రాయ[illegible] ప్రత్యంతరములు లేమిఁ గొన్నింటి నట్లే యుంచితిని. ఈగ్రంథమున సరళాదేశములు రేఫ శకటరేఫములు నర్ధానుస్వారములు మొదలైన వానిని శ్రద్ధగాసవరించి నసుగనుదవలనివియు, సవరించినను మఱల నచ్చులో నెరసులేపడినగియుఁ బెక్కులుగలవు. మఱలశోధించి శుద్ధపత్త్రిమున నర్థభంగస్థలములమాత్రము సవరించివ్రాసితి. మిగిలినవానిని బుద్ధిమంతు

లెఱుఁగునది. నాకొక్క ప్రతిమాత్రమే లభించుటచేతను, నదియు నే గుణితము మాత్రమో వచ్చినవాఁడు వ్రాసినదగుటచేతను దోసంగులు పొసంగినవి. భగవదనుగ్రహమునఁ బునర్ముద్రణ భాగ్యములభించునేని నిర్దుష్టముగా నర్థసహితముగాఁ బ్రకటింపఁగలము. ఇంకొకమాటసెప్పి విరమించెదను.

మనకవిగారి యన్నగారైన గురుమూర్తిగారు ఋష్యశృంగోపాఖ్యానమను మహాప్రబంధము రచించిరి. అది పేరెన్నికం గన్నదియ. మనకవిగారిభార్య ఆదెమ్మగారు వీరికుమా[illegible] కాయమ్మగారి కుమారుఁడు నంబూరి వేంకట [illegible] యీగ్రంథమును ప్రకటించి మహోపకార[illegible] తాతగారి మిగిలినపొత్తములఁగూడ నచిరకాల[illegible] ంది యాంధ్రభాషాసేవ నొనర్పుటకు వేంకట[illegible] భినందించుచున్నారము. పరిమితపదములుగల [illegible] నఁ బొత్తమువ్రాసిన యనుపమానశేముషీ[illegible] పురుషోత్తమకవి కంజలిసేసి సెలవుగైకొనియె

ఇట్లు, భాషాసేవకుఁడు,

గుంటూరు
[illegible]5-8-1939

ఉభయభాషాప్రవీణ మిన్నికంటి గురునాథశర్మ,
ఆంధ్రపండితుఁడు, టవున్ హైస్కూలు,
గుంటూరు.

ఓమ్.

శ్రీమేధా దక్షిణామూర్తి సద్గురు పరబ్రహ్మణేనమః

కంసవిజయము

మొదటి పాళము.

[illegible]డిగట్టు తుదఁజేరి సగంబున మించునాఁతి మీ
[illegible] చుండఁగని చాల్పగునీసున వేల్పుటేఱు పెక్
[illegible] కెక్కనెటుఁ దోపక నిద్దరమూని మట్టి ముం
[illegible]న నెలఁదాలుపు వేడుదుఁగోర్కులొందఁగన్.

[illegible]దమ మచ్చిక నెక్కు వెలఁదుక
[illegible]యగని సామేనిషొందుఁగను చాన
[illegible]నుల మిన్నగూల్చినయింతి
పాలేటికూతురి పాటిగరిత
[illegible]ని చెరుపులవానిఁ గనిపెంచిన పెదమ్మ
వలిమలపట్టి నా వరలు నెలఁత
కప్పుమేయొప్పుల గనియైనపడఁతుక
కొమరుసామిని ముద్దుఁ గొన్నముదిత

గీ. మూఁజగంబుల నెఱిఁబారి మునుఁగువారి
దోసములఁ బాపుచేడియ తోడిసవతి
మొదటిసత్తి మమ్మేకస్తి మొనయకుండ
గెల్పులనొసంగి చేవ నెక్కొలుపఁదలఁతు. ౭

చ. కలుముల చాన వెన్దవులఁగా వెలిమోరపులుంగుఁగూడి రా
వలపలఁ జుట్టువాల్మొదలు వాఁడి కబొందళముల్పొసంగఁగాఁ
దలఁపున వేఁడు గబ్బిదెసఁదార్కొను బ్రేముడి వచ్చినట్టి పా
వ్వాలువ గలయ్యఁ గొల్తుఁ దనవానిగ నన్మనుపంగ నిచ్చలున్.

గీ. పాలకుప్పఁబుట్టి పసిమితామరగూటి
మక్కువమరనిల్పి మగనిఱొమ్ము
ద్రొక్కి వెలుఁగులచ్చి తూలించుఁగాత [illegible]
కీము లెల్లఁగడల నేచిపోవ.

ఉ వెన్నునిబొడ్డుఁదామరగవిందొలుపుట్టువు [illegible]
కన్నియఁబుజ్జగించి యొసకంబుగ నా [illegible]
దెన్నికపెద్దయై పుడమి నెల్లెడద్రిమ్మరి [illegible]
బన్నములూడ్చియాయువిడుఁబాయసికా [illegible]

ఉ. కిన్నరకాయ గుబ్బచనుఁ గ్రేవలమిట్టుచు
వన్నెపసిండిజల్లువలెవాఁటుమొలంటగఁ దోపి పాటలోఁ
దిన్ననిపల్కులందొనరు తీపులనల్లరు నీరుగా సుతుల్
చెన్నలరారఁ బాడు సిరిచేఁడియకోఁడలు నన్నుఁబ్రోవుతన్.

ఉ. పుట్టిననాఁడె నింగిఁగడుఁ బొల్పరు వేవెలుఁగుల్గలయ్యునుం
బట్టి గుటుక్కునన్మసవఁ బాల్పడినంతనె పుట్టువాఁడు రా

నఁట్టె యొదిర్చినన్నొనుక నడ్డమువచ్చిన వేల్పుటేన్గు ని
బ్బఁట్టొనరించి మ్రింగఁజనినట్టిమొకంబగు సామిఁగొల్చెదన్.

కం. ముక్కంటి మారురూపై
చొక్కఁపు వడుఁగై చరించి చొప్పెనయనివా
రక్కరఁజక్కంబెట్టఁగ
నెక్కొను తపసికిని జోతనెరపుదునెపుడున్॥ ౮

ఉ. కొక్కెఁట తేజి జాదెములు కోరలతాఁచట బోసినోటిలో
నిక్కినదొక్కపల్లెఁట పనింజెడఁజేయుట ముక్కుమంట యా
తక రివేల్పు గుంపులకుఁ దా దళవాయఁట చోద్యమైనయీ
[illegible] దేవరన్గొలుతు మోసములీ కత కూనకుండఁగన్.

[illegible] ంచి పుడమిపై నిలిపినట్టి
[illegible] బలించినట్టితిక్క
[illegible] మిగిలిన జాణపెద్ద
[illegible] దలఁపున నంటనెంతు. ౧౦

[illegible] గుమిఁదాలిచి తిట్టినఁ జత్తురంచుఁ బె
[illegible] దికబ్బముల నంటినయొప్పులఁ దప్పులంచు న
[illegible] ముద్దురాచదొర లబ్బనసుద్దులఁ బ్రొద్దుపుచ్చువా
రేడ నుడి న్నుడిన్మొయుఁగు లేరెడినేర్పరు లేడ చూడఁగన్.

చం. అనితనుఁగొల్పు దేవరల నందఱ ముందఱ వేఁడి మీఁద తి
మ్మని కొలపెద్దగోచిగలమానిసికొక్కువమాయిరాత్తు మ
న్ననఁ గయివారము ల్నెరపి నన్నయఁదిక్కన గారవించి త
క్కిన నెరవేద్కఁగబ్బముముగించు తలంపునఁ జందునంతలోన్.

సీ. పోతనపేరిటి ప్రోడసెప్పిన నల
సామి ముచ్చట బడిఁజదువు బుడుత
లోడకచదువంగ నూకొని విని గిన్న
పేరివాని నడంచి బిరుదుఁగనిన
కత ముగింపుదునని కడఁగితి దానికిఁ
దోడయ్యెఁ బల్కుపూఁబోఁడి దాని
గాకున్న నెరవేర్పఁ గలరె మాబోఁటులు
జగము కబ్బురములై జరుగు సామి

గీ. సేతలెక్కడ మానిసి చిదుఁగులోనఁ
గొంచెమగు నాదు తలఁపేడ నెంచిచూ[illegible]
నక్కమొక మెక్కఁగలదె వేల్పిక్కద[illegible]
జీమ దిగమ్రింగఁ గలదె కార్చిచ్చుబ[illegible]

వ. అని తలపోయుచు నైనంగాని మా[illegible]
బొందుపఱిచి చేయంబూనుదుఁ గ[illegible]
నీకబ్బం బాతోలుఁదాలుపు పాలుసే[illegible]
మొదల నేఁ గలిగినకాలంబువరుస
వక్కాణించెద.

సీ. ప్రాఁజదువులలోనఁ బబ్బంబులొనరింపఁ
దగినంతఁదెచ్చె నే తపసిమిన్న
మింటవెలింగెడు మేలైనచుక్కల
నడుమఁ దోతెంచు నే జడలఁదాల్పు

పుట్టుపుట్టువునకుఁ బొలివోనిబత్తితో
నూడిగంబెవఁడు పెంపూని నడిపెఁ
గలవంటకంబులు గలుగ రాగవునకు
విందాపె నేమంటి వేల్పుమిన్న

గీ. యేజడలుఁదాల్పు పున్నెంపు టెచ్చువలన
నెలవుఁజేసిన యడవిలోఁ గలమెకములు
కంటగింపులు లేకుండఁ గలసితిరుగు
నతఁడుగాఁడె భరద్వాజుఁ డనెడిప్రోడ. ౧౫

ఉ. ఆయన వంగడంపుమొద లావెనుకం బడి యుప్పతిల్లు సం
[illegible]గంబులోనఁ దరువందొక కొమ్మనుబుట్టె రాగవుం
[illegible] ముందులేక యసమేర్పడఁ గన్పడె నాఱువేలవా
[illegible] చెప్పఁబడి రంతటినుండియుఁ గల్గిరందఱుఁ.

[illegible]యనెడి వీటఁగాఁపురమాట
[illegible]యింటిపేర నందగించె
[illegible]మంత్రి యన నుప్పతిల్లె ము
[illegible]నాకతండు దలఁచిచూడ. ౧౬

[illegible]ములుబంతి సరివీఁడుల ప్రెగ్గడల న్వలంతి తా
నెద్దితలంచె దాని నిలు పేర్పరువంగల తంతిరన్ని మే
ల్బుద్ధియ రాణి గామెలఁగు ముక్కనుదేవర బత్తిఁగొల్చునా
గద్దరికీడు లేరు వెదుకం బుడమింగల జన్నిగట్టులన్. ౧౭

కం. ఆనెరవరికిం గొడుకులు
పూనికచెల్లించు బిరుదుబొందుడు లరయం

గా నిరువురు వెంకనయును
మానుగ వీరన్నయనఁగ మంతురు లరయన్. ౧౯

వ. అందుఁ గడపటికొమరుండు. ౨౦

సీ. కట్టించెఁ బెనురాలఁ జుట్టు గోడలుమించ
దేవళం బేనుఁగు తిత్తిదొరకు
మట్టించె డాకాల మనికిపట్టులు వీడి
పరువెత్తి జుణఁగ నెప్పని బిరుసుల
మెప్పించెఁ దగవుల మెలఁకువతోఁ బల్కు
నిక్కంపునుడుల మన్నెలచదురుల
నొప్పించెఁ బ్రాముస్కు తిప్పల తుదలగు
ట్టులు ముచ్చటించి జోఁగుల [illegible]

గీ. గూడుఁజీరలుఁ గోరినకొలఁది నిచ్చి
యడుగువారలు మెచ్చుట లాలకించి
పాఁడిపంటల మేటినాఁ బరగెఁ నేల
వీరనకుసాటి మంతురు లేరి తలప?

కం. ఆవీరన్నకుఁ బుట్టిరి
దేవేరగు నచ్చమకును తెలివిగనులు మే
ల్దీవులు మువ్వురుకొడుకులు
నావలఁతుల పెద్ద యుత్తరప్పఁడువెలసెన్. ౨౨

సీ. అయిదక్కరలఁ గూర్చ నవయుంబు దలపోయు
వేఁకువ చలినీటివాఁకమున్గఁ

బ్రాముస్కులతల్లి బత్తిమీఱఁగఁ గొల్చుఁ
బూటకువేమారు నోటులేక
నూఱిలెక్కలనెల్లఁ దీరుమూన మొనర్చు
దబ్బరమాటల దాటిజరుగు
నడిగిన లేదనఁ డుడుగర లెన్నేనిఁ
గలిగినంత యొసంగు గడుసుగాఁడు

గీ. పెద్దలను వెంబడించి యేపొద్దుజరుగు
దిద్దుబడిఁ జేయుఁ దగవుల సుద్దులరసి
పద్దుసెల్లించుకొను రచ్చపట్టుఁ జేరి
[illegible] వీరన్న యుత్తరునకు. ౨౩

కం. [illegible] నేనును
[illegible] యనముఁగల్గు బలియుఁడు గురుమా
[illegible] దగు నతడుం
[illegible]బుట్టితిమి నల్వ తొయ్యలికూర్మిన్. ౨౪

[illegible]వుఁబాస సరిముట్టఁ దెల్పెఁ
దెలుఁగులగుట్టెల్లఁ దేటపఱిచె
[illegible]గైతచే మెఱుగైనచదురుల
నొప్పించెఁ దప్పులఁ జెప్పువారి
నగడంచెఁ గబ్బము ల్నెరతనంబుఁగ గూర్చి
రాచకర్జంబుల రవళినెఱిఁగె
గానలపాటల కడకుఁ బో నదలించెఁ
గలనేనిఁ గల్లాడుటలు ముగించె

గీ. బుడమి గద్వాలజేని మెప్పులఁబొసంగఁ
దనిపి వారిచ్చుకానుక ల్తరతరముగ
నందికొనివచ్చి వేడుక నలరుచుండె
మూర్తి గొనమెన్నఁ దెలియని మూఁకకగునె. ౨౭

చ. అతనికిఁబెద్దవాఁడఁ దొలియయ్యలమేటి పసిండికొండచే
జతపడియుండు ముక్కనులసామికి బత్తుఁడఁ బాటిబండలో
నతికినమన్కి వాఁడ నరయం బురుషోత్తముపేరివాఁడ మే
ల్కతలతికించి కబ్బములుగా నొనరింపఁగలాఁడ గొబ్బునన్.

వ. నాచేయు నీతెనుఁగు కబ్బంబునం దొనరిననెరసు లెరుకగల
వారుసవరించుటకొఱకును మెఱుగులొ [illegible]
రుకలేని మొఱకులు కూఁడనివని చెరు [illegible]
మనవిపడియెద. జాబిల్లియందొనరు మ [illegible]
వెలుంగులు తనేడయ్యుఁ దలంపక జే [illegible]
లగు మంచిసంచునెంచుదురుగదా య [illegible]
నంగల యొరుగుతరుగులు కనికరంబున [illegible]
దెమ్మని యందఱనెచ్చరించితి మఱియు [illegible]

శా. బుత్తిన్ముత్తినొసంగువేల్పుఁబలుకుల్లో [illegible]
గుత్తింజేర్చినఁ జేసుమేపుడిది బాగుంబొల [illegible]
గొత్తల్పల్కుఁడయ్యలార పునుకల్గోర్కెన్మెండందాల్పుత్తే
డొత్తండొప్పనిదంచుఁగొల్పిననతండొప్పించు నీకబ్బముల్

శా. ఏనేలంగల వారికాపుడమి పల్కెమంచి దెన్నుండిన
న్దానెందాస దగుల్పున్నో యదియొకాదా మంచి జేజేలకై

బోనంబప్పన సేయుటట్టులనె వాబూరింపుడా బానతోఁ
గానంజేసితిఁ బొత్తమెల్లఁదెనుఁగై కన్పట్టి పెంపొందఁగన్.

గీ. కల్పుడొదవకుండఁ గావించుచో నూరి
పేరు మాసిపొందు పేరుచోట
నవియ పలుకఁబడియె నందఱుఁ దెలియుట
కలవి గాదటంచు నట్టిమఱుఁగు. 3౦

వ. అని యిట్లుగడించి చిలువ సొమ్ములవాని కంకితంబొనర్పుట
నాయన నెన్నెద. 3౧

సీ. పగలొనరించెడి పసిడికొండనునగి
[illegible]పు దాల్పులరాతి యసమడంచి
[illegible]వన్కమలనుండుటను రోసి
[illegible]వమైన పెనుచట్టు నెనయుటుడిగి
[illegible]నుచుట్టు గట్టుపైఁ దమిబాసి
[illegible]డిసిల్లుగలుగు గవ్వపుగడివిడి
[illegible]క్కిడి నరిగినకలు గెంటి
[illegible]ందు తూటుల కొంగ కొండవదలి
[illegible] చిక్కలొదవక చిక్కనైన
నల్లరామొత్తమమరి యప్పల్లసిల్లు
దొనలఁ జెలువొందు విడివొట్టు దోచుపాటు
బండనెల కొన్న ముక్కంటి బలియుఁ దలఁతు. 3౨

షష్ఠ్యంతములు.

ఉ. ముమ్మొన వాలు చేనమర మోసమెఱుంగని వానికిం జలిం
గ్రమ్మగు కొండకూతురి సగంబున దాలిచియున్న వానికిం
సొమ్ముగ బొమ్మ పుచ్చగుడుసు ల్మెడవెంబడి వ్రేలువానికిం
దెమ్మెర మేపుడుల్చెవులఁ ద్రిప్పుడు టొంటులఁబోఱువానికిన్.

ఉ. వేనెలుగప్పుపుట్టువును వెల్లవెలుంగును మూఁడుకన్నులై
చేవదలిర్చు వానికిని జీదర గబ్బిమెకంపు వల్వడిం
పౌ వలె వాటుదుప్పటిగ నాపినవానికి మావిపూలకో
రీవలకేలిబంటు నెదురించిన కన్నెగ గూల్చుమన్నెకున్. ౩౪

చ. కలువలవిందు జుట్టికొనఁగట్టిన వానికి [illegible]
నిలుకడఁ గల్గువానికి మునింగెడి బత్తుల [illegible]
దలగల వానికిం గుతుక దాపినచేదు [illegible]
దొలిగలు బన్నికర్జముల తూగుడు బిడ్డ[illegible]

ఉ. మిత్తి కరుక్కనంజదిపి మేటి యనంద[illegible]
ల్నెత్తిని మిన్న బ్రాకుడుల నెక్కనమా[illegible]
ల్సత్తికి మెప్పుగా మెలఁగు సామికి నన్ని[illegible]
గిత్తల మిన్న తేజిపయిఁగీల్కొని ముజ్జగ[illegible]

ఉ. మామయొనర్చు జన్నమున మన్ననగాంచిన వేల్పుమిన్నలం
దామస మెచ్చివేలిమిన దక్కనగూల్చిన వానికి న్నిడం
బైమను నాలబోఁతు వెలయందగు వానికి నల్వగెన్నొనల్
బా)మిన నీరుగుండమున నాడనొడల్గని నయ్యవారికిన్.

వ. అప్పనంబుగా నేజేయంబూనిన కంసవిజయంబను గొప్ప
కబ్బంబునం దొనరుకత తెలుగు పలుకుల నతికిన గద్దె
పద్దెంబుల జాడలెట్లంటేని. ౩౮

గీ. సిసివెలయు గబ్బిపేరచేఁ జెలువుమిగులు
ప్రోలునేలుచు మనెడి రాచూలిపేర్మిఁ
జిలుకపేరింటి జోగికిఁ జేతులెత్తి
యడిగె వెన్నునిబుట్టువు నమరుకూర్మి. ౩౯

ఉ. తాపసి మన్నమున్నె పినఁదాల్పితిఁ దామర విందురిక్కతే
డాపిన వంగడంబులు తుదైచనఁగా మదిబొంగె నెన్నినా
ళ్లీపుడమిం జరించెఁ దగవెన్నక మామనడంచ నేల న
[illegible]వారి గుదులై పడనెట్టు లొనర్చె శౌరిదాన్
[illegible]దండ్రియు న్వగవదాపున నుండక లేచిపోయి వ్రే
[illegible]నెన్ని నాళ్లు పలుబాములఁజెందె మొదల్తుదంటి రా
[illegible]వే యనుడు నిచ్చక మెచ్చగ నల్లదీవిపు
[illegible]న్నగట్టునకు నేచిన వేడుక మ్రొక్కియిట్లనున్.

[illegible]డు గుండెచీకు పడఁగాఁ బల్గాకులల్లాడఁగా
[illegible]డల నీటితేటలొనరన్మారెందుఁ లేకొప్పఁగాఁ
[illegible]లఁగొల్వ రాచ పడుచుల్పేరొంది చెన్నొందగాఁ
దగుముత్తావుల పోలువెన్మదిరె నాతార్కాణ లేకచ్చటన్.

కం. ఇదిసొబగు వీళ్లలోనని
వదరుదు రెల్లరునుదాని పసనెన్నంగాఁ
గొదువయగు పల్కుబోటికి
ముదిచిలువల జేనికెన్న మొఱకులకగునే. ౪౩

సీ. మేడలఁబటికంపు గోడల నంగడి
వాడలఁజూడ బల్వేడుకదగుఁ
గోట్టులు జగమేలు కట్టులు రతనంపు
బెట్టులెల్లెడలఁ జూపట్టుచుండుఁ
బావులు విత్తుల కావులుతీపి సీ
ర్బావులెల్లెడఁగన బాగుమీరు
నిమ్మలిగిర్చిన కొమ్మలు మెట్టకెం
దమ్ములు లేదోటఁదనరుచుండుఁ
గీ. గాన నీయూరియందమ్ము గరువతనముఁ
జూడ నేవీట లేకుంటఁ జూచి సరసు
లావజల్లిన దిగువ రాల్త్రోవ లేని
యంత సందడిమెలఁగుదు రబ్రిమొలయ.
మ. పలుకుల్మొల్లులువార్తురఁ గెడపఁగాఁ బ్రా [illegible]
వలనంజూచిన నింటఁగల్గు నిజమే వాక్కుల [illegible]
బలుకన్దాగరు దబ్బరల్వోసువ రెవ్వారెన్ని [illegible]
జెలువై యిమ్మసి జేరఁజెప్పుదురు మజ్జె [illegible]
చ. దురమునఁబొంగుడెందములతూకొనిపో [illegible]
బరువడిఁబ్రోతు రోగిరము బత్తినొసంగుదు రెడ్డ [illegible]
సిరివెలయింతు రక్కజపు చెయ్యోలవేల్పులకెక్కుడౌదు రో
క్కరమని నాలమంద దరికైచసరందలి తాచబల్లిదుల్.
గీ. చలికిఁ గూడుచీర వెలితైన యొడనీని
రొక్కమున్నవాసి కెక్కుబెట్టు

లనుచు దెసలనింద లందుజక్కులజేని
లెక్కఁగొనరు వెలల నిక్కలందు. ౪౭
గీ. తాటిసిడెముసామి తడబడ జమున నా
గేటజిమ్మనేటి పోటరియని
మదిరెనున్నరెడ్డి మడియలు మడకల
గొట్టునేలనెడల గొట్టుదు రౌగి. ౪౮
సీ. ఆవీటి తేరుల కగున సాటోకగాల
సమరిన కాకరాయరదమెన్న
నాయూరి తేజీల కగున తరంబప్పు
[illegible] పుట్టుక మెలఁగిన తట్టుమావు
ల[illegible]పోలఁదగు నేన్ను రాపోతులకు సరి
[illegible] చెందు నే దెసబడ్డ చెనటుగబ్బ
[illegible]కాబ్బంటు లంత వాఁడేసత్తి
[illegible]బట్టయిట్టటుజూచు బసుమదారి
[illegible]సికిల్లె రాఁబ్రోడలెల్ల
[illegible] యిడిన చొక్కపుకడాని
[illegible]కోటయుఁ జెందిరంపు
[illegible] వెలయు కొమ్ములునగలుగ. ౪౯
వ. అవ్వీటియందు. ౫౦
గీ. వాలెద్దురు కీడుచుక్క సంతేలికదగు
నుగ్రసేనుండనఁగ నాతఁ డోపిపుడమి
కడిఁది తనయానచెల్లించు పుడియతమ్ము
పాపఁడగు కంసునకుఁదండ్రి పాలుపుడమి. ౫౧

క. ఆతఁడు చాదురాకొమరుల
నేతరి జతవదలకుండ నేలుచునుండం
గా తండ్రి దేవకుఁడు తన
కూఁతురు దేవకికిఁ బెండ్లి కొమరునివెతకెన్. ౫౨

వ. అట్టియెడ. ౫౩

సీ. ఆయూర దననాదు లరయుచు వసుదేవుఁ
డనుదార కాపుర మమరఁ జేయు
నాతనికాకూఁతు నప్పనజేసి పెం
డిలియైన నిద్దరిఁ గలిమికొలఁది
ననుపుచుఁ గన్నియకై కట్టఁ దొడగంగ
నిచ్చిననల్లున కిడినమావు
లేనుగు ల్మొదవులు మానికంబుల తేరు
లంటి రాఁజెలియలి ననుపు[illegible]

గీ. గంసు డరదంబు నడపుచుఁ గదిసినడిచె
నాగవాసంబు మున్నాడి నట్టువపున
నెరవనరవుడు గుంపులు నెరతనముగ
చుట్టిరావెండ్లి కొడుకగు సొబగుదనర. ౫౪

శా. ఆలోనంబయలాడెఁగంసవినుమీయన్నబ్బమేనిక్కుచున్
దోలంబూనితి మావులం గనుమిదే తోరంపు కీడేదుపై
మూలం జెల్లెలు గాంచుబిడ్డఁడు నినుంసోలించి చక్కాడు నిం
కీలాగాట నెఱుంగవక్కట నిజం బీసుద్ది తేటయ్యెడిన్.

వ. అను మేనులేని దయ్యంపుమాట లాలకించి జాలింబడి
కంసుండు. ౫౬

శా. తోడంబుట్టువు మీదరోసి యలుకం దోడ్తోడ గోడాడి యే
జాడం డెందము నిల్వగాక బ్రతుకా సన్వాలు గేలానిసై
దోడా! మూడెదలంప దోసముల పేద్రుంగింతు నేడంచుఁగీ
లూడం గొప్పమరించి చేతనిడె వీఁడోపాళో కటా యెట్లనన్.

క. అదిగని వసుదేవుడు నె
మ్మదిఁగొందల మంది సుంచి మాటలఁదేర్చున్
దదు కెట్టు లైనఁగానీ
వదరెద నాతలఁపుకొలఁది వదలని తెగువన్. ౫౮

[illegible]ది ముద్దరాలెపుడు నీసేమంబు గోరుం బళా
[illegible]లంటి కోయుదువె రాకాసిం బలెఁన్నేర్పుతో
[illegible]లదే చదల్పలుకులే తార్కాణ సీవంగడం
[illegible]ఁ దిలకించితే విడువుమీ యన్నుం జిరాకున్వగన్
[illegible]డు తొలిమేనికి దాని మలంప నేరికిన్
[illegible]మిప్పలుకు లన్నియు నీవు నెఱుంగు దక్కటా
[illegible]ఁ బూనెదవు కోరిక బుట్టినఁ జచ్చి క్రమ్మర
[illegible]నక్కలిపి వారకజూడుము నీయెడందలో.

కం. బోటికిఁ బుట్టెడు బిడ్డఁడు
చేటని వినఁ జెప్పెననుచుఁ జెండెదవళుకిం
కేట్కి విన్న పలుకునను
మాటెన్నడు వినము పగర మాటలొ యేమో. ౬౧

మ. నిజమై నీకిది కీడు దెచ్చుననుచు న్నీవేల బేలయ్యెద
క్షజపున్మాటలు మాను మీయనినఁ గినక్షంజంపుటల్క న్నికే
వజ పుట్టన్వెను వెంట నీకొసఁగెదం బంతంబు తోఁజంపి కీ
డుఁజెడ న్నీదటసంతసంబుగను మీకుంజోడు లగ్గింపఁగన్.

గీ. అనుచు మాటలఁ దేర్చిన నతఁడు తొట్రు
పాటుడిగి నమ్మి చేనున్న బాకునట్టె
వదలి వాల్చి మోముచోటు వాసిచనియె
నతివయు నతండు నిలుత్రోవ నరిగిరంత. ౬౩

వ. ఇట్లుఱిగి గురుతెఱుఁగరాని తమకంబున వలరాచ గొరక
లెఱకలు గాడ వేడుకపడుచుండ నాయేటి తుద కాఁబోటి
కైన మొదటివేకటికి న్గొడుకు వొడమె [illegible]
దేవుండు నడితిగడి మీరని రాచకొడు[illegible]
పడఁతి కొడుకు విడలేక జడిబడినడల [illegible]
యావలఁ బడనెట్టి యీపట్టినీక రట్టు[illegible]
దు నేపెట్టుకొన్నట్టియొట్టుమట్టు మీరుదు[illegible]
దిట్టి యీపూన్కిఁ జెల్లించిన నెల్లకర్జ[illegible]
పిల్లం దల్లి నల్లికకుం బాపి యుల్లంబున[illegible]
దొమ్మని తెచ్చి యుమ్మలికంబున [illegible]
కుఱంగటనిలిపి నీవలచినరీతి నొనరింపు[illegible]
యొప్పించితినని కసిగందు నందిచ్చిన నాగిన్నె పేరి మన్నె
వాఁడన్న నీచిన్నిపాపని మన్నించితిఁ గొన్నిరోజు లరిగిన
మీఁద నగు నెనిమిదవ చూలుం బాలుమాలక జంప
నిమ్మా ఒప్పుకొనియెద నిపుడు నీబుడుత కుఱలంగొని

పొమ్మనిన నాశౌరియు నమ్మక నేనేమిసేయువాఁడఁ
బోయెదంగాక యెట్లైనం గానిమ్మని కొడుకుం దెచ్చి జరి
గిన కత మొదలుం దుద నేర్పడం జెప్పి యప్పడఁతి కప్ప
గించి మఱియును. ౬౪

ఉ. పంటవెలందిరక్కసుల పాడరు దాటులకోర్వ లేకము
క్కంటికిఁ దెల్పనాయన పగిం దెగనాడక పొమ్మటన్న నా
వెంటనె గోడుతో నలువ వీటికిఁ జేరి దిగుల్గలంపఁ గ
న్జంటలనీరు గార నటు సాఁగిలి మ్రొక్కు చుఁదాతతో ననున్

ఉ. తామరచూలి! రక్కసులదాడుల నేఁడగు వేఁగుజోలి సీ
[illegible] బరువేగడితోవ గడింపుమన్న నా
[illegible]చిదని లేచి నడం దివిమూక గూడిరా
[illegible]కడ కుప్పరవీది హుటాహుటిన్ జనెన్
[illegible]. ౬౭

[illegible]వెన్నునకుఁ దెల్పి
[illegible]విని యొనొక్క
[illegible]మంటితత్తరమూఁడ్చ
[illegible]పు వేడిమాఱ. ౬౯

వ. [illegible] గలయం గనుంగొని మఱియు నిట్లనియెన్

కం. జేజేలారా! మీరీ
యోజం జని జంకదాలు పొమ్మ కొలమునం
దేజునఁ బుట్టుఁడు వెన్నుఁడు
ప్రాఁజదువుల త్రోవ నిలుప పని కటుఁబుట్టున్. ౭౦

కం. వేలుపుఁ జానలుగొల్వఁగ
మేలన సొబగొప్పఁబుట్టి మెలఁగుఁడు తొలిగాఁ
దాలిమి చెలఁగఁగఁ గట్టియు
జాలింబడ వగతుఁడిచటఁ జయ్యనఁబుట్టున్. ౭౧

మ. సిరితేఁడీగతిఁ బుట్టి యత్తపసులం సేమంబుగల్గించి పె
ద్దఱికంబెంచక త్రుళ్లు నుక్కివుల ముందంజేయు దేనంచుఁ జ
క్కరలొల్క న్నలవిచ్చెఁ దప్పదదిరా కీడొటనిక్కంబు ఖీ
రిరవు జ్జేరుఁడు వేడుకల్పొసఁగఁగా నిచ్చెట్టులట్టందఱున్. ౭౨

కం. అని తెల్పిచనియెఁ దననెల
వునకుం దామరల పుట్టువుం దగ జేజే
ల్మనికిం బట్టులఁజేరుడుఁ
దనఁవలసిన దెసకు నేలదారెంబ్రీతిన్ [illegible]

వ. అంత నుక్కనాడు.

సీ. పల్లజడల కెంపుఁబామిన తిరివాడు
పోరొగిరంబుగాఁ బొసఁగు[illegible]
పటికంపుఁబూసల వస సరంబు గలాఁడు
చంక ప్రామినుక్కల సంచి[illegible]
తనకుఁదాసై మ్రోయు దండె కట్టె గలాఁడు
ముజ్జొవనీరాడు బత్తివాఁడు
బసుమంపుమైపూఁత బలువు మించెడువాఁడు
ముజ్జగంబులజోలి మ్రోయువాఁడు

గీ. వేలుపులతేవి కొల్వులో వింతకతలఁ
జెవుల పండువుఁజేయుచుఁ జెలఁగువాఁడు
మదిర కై నారదుఁడువచ్చి మాడువుపయి
నొంటిగాఁ గంసుడుండుట నోలిదెలిసి. ౭౪

వ. అచ్చోటు దరియంజొచ్చి యక్కూళ వల్లఁబిల్చఁగని యతం
డిచ్చు నూడిగంబులంది చెందిన వేడుకతోడ. ౭౫

ఉ. చివ్వలబువ్వ ముట్లనుచుఁ జెప్పను నీవొక రక్కసుండ విం
దెవ్వరు నీకుఁజుట్టలు కుయివ్వను వేలుపు జంపఁబుట్టినాఁ
[illegible] గులు నాదివి కన్నెలు సామికొల్వుకై
[illegible] గు మీ యదువు ల్బయులింటివారుగన్.
[illegible] గఁ బేరయిన నీపొత్తుగ్గిలారించి యె
[illegible] చివారిఁ జెఱుపం దప్పించి జేజేలు వే
[illegible] పూన్కి సిరితేర్చు రెండువేల్గన్నులన్
[illegible] డింటమరిపూన్కింబల్కినారొక్కటన్.
[illegible] మేఁబోయివచ్చెద
[illegible] వ నడలి కంసుఁ
డదివ నాటి వఱకు నార్వురగఁవియుంటఁ
దెచ్చి వారి తలలు ద్రెంచెఁ బదరి. ౭౬

సీ. అంతట కసిదీర కాచెడు కాకివాఁ
డాడు తోడును దానిఁ గూడు మగనిఁ
దనయింటఁ గలిగిన తప్పుకొట్టునఁ బెట్టి
కావలి నమ్మిక కాపుల నిడి

తనపెదయ్య యనెడు తాలిమి దిగదొట్టి
యరిగట్టు లందుండ నప్పగించి
నేస్తుల తులువల నెఱనిక్కుతోఁగూర్చి
దొరతనం బమరిక దొరలఁ జేసి
గీ. నేల నాలుగు చెరగులు నెమకి యందుఁ
దనకు మిగిలిన బంటు కద్దపులకున్నఁ
బెట్టుగానుండి బయలున్న యట్టిమాట
మదిని నాటుట వెన్నుని మఱవకుండ. ౮౦

కం. వలమురిదాలుపు పుట్టువు
జళుకున సైదోఁడు నాడు చానను బల [illegible]
మూలఁ జెందఁ జేయునప్పటి
కొలదప్పని యట్లు కడుపుగుదిరె ము [illegible]
కం. అదిగని గుదెదాలుపుదొర
యదనిదెయని మదిఁదలంచి యతివ [illegible]
గుదురొదవిన దొకకర్జము
వెదకెక్ బెదురదురు లేని బిరుదై [illegible]
కం. ఇదియేఁడవ చూలాతఁడు
చెదరించిన మీఁదసేయు చెయ్వులు జెడుటక్
మది వదలకుంటఁ దన్ను
న్వదలని తమినిల్పు చెలియవైపై వల్కెక్. ౮౩
మ. మునునే నొక్కఁడనై జగంబు గలుగిత్సుమందెల్ప నీవప్పుడీ
మను నీరగ్గులఁ గాలి నాకసముల న్మలుప్పాను మేసేసి తెం

త్తని నీసత్తువ నుగ్గడింతు జనునా దండంబునం దాఁసముం
దొనరింపంగల దానిదెల్పెదను మేలొందంగఁ జేయందగుక్
వ. అది యెయ్యదియంటేని. ౮౫
గీ. దేవకీదేవి చూలాని దింపి మంద
నున్నరోహిణి కడుపున నునుపుమీఁదు
తెమ్మెరల మించుగుడుల దొరతెల్పిమీరఁ
బుట్టు నాకన్నయను రద్దిపుట్ట జగతి. ౮౬
వ. అంతనక్కడ. ౮౭

చ. అడవిని యల్లరుల్లితుక నయ్యెను గాఁబని గుంపులాచుఁ జె
[illegible] మ్మవాఁడు పయిపూనికె చెల్లుటకేను నాపెలోఁ
[illegible] నీవు నందుసతి కోపిక కూతుర వౌదటన్న నె
[illegible] న సత్తి యది మానిచెనగ్గుదె దాల్పుమన్ననక్
[illegible] ల్పి పజ మేలు చామవనుచు
[illegible] మేలు మన నోడఁ బడియెసత్తి
[illegible] వించి నందుని యతివడొక్క
[illegible] దన్ను నెవ్వరుఁ దెలియకుండ. ౮౯
[illegible] రోహిణి కడుపున
బలుఁడగు కొడుకొల్ల వారు బల్లిదుఁడనఁగక్
దెలియఁబడె దేవకికిఁ గా
నలజడి జగములకుఁ బాసె నని పెద్దలనక్. ౯౦
కం. అదిగని కంసుం డులుకుచు
నిదియెనిమిది యైన చూలనేదె మప్పుడే

బొదిగి సదమదముఁ జేయుదు
బెదరిన గాదనుచుఁ గాచె బిడ్డనిపుటకన్. ౯౧

వ. అంత నన్నవలామిన్న సెన్నంపునడుము లొమ్ముదన్న బలి యుటయు. ౯౨

సీ. మంటిపై పసగల్గ మగువకుఁ బగతురు
మంటలేరసి చెప్పు వగాడ్కనుండె
నీగాడు ప్రొద్దైన నెలఁతకు మార్తురు
బోరాడు వడిడస్సి బొగులుపడి[illegible]
గనుపుబిత్త్రెక్కడై కనుపింపముగుదను
సూడుల మేమూపు సొబగుఁగని[illegible]
పిల్లబొర్లుడు గాలి బెట్టైన లేమకుఁ
బెరవారిలో వలి బ్రిదిలఁబా[illegible]

గీ. నాతినడుమున కలకలు నాటకంటు
నడుము తుద మొదలెఱుఁగక నలిగిమెల[illegible]
నైదుదయ్యాల చెయ్యిలయ్యతివ కొదవు
నంతవెలుఁగుల వెల్గులో నణఁగిమణఁగె. ౯౩

వ. ఇట్టియెడఁ గయ్యాలయ్యమొదలగు వేల్పుజడదారులును బదివదుల నొక్కలం బొసంగు బొక్కవాలుగల వేగన్నుల మిన్నయు మంచుమలకూఁతురు మే సగంబుగాఁబొసఁగు ముక్కంటియు ముక్కిటనక్కొన్న చదువులరాణితోఁ దాత్తయుఁదక్కఁగల జేజేమన్నవారునుంగలసి చనుదెంచి

నిండువేఁకటం బొదలు బోటి నుద్దేశించి చేమోడ్పులరనొస టంగదియించి జోహారు లెచ్చరించుచు నిట్లని కొనియాడిరి.

సీ. పాలేటిరాదీవి పంచగీమ పరాకు
పచ్చపట్టొల్లె దాల్పు పరాకు
కడుపున జగములు గలదేవర పరాకు
త్రాఁచుమేపెక్కిరింతా పరాకు
రెండైదువేసాల నుండుజాణ పరాకు
నలుచేతులమరు మిన్నా పరాకు
పొలదిండి మూకల బొడుచు దిట్ట పరాకు
కలుముల చెలియేలికా పరాకు
[illegible]నిక మమరు జియ్యా పరాకు
[illegible]గుమి యెదురు చుక్కా పరాకు
[illegible]డి మగని యప్పా పరాకు
[illegible]ందు సోగా పరాకు. ౯౪
[illegible]జదువులు నీ
[illegible]ల్లఁదెలుపు మేరలని గదా
[illegible]లు
[illegible]దుపుదురు ముత్తైఁబడయఁగ వేల్పా. ౯౫

కం. సీవెఱుఁగని దింతయు లే
దీవే పుట్టించిపెంచి యొగ్గునబొరయం
జేవన్దరుట దలఁపోయం
గావేరికి యాటలయ్యె గా నీకరయన్. ౯౬

మ. చిరనానాటికి మించుగాకటుకుగా చే యెత్తి శాస్త్రోతిమో
పురహింపం గవిజేరి డెందము పెడంబాటింపగా నీక ని
న్గురిగాఁ దల్చిన పెద్దలేమెరిగిరో గొప్పైన నీత్రోవ త
క్కొరులెవ్వారు నెఱుంగనోపుదురు మేలోప్పారు నీనిక్కముల్
సీ. ఒకఁడవై యంతయై యొకజోలిబట్టక
కానకంత నీవయై కాలము లేక
పేరూరు లివియని పిలువఁ దలఁపఁ గాక
నిండు వెలుఁగువై నెగడితొల్లి
సత్తి తాఁజేసిన జగములఁ గాపాడ
నప్పుడప్పుడు లెక్క కగ్గలముగ
నెన్నిరూపంబులో యెత్తితీ వప్పాటి
తెలియ మాతరమా నె తిక్కవార
గీ. మయ్యా కనికరమొలయ మాకియ్యెడఁ దెలి
వియ్యకున్న నిసుంగన నేది త్రోవ
కడుపు వెలువడి కన్నులఁ గానుపించి
నడుచుపనిఁ దెల్పవే కల్మినాతిదయిత.
మ. మునుపే పుట్టువు నెల్లఁ బ్రోవనెకదా మున్నీట [illegible]
మునుముచ్చొపాలదిండికోరకొనచేమోసంబునందించి ప్రా
మినుకుల్వేగ మఱల్చితెచ్చి నిదురన్మ్రగ్గొన్న జేజేల పె
ద్దనుజెందించితి వెంతజాణవో నినుం దండ్రీ గనంబోలునే.
గీ. కడలిమునిఁగినట్టి కవ్వపుకొండఁ దా
బేలవగుచు నెత్తిబెట్టి మోసి

యప్పుడుప్పుఁదరువ నమరించి జాలేని
మందు వేల్పుమూక మన నొసఁగవె ? ౧౦౧
గీ. పుడమి చాపజుట్టి పాలదిండి కొనిపోవ
నోలి పందిరూపు నొనరఁదాల్చి
వాడిపంటజీరి వడి పంటచేడియ
గాచి తింతమేలి కలిమితేఁడ. ౧౦౨
ఉ. బతుని మాటనిల్పుటయె బాగని రచ్చ హాజారమందు ను
బ్బెత్తగు కంబమందు సగమేర్పడు మానిసి రూపునంది మై
నె తిన సింగివేసమును నెక్కొనఁబుట్టి మెడాగిపట్టి గో
[illegible] దెంపి యసమూనితివా పాలదిండిఁజంపుటల్
[illegible]డుగును [illegible] చిజన్నిదము కూరిమిదాల్చి బిరాన నల్లదా
[illegible] జేరి జన్నముడివోవక సాగెడుచోట నేల మూ
[illegible] యున్నిదెసలాని బలిన్వొసఁగట్టి వైచి వే
[illegible]ల్పా కిడవే సిరికొల్లగ లచ్చిదాలుపా.
[illegible]టి నిన్నుబొదువన్ వేరాచబిడ్డన చో
[illegible] సిన్మురల్చి బలిమిన్ రా వానిచేగొడ్డటన్
[illegible]గజన్ని గట్టువయి సామ్ములొమ్మరు రామిన్నల
న్గూయన్నబిపవె యిర్వదొక్కపరి న్నగ్గున్నాచమైపోవఁగాన్
కం. పదితలలవాని జగడం
బొదవిన గుదులమర కుతుక లొక్కటతునుగ
న్గదనమునఁగూల్చి ప్రోయా
ల్మదమెదవఁగఁ దేవెదీని మొదలిటిపుటకన్. ౧౦౩

గీ. ఇపుడు తులువల యుల్ల ముయ్యేలలఁ బోలెఁ
దూగ నీ జవరాలికిఁ దొడరిపుట్ట
గాబునందుండి వెడలు మో కల్మిజేఁడ
దండము లొనర్చెదము నీవె దండమూఁకు. ౧౦౮

వ. అని కొమ్ము సింగాణిం బొగడి ముక్కంటి మొదలైన
వేల్పులు యమ్మగువం గనుంగొని యిట్లని వక్కాణించిరి.

శా. తల్లీ బొజ్జకుఁ గేలుమోడ్చెదము మేల్దాపించెమా మాటలో
జల్లుల్గా వితెఁడేలికందఱుకు మున్నాలంగ నోముం జత
ల్లొల్లల్గ్ల బచరించినా వవిమె గొంతుల్మాని నీకిచ్చె నీ
చెల్లుం బాటును బాపురే పులుఁగు డాజ్జేజేగనం గల్గితా.

గీ. పోయి వచ్చెదమమ్మ యీబూరగొమ్ము
సామిదెల్పెడు వరుసపై జరుపుమనుచు
జెప్పి వారిండ్లకడకేగి రుప్పరమున
గుడుసువాల్బావె లొత్తిలి నెడువుగొను

సీ. కాకరాసింగంపు గదిసిల్చి వెలుగొందు
నెలపున్నమకు వెలినెలవు గా
యేడొక్కటగు నాటి మూఁడవ కేజాము
ముందఱ నలువరిక్కందగు తఱి
సోకుమూఁకల గొంగ చుట్టు వాల్సంతులు
గుదెకొమ్ము సింగిణి గొప్పకత్తి
నాలుగుచేతుల నలువొప్పబంగారు
వంచ వచ్చలతాళి బటువు పేరు

గీ. లొప్పుగలసొమ్ము లెన్నని మెడలమెఱయ
నబ్బురంబైన వెల్గు మిన్నందివెలుగ
పైఁడికడుపయ్యఁగన్నయ్య పావఁడయ్యె
నెయ్యెడల నెవ్వరిట్లని యెఱుఁగకుండ. ౧౧౧

శా. రిక్కల్మిక్కుటమైన తెల్విఁగనియెఁ జేరాపగల్సామల
న్వక్కల్గప్పెడు కాపురుల్వదలెఁ జెంపల్పొంగె మున్నీరులా
చక్కిన్మబ్బులు గుబ్బటిల్లె పిడుగుల్జల్లించుటల్మానె పెం
పెక్కెన్నల్దెసలాగి కమ్మవలపుల్ హెచ్చాయెఁ బెన్వయ్యెరల్

చ. అదిగవి కన్నతల్లి కొడుకా నని చేతుల సంకుదారి మే
రాదు లేక కనుమూయక తప్పక చూచి వేడ్కలోఁ
గదు నీమొదలి కర్జము లెవ్వఁడెఱుంగుఁ జేవరా
మొదలిమోసు వెటెంగిత నిప్పుడెంతయుఁ
డనలవిమె మీతొలి
క లేని
య్యాల మేకరి
ర మెన్ననఁగ. ౧౧౩

రంబుగల్గి నన్నన్నింపు
మేదినొరి కంట నెఱుఁగసుమ్ము
కొడుకవనుచు నిన్నుఁ గోరికెఁ బెనుప నా
కేదితెరవు కంసుఁడెట్లు తలఁగు. ౧౧౪

ఉ. చిచ్చిలురాల్చు చీచెడుగు చేయుడిదం బెపుడండబాయఁ డీ
హెచ్చుజెడంగ నేపగిది నేఁ జరియింతునొ దెల్పు కండక్రాం

బుచ్చల నీకనుంగొనలఁబోలఁగఁ జూడఁగలేను దెల్పవే నా
కిచ్చిపడచ్చువటి పసియీాడు దటాలునఁ జూపు మ్రొక్కెదన్

వ. అని వేమాఱు తల్లి వేఁడుకొనుచుండ వసుదేవుఁడెఱింగి పుట్టిన బిడ్డనిఁ జూడ పురిటిగీము మోసాలనుండి చవి నిరాడి వేపాడి మొదవుల జన్నిగట్టులకిచ్చెద నని వాక్రుచ్చి యచ్చోటుదరలి పాపనింగాంచి మోసులెత్తినబత్తి నల్లనయ్యో కల్లనల్లన వలగొని వెనుకటినడవడులం బేర్కొని కోర్కెదీరం గొనియాడుచు నోయయ్యా కుయ్యాలింపు మియ్యెడనే నేమి జేయవలెనో యెఱుంగ మెఱుంగుమానికస్బరువైన యీా మొదలింటి బూమెలుజ్జగించి యొజ్జ... తోగా వివరింపు మని వేడుటయు నాపక్కి... మిగులుగని నాకీపుట్టువున కీవప్పవగుట ... మీావును నీయిల్లాలును దొల్లి క... యడవి నిడుమలంబడి యాకలం... మెచ్చి నేవచ్చి కోరికలనిచ్చెద ము... మందలించండి యనియడిగినవడుగు... నన్నొడుకుఁగావలయునని యడిగితి ర... బాసలుచ్చితిఁగాన ముమ్మారు మీా... కతంబున నింతకమును రెండప్పు... యది యికమీాఁదట మీాకు నుమీాయందు నాకునుం బుట్టువు గలుగదని తొల్లింటికతఁజెప్పి యిప్పుడేకోలఁదినదుచుకొనుటకుం దండ్రికిం గరపి చిరుతపాపండై యరుఫ్రసాగించిన నాశౌరియు నావెన్నుం డన్నవెంబడి జరిగించుకొనుటకై బొట్టినట్టి పట్టిపోయిన నెడబాయలేని తమకంబున నొకింత వడీ తల్లిసంకటపడి యుంతటం దెల్వి నెలకొల్పుకొని కొం. పొమ్మాయని విడచి తొలఁగి యూరకుండె నంత వసుదేవుండు. ౧౧౭

కం. బిడ్డని బొమ్మునవిడి చన
నడ్డంబైయున్న తలుపులంటిన గడియల్
దిడ్డులుదీయుచు నిడుపడు
పడ్డప్పటివలె నమర్చి బడిబడి నడచెన్. ౧౧౮

గీ. త్రోవ వానముంపఁ గ్రొక్కలపడకుండఁ
...డగలాపి చిలువయొడయు డరిగి
... జమునవిండి యసలెత్తి పారుటఁ
గాంచి శౌరి మదిని గస్తిబడియె. ౧౧౯

౧౨౦

...వాకసవతి జమున యీాపాపని
...జెలిసి పాసె ముదము గదుర
...టె శౌరి వడిపాపతోఁ దేగ
...ఁజేరె నాడె శౌరి. ౧౨౧

...తము న్నినందునకును యొుదఁగూఁతురనంచు వెన్నుతో
మంతీసమంబునన్న తొలిమాయ పసింబరికించు పల్లెలో
సంతనగా యశోదయనుచామకుఁ బుట్టె నెడల్లెఱుంగరా
క్రింతల నిద్దురన్మునిఁగి కార్కొనువారలు మైకమబ్బినన్.

వ. అట్టియెడ వసుదేవుండు. ౧౨౩

ఉ. పోయి బిరానఁ దానుఁగొనిపోయిన కుఱ్ఱని యాపెపక్కలో
దోయిట నెత్తిపెట్టె కనుదోయిఁ దెమల్పనివారి లేవఁగాఁ
జేయక దానిబిడ్డగొని చెంగున జేరిఁ యెఱుంగఁజెప్పి వా
పోయెడు దేవకీతెరవముందర డించి తలంగి గొబ్బునన్

కం. అటులరిగి తానునిలిచెడు
కటికియిరుల చప్పరమునఁ గాలూనియు నె
ప్పటి పగిది నుండెఁ గతలిం
కెటులోయని యరసికొనుచు నెఱుఁగనిపగిదిన్ ౧౨౫

వ. అంత మీఁదట.

కం. ఆపాప పెద్దఱంతుగ
పాపోవం గాపువాఁడు వడిలేచి కసెం
దాపునకరిగియుఁ గఁసుని
లేపక ముందెటుల మనకు లెస్సని తొ[illegible]

కం. దేవర యీసరిప్రొద్దున
దేవకినీళ్లాడె నేగుదెమ్మని వేగ
ల్లావరుస దెల్పఁ దూగుచుఁ
జేవమెరసి పురిటికొంపఁ జేరం జనియెన్. ౧౨౭

గీ. ఇంటికాపువారిఁ గంటగింపుచు దిట్టఁ
జాగుసేయుటెట్టి జాడమీఁదఁ
బొగరు మించెననుచుఁ బోనాడి చిఱుతను
బట్ట నెదుటనిల్పి పలికెఁ జెలియ. ౧౨౮

మ. అకటాకూఁతురు నీకుఁగోడలిది నాయంబా మొగాతండుగా
డు కరంబల్గి కటారునంబొడువ గీడున్ రాద యీయాఁడుచే
సెకలొల్కం గను దమ్ములెత్తైదవు చాల్జేయెట్టులా డీపె కు
త్తుక దెంపం గలదేయసంబు మివులందోసంబు రా యన్నయా

వ. అదియునుం గాక.

కం. సరకుఁ గొనకెంతవారి
న్బొరిగొనెదవు దానఁ గీడుబుట్టెన్ జెడుగా
సిరిమగనిమీఁది యలుక
న్దరిగెదవే యాఁడుదాని తగునె విడుమనన్. ౧౩౨

[illegible]డిటిమీఁదిగాబుదరుగు న్మంమ్మంచువిన్మన్న బ
[illegible]డలేవె నాఁబ్రతుకు ప్రీలజ్జేయఁ గైబాట పు
[illegible]న నమ్ముమెల్లు తలద్రెవ్వన్నద న్మారు జె
[illegible]రాకుమంచుఁజెలినొవ్వన్బల్కెఁ వాఁడత్తఱిన్.

[illegible]తఁబట్టి మీఁదికినెత్తి
[illegible]త్తి గిలకలొత్తి
[illegible]కిబట్టఁ గొట్టెడురీతి
[illegible]ద జబిరె గండుమిగిలి. ౧౩౪

కం. ఆపిన్నది తాపైఁబడ
కోపికమిన్నంది వేల్పులొగిఁ దను మునర
న్బాపజ్జవర్ణాంద్రు గొలువఁగఁ
బ్రాపునఁ గాన్పింపఁజూడఁబడ కంతటిలోన్. ౧౩౫

గీ. కంసుతోడఁ బల్కఁగాఁ జొచ్చె నోరిరీ
గెడపు బలియుఁడొకఁడు పుడమిఁ గలిగి
పెరుగుచున్న వాఁడు బీదఁ నన్గూల్పఁగ
తరముగాదు తెల్పెదప్పె నీకు. ౧౩౬

క. అని మింటఁ బల్కి మొదలిటి
దనఁ దనరిన సత్తి మాయమై పోయిన గొ
బ్బున నింటికేగి తనకు
జ్ఞనవరులగు వారిఁ బిల్చి సందియపడుచున్. ౧౩౭

కం. మంతనమున పిట్లనె నీ
వింతలు విన మెన్నఁడరుదు విను కెగసి కిటా
పంతముగ నన్నుఁ ద్రుంచెడి
సంతు వొడమె నంచు సత్తి సాటించె వినన్.

సీ. ఎగ్గేమి సేయలేదెన్నఁడు సిరిగూర్చు
మగనికి నామీఁద బగఁదలం[illegible]
దనకుఁ దానే కంటు తనముఁ గడించెఁ జే
సెడిదేమొ కానిమ్ము చెరుపఁగ[illegible]
మద్దికి వచ్చినయట్లు మఱిమఱిగా వింతు
నెట్లన మంచిదై యేపురేగి
పల్లెలు వీడు లీపనిఁ బూని మారేగి
చిన్నపాపలఁ బట్టి చెండి వైపుఁ

గీ. దండొకండైన డెగట్టారు నట్లు జెడక
నిలచిన మఱుంగు వేసాల బలియులఁ గని

కడిమిఁ గూల్పఁడు బాపల గండడంచి
పొగరె గరనేడిపించు డిప్పడమి నెమకి. 139

చ. మనపగవారిఁ జేరి కలమంచి తనంబు గడించి పొంచుఁ డా
య్యన బలుదోసపున్గనుల నారసి కూల్పఁడు సత్తి సెప్పిపో
యిన పినపాప నారయుచు నెవ్వరికిన్ స్మరుగందనీక రం
డనుటయు వారునట్లయని యాఁగిరి నద్దెస లొక్క పెట్టునన్.

సీ. కోవెల ద్దేవుళ్లఁ గూడఁ జెక్కలు సేసి
పెద్దలగీముల పెకిసివేసి
[illegible] లత్తలు వేసి పడఁద్రోసి
[illegible] వెల్పు గాపుల గాసిచేసి
[illegible] ములన్న రోతలు గూసి
[illegible] రులను గాళ్లజమిరి రోలి
[illegible] సరిమొగాన నుమేసి
[illegible] ల్లమవారి గాఁగడాసి
[illegible] శంబర బకాఘ
[illegible] ర్త వక్త్రిదంత
పూతన [illegible] డు గుడుపుచుఁ బుడమిదిరుగ
రొమ్మునడతల దొరతల ద్దిమ్మదిరిగె ౧౪౧

వ. అంతనిక్కడ నక్కడలి రాచూలి నక్కనందిడిన రాయండ
క్కరనలచి యశోదపక్కంజేరి ముక్కడు రొదపిక్కటిల్ల
పక్కలెగర నెక్కెక్కి యేడుపు సాగించిన న్నాళ్ళ్యమ్మయు
సొమ్మసిలియుండుటఁ దక్కి చక్కని బిడ్డదక్కనని నక్కొ

నని వేడుకంజూచుతతె నచటితోత్తులెత్తెత్తి తాళ్ళెగర నడు
చుచు మొగబిడ్డ మొగబిడ్డయని సంబరంబులు సేసుట
లాలకించి మేలుమే లమ్మలక్కలారా చూచినవత్తమువత్తు
రే యని యత్తతిఁ బల్లెగల చేడియలు తత్తరంబున నత్త
వదిన యేరా లక్కసెల్లెండ్రు వేర్వేరం బిలుచుకొని వచ్చి
పసపు నూనె చెందిరంబాకు వక్క మొదలగు కానుకలు
దెచ్చి యచ్చోట నునిచి బొట్టెకు పెట్టి నీరాడించిగన్నమ్మ
గలపి యప్పటిసంతసంబున బాలు వెన్న మీఁగడపెరుగులం
జల్లులాడి పల్లెవారు యిల్లుసేరునంతకుఁ దొలిసంతుగలుగు
వేడుకఁ దానంబాడి నందుండు నేల జేజేలకుఁ దొడుకులు
ముడుపులు తెగువమిగులఁ దేగంబుగావిం
దాతఁగన్నయ్యాఁగాఁ దలంచియిట్లని కొ

క. తొలిపల్కు లెఱుఁగవు నీ
కలరూపటులైనచోటఁ గనుఁగొన నే గొ
ల్లలలోని వాఁడ మొఱకుఁడఁ
దెలియఁ గలుగుకొట్లు పుట్టి తెంతటి

క. జగముల నేలెడి ప్రోడవు
జగములు వోఁజేసి వెనుకఁ జక్కని వెలుఁగ్రు
నెగడెదు పెంజీఁకటి గ్ర
మ్మఁగ నీయకచూడ నెట్టి మాట యెఱుఁగ. ౧౪౪

చ. తొలితొలిబాముల న్మదిఁ దూరిచి మీయదుగుత్తలంట ప్రెమొ
క్కులుసవరించిదోసములుగూలఁగనోములునోచినామొ యా

పెలఁదికి నాకుఁబుట్టితివి వేడెద మమ్మిఁక నైనఁబుట్టుకం
బొలయకయుండజేయఁగదె బొందులనెల్లముసంకుదాలుపా

వ. అని వక్కాణింపుచు. ౪౬

సీ. ముమ్మారు వలఁగొని మ్రొక్కి విన్నపముగా
మనవి జెప్పిన సిరి మగఁడు వలికె
మునుపు జేజేలవీటను వసువులలోన
ద్రోణుండవీవు నీ తోడ్తి వనడచు
పాలఁతుక ధరయనఁ బొలుపగు నిది మీర
లిద్దరు ననుగూర్చి యెన్నఁగాని
సవరించఁ బ్రేముడినేవచ్చి
తలపేమి యన మాకుఁగలుగుమంటి
పృతి నటులని యుండువలనఁ
తింకనెపుడు మీ బుడుతగాను
ను మీరలీ బొందు వెడలి
దు రిది నిజమొత్తినాఁడ. ౧౪౭

చ్చిపరాదు దెల్పిన నతం డప్పల్కులేత్రోవఁబో
బిడ్డండను ప్రేముడిం దగిలి గీమేగాములందంగ రా
దని లోపుల్వాడిఁజేసిరా పొలఁతి చేతం బట్టి చన్దోయిఁ జే
రినపిల్లాతని గాంచి మిక్కుటపు గూర్మిన్సారెనొక్కమ్మడికా

వ. పిమ్మట.

కం. పడవాళ్ళ బనిచి మందల
దొడుకులఁ గాపరులఁ బిలువ దొరయగు కంసుం

డుడుగరలు గల్మిఁగోలఁదిం
బడిబడి గొనిపోయి రెల్లపట్టుల గొల్లల్. ౧౫౦

వ. అట్టియెడ. ౧౫౧

మ. దొరకేఁటనొసంగు పన్నిదుట్కై దూఁకొన్న నందుండు సం
బర మేపారఁగ బండ్లపైఁ బెరుగునే ఖాలోపి నం తెత్తి ముం
జరుగం బల్లియవారు నట్లగొనుచుం జంటన్వడి వ్రాఁగఁ బ్రొ
ద్దొదుగం గుంకుడు మెట్టపై దిగిరి తేఁడున్నట్టి ప్రోజ్జేరువన్

గీ. రేయి దిగినచోటఁ బాయలై పవళించి
వేగురిక్కఁగాంచి వేగ లేచి
తాము దెచ్చినట్టి తరిపిపాల్నేఁతులు
గొనుచు రాచనగరి గొప్పత్రోవ.

కం. కొమ్ములు పూరింపుచుఁ జవి
రమ్మానిసి తేనికొల్వుకంత్రటి మీఁదన్
సొమ్మరిజెల్లిన నొడయఁడు
పొమ్మన సెలవొంది శౌరిఁ బొడఁగను వేడ్[illegible]

కం. మోసాలకాఁపరులు సను
డీపందున మనికియనిన నెంతయుఁ గడకన్
జేసన్న జేరికాంచెం
గాసిక సరిదప్పియున్న గాదిలియనుఁగున్. ౧౫౫

చ. కని చెలిపెంచి నందుడనుఁ గంటగు కలసుని చేనలంగియుం
జనువున మమ్ముదల్తువని సారెకువిందుము మంచిదయ్యెఁ గం

సునకరిచెల్లెఁ బొమ్మనియెఁ జూచెద మిమ్మని చేరినాఁడ నే
మని సెలవిచ్చెదో తెలుపుమన్నఁ జెలి న్వసుదేవుఁడర్మిలిన్

కం. కౌఁగిటఁ జేరిచి లెన్నలె
లేగలు నాబసులు చీడలేదుగదా మె
ప్పొ గొతము నీరుం బసి
కేగిన దెస నిండఁగలదె యేనాఁడడవిన్. ౧౫౭

కం. సంగాతికాఁడ న్యాబతు
కంగిట పుండాడఁగూడ దలసుఁడు బోజుం
డింగలముఁబోలు చూడ్కిన్
[illegible]రుగ సేమమెట్లు బొసఁగు స్థలఁపన్. ౧౫౮

[illegible]సము బోరునఁ బల్కిన మాటఁబట్టి చాఁ
[illegible]మురిది గొట్టనకేచి చెలిన్ననుం జెరం
[illegible]ముల బింకము మానిచెఁ గాలసంకెలల్
[illegible] యరికట్టుమిదొట్టునఁ జెట్టవోవఁగాన్
[illegible] నరుంచి వచ్చితివి దీనన్నాడు వేడ్కయొ్యబొ
[illegible]మురక్కసుల్ ద్దిరుగ మీకీ చక్కఁ బెన్కడు లె
[illegible]గల్గుఁ బొమ్మనుడుఁ దానుపొంగినందుండు కీ
[illegible]గ్గిదు దీవనల్సలుపుఁ డేనే ప్రొద్దు మేలందఁగన్,

వ. అనినపిమ్మట. ౧౬౧

గీ. ఇట్లు పల్కినందు నెంతయుఁ గూరిమి
గారవించి శౌరికరుణఁ బల్కె

నిన్ను దండ్రివనుచు నెరనమ్మి నాకొసు
కున్నవాఁడు మందనుండి తెలియ. ౧౬౨

కం. అనియిట్లాడిన నందుం
డను నాకొమరుండు నీకు ననుఁగుగొడుకుగాఁ
జనువున నాకొదరే యి
ట్లనుకొనుఁడని యింటిత్రోవ నరుగుచుఁ దనలోన్. ౧౬౩

ఉ. ఉప్పలు లేమొగల్గునని యోడఁక చెప్పెఁగదాయతండు మీ
దెప్పవి యెట్టులాకెఱుఁగు నేయెడఁ బ్రొద్దులువుచ్చి పోవఁగా
దిప్పవ లేగులోపలనె యేగుదమంచు హుటాహుటిన్ జత
దప్పి పొలంబు చాయలనె దండడి పల్లియ

ఉ. బల్లిదుఁడైన కంసుఁడటు బంపిన రక
పల్లెకుఁ జేరి యొక్కముదిపంద జెడను
బిల్లి కొలంబునంబొడమి బీదలనొక్క
స్వల్లియదాల్పుఁజంపుటకువచ్చెనుమందుల

క. మెల్లన గొల్లలపల్లియ
నెల్లంబరికించి నందునింటం బిలగా
డెల్లరు విననేర్పుటఁగని
చెల్లించెద వీనిననుచుఁ జేరెన్వడిగన్. ౧౬౬

వ. ఇట్లమ్మునుకరక్కసితా లక్కజంబైన మైదుచక్కదనం
బమర నిద్దంపుటద్దంబుల జిగిదెగడు జెక్కులను నిగారించు
దుగముకాలిపురుఁలనిక్కులు దక్కంగొను ముంగు

రులును దామరకులుకులొలుకు గన్నులును నరచందురు
విరివి మెఱికిసేయు నొసలును నువ్వుబువ్వులనవ్వు చక్కని
ముక్కునుం జింకదాలుపు బింకంబు నంకించు మొగంబు
నం జిరునవ్వులయు చుండఁ జెంగల్వతావులకుఁ దావ
లంబగు నెమ్మేని యెమ్మె బయలువడుచుండఁ బైడికుండల
గండునండగొను గబ్బిగుబ్బలయుబ్బరంబ బబ్బురం బెల
యింపఁ జదలేటి మిసమిసయిసుము కుదురునదలించు పిరుదు
లగుదుజూపరకుం జూపుతొగరు కెమ్మోవి కమ్మతమ్మ
లంబు వలపుగమ్ముకొన వన్నెగల బన్నసరంబులన్గలసి
మెఱుగు చినుకపూసల సరు లచుత నెరతనంబుజూప జిలుగు
పట్టంపు పైచెరం గట్టిట్టుదొట్ట వలెవాటుగాఁ
దమ్మ పనులఁబడి యట్టిట్టుదిరుగుటరసి బొట్టె
రబ్బా యొబ్బాయా కొంటిపీచంటి పాల్ద్రావు
యని సిదురగదిరి నట్లుండి పండిన నల్లనయ్య
ంబాపి డొక్కంజేర్చి మిక్కుటంపు వేడుక
పాడి వీడి చావు మందిమిడిచిన గబ్బిగుబ్బ
పరచి పాపనివాకరపించి పీల్పుమని కను
చరాచుచుండ నాకుట్టి యట్టుసాచి సిగబిగు
వుగాఁ జేసమరించి యాచంటిపాలాను నెపంబున వంటి
నీరంటి రాపల్కుదుటిమోపున తేపతేప కాపెరూపర జుట్టి
నాచిట్టితల యోవెట్టిబిడ్డా వదలుమని వాపోయిన నావక
గట్టుగట్టున దేఁపుచు మోపుజేయ మంటలంటి కంటగిం
చుచు గెంటఁజాలక మేనెల్ల నివిరి యూఁపిరితాపిరించక

కూయుచు రాకాసియై నేలంగూలి కాలుంజేయాడించు
టలు లేక మడిసె మఱియును. ౧౬౭

సీ. ముక్కంటిచేవాలు మొనలారగొగ్గి పం
డ్లిగిరినబావుల నెనయుకండ్లుఁ
జంకలంటుక బొడ్డుసరికి సాగినచండ్లు
గొండబోటులకుద్ది గొప్పబొండ్లుఁ
జింతనిప్పులపోల్కెఁ జెప్పుజుంజురుకొప్పు
బండికందెన మేనిబంకకప్పుఁ
గొక్కెరచందంబు గూనివెన్కటియొప్పుఁ
జిన్ని సంకులగొంతు చెవులరప్పుఁ

గీ. గలిగియత్తిగఁ గ్రోసులఁ గ్రమ్మియున్న
మానులును రాలు పొడిగాఁగ మడిసి పడిన
పాడురాకాసిఁ గనిరి ప్రేపల్లెనున్న
గఱితలందఱు గడగడ కళవళించి.

వ. తొక్కటపడు నడరునందు.

శా. జాలింబొంది వగల్కుమన్నెరప నాసామ [illegible]
న్గాలింగూలిన వింజమొక్కయిదినాఁ గాళ్ళ [illegible]
సోలంబుచ్చినదానిఁ జూచి వెఱతోసొక్కత్తినోరాడక
య్యేలల్బోవిని మొడందలఁగ్నలిగి మీదెట్లంచుగోడాడుచున్

ఉ. ఈ పెనుదయ్యమెక్కడిది యెవ్వరిపంపునఁ బారుదెంచె నిం
దేపగిదీయొడల్బడియె నెవ్వరు మొత్తిరినావ పాపఁడే
డీపలుగాకియొండొడిచి యెగ్గొనరించెను చెప్పుఁడన్న నా
ల్గాపరి పేరటాండ్రనిరి గ తరత తరమేపురేపఁగాన్ ౧౭౦

సీ. మదిరకు మీరేగ మరునాఁడు రేపడి
యెడ సొబగొప్పార నేగుదెంచి
నల్లనయ్యను డాసి నాతండ్రి యాకొంటి
విచ్చెదఁ బాల్ద్రావు మిప్పుడనుచుఁ
తొడలపై నిడుకొని దూబయీరక్కసి
వల చన్ను గఱపింప వాబిగించి
గ్రుక్కగ్రుక్కకు మేనుసొక్క నెత్తురు ద్రావి
నీచెవి దార్చి మాకుయుల నిల్పుము రాయిడి కోర్వలేఁడికన్
గాచిన నీవె గాకొరులు గన్పడ రే దెసఁ దండ్రి మానవే
యేచుటలంచు సాగిలిరి యెంతయుఁ గొంతులు వీఁల నేడ్చుచున్

ఉ. ఆమొఱలాలకించి సిరి యన్నువ దైత్యుఁడు రొమ్ము ద్రిమ్మరిం
బోమని తాఁ దొలంగుటయుఁ బోక యెదుర్పడి మొక్కి యింకఁ జా
ల్నేమము సంతరించి జముసం దొలఁగించిన నిన్నె కొల్తు నా
పాముకొలంబు వన్నెఁ గనెఁ బాయకు డెందముఁ గీము నీకగున్

సీ. పుక్కిట విసముల్కు పుట్టువుఁ గలవాఁడఁ
గనవిన వినఁగనఁ గానివాఁడ

వంకర నడతల వాసికెక్కినవాఁడఁ
బుట్ట లెక్కుడు పనిఁ బొసఁగువాఁడ
నడుగుబట్టుములు వెంబడి రాఁ దిరుగువాఁడ
నిదుర మంపే వెంట నెగడువాఁడఁ
గాల్సేతులొందని గజ్జి యొడలివాఁడఁ
దలల రారాపిడిఁ గలుగువాఁడఁ

గీ. జెడుగు పుట్టుక యనెడు పేరొడసినాఁడ
నిట్టి నను బట్టి నలుపుట యెక్కువయ్య
కసరము బూని కాచినఁ గావుమయ్య
గెడపఁ దలఁచినఁ గానిమ్ము జడుపు వీకేల. ౨౮

5116

వ. అని మఱియు నిట్లనియె, ౨౯

మ. తలనీయుంజ పొసంగె దానిఁగని నాతప్పెన్నికం జేసియుం
దలపం డెప్పుడు కంటగింపఁ బిఱుదం దార్క్ష్యణగా నిల్చుచో
నల మున్వెక్కుదొరన్న నాతనికి నీకైనట్టి వేరం బెడె
ట్టులొ సెప్పన్దగుదన్న కాళియుఁడు గుట్టుం దెంపితా నిట్లనెన్.

సీ. రమణకమను దీవి రచ్చగా మావార
లుండుటఁగని గరుడుండు వచ్చి
చెదరించు నాగులు పిరికితనంబున
నెల నెలఁ బ్రజలిచ్చు చలిమిడులను
నాయున కుడుగరఁ జేయ నేనటు సేయ
నీక కల్లాడిన నెత్తుకొంటి
నది కలంబుగఁ దల లడఁగినఁ బరువెత్తి
యిచ్చోటఁ బడి డాగి తేను నాఁటఁ

గీ. డీడఁ దిరిగినఁ జచ్చున ట్లీరసమున
నొక్క జడదారి సాపించు టొప్పు వింటిఁ
గానఁ బోయెద నాదీవి గాలుకొనఁగ
సెలవె యని యాఁడువారితోఁ జనియె పాము. ౩౧

కం. ఆహా మఱిగిన మొదలుగఁ
దీపిందగు సీకుద్రావి దిగులు నసిపి రా
లాహరు లొడ్డుం బట్టిన
చే పిల్లనగ్రోవివాని చేతఁ దలఁపుచున్. ౩౨

ఉ. బిడ్డనిఁ బాము వట్టినని బీదలఁబోలె నెగుల్గలంపఁగా
నొడ్డునఁ జూచుచున్న వజ లూపిరిదెప్పిరి కూడివచ్చుచో
గడ్డిపొలానఁ బల్లియకుఁ గాఁ జను ద్రోవఁగనంగలేక నా
దొడ్డిగ రాత్రైనఁ బడిదోఁగిరి నిద్దురమబ్బుసోలునన్. ౩౩

కం. అందఱుఁబడి నిదురించెడు
సందునఁ గార్చిచ్చు రేగి సదమద పెట్టన్
వందుర మేల్కని సిరి మగఁ
డెందేమని కళవళమున నిట్లని పల్కెన్. ౩౪

శా. ఏలా యేడ్పెదరొక్క పెట్టఁ దొలిజామే తెంచె నాయొంటమిం
బోలంజూడుఁడు చిచ్చువుట్టెదుగదా పూరిన్ రవుల్కొంచుచు
వేళిల రక్కసుఁ డెవ్వఁడేని దురుసై వస్తాడిసోలించెనా
జాలింజెందుట కేమియుంచుఁగినియుం జూపొందు కార్చిచ్చునన్

కం. ఈ చిచ్చునకా జడిసెద
రేచను మిమ్మదఁతుననుచు నదురేగి వడిం

దావినఁ జల్లారక పొఁగ
రేచుట గని డిగ్గ్రావ నిది తఱియనుచున్. ౩౬

గీ. కత్తినేస్తకాఁడు గ్రక్కునఁ గడిసేసి
చిచ్చు మ్రింగె దానిఁ జేడెలెల్లఁ
గాంచి దేవరితఁడు గాకున్న నెరగలి
మ్రింగ నొరులకగునె మీఁగడవలె. ౩౭

వ. అని తలఁపోయుచు ౩౮

కం. మఱునాఁడు రేపకడ నం
దఱు గీములుసేరి వెన్న దమపాలిటి దే
వరఁగాఁ దలంచి మ్రొక్కరి
గుఱి నిల్పినచోటి కొదువఁ గూలుదుమనుచున్. ౩౯

ఉ. ఎప్పటియట్ల కారడవి నెల్లెడల న్బసిమేపఁబోయి రా
నప్పలెవారి నందుఁడను నావులమందల మమ్ముమిమ్ములం
దిప్పలు మాన్పి ప్రోవఁగలదేవర నేల్పుల తేఁడు జాతర
న్మెప్పుగఁజేయ వేలిమికి మేకొని పల్కెమెడాటమందొగిన్,

చ. కొడుకగు వెన్నుఁడంకుగొని కూడని చేఁతలకగ్గిమాటసం
దడిఁ బచరింతురేల కన దబ్బర మబ్బులు మేనఁగన్న లో
ప్పెనుదొరసామ్ములే యతనిపేరిటి జన్నముసేయకున్న నీ
పుడమికి వాన లేదె? వినఁబోలునె యిట్టి కువాళముల్పెన్

సీ. తొలి తాత జగములు గలిగించినప్పుడే
వను లందఱుఁబంచెఁ బగున ..గ.

మొగులు గుంపులను వాన గురియుటలు వెట్టె
నవి దప్పి నడువరా దరయఁ దోసి
వేలుపు మన్న కాయేలికతనమిచ్చె
నంతగా కాయన నడ్డగింప
మానునే బొమ్మకు మారాడ నేరికిఁ
దరముఁ గాదింతియు తాల్మినుండుఁ

గీ. డేను గలుగంగ మీకేమి యితని జన్న
మున కొనర్చిన దంతయుఁ గొనుచు వచ్చి
కొండ గవినున్న వేలుపుఁ గోరి తలఁచి
జాతర పొసంగఁ జేయుఁడు సమయు గేఁడు. ౪౨

వ. అని చెప్పి యప్పిల్లండు మళ్ళించిన గొల్లలెల్ల నుల్లంబుల నల్లనయ్య జెయ్య నియ్యకొనిన పని ప్రయ్యనని తలంచి చెప్పినట్లు యొప్పి తెప్పునం జని కొండ జాతర దండివడఁ జేసిన నా లచ్చిమగం డమ్మలయందు నెలవుకొని వార లిచ్చు కానుకలు పుచ్చుకొనుటఁ గాంచియు మొరకులగు దొడుకు కాపరులు గట్టు సత్తియే యని యొంచి యోరి కొకళ్ళు తెల్పుకొనుచుండి రప్పట్టున పసిడివలువదాలుపు వేలుపు నేడువారిలో నొక్కండై తానును నట్లు సేసె నతని నెఱతనంబు దెలియ నేరికి నలవిగాదు. కావున నంతయుం గని తెలఁగంటి మఱియును. ౪౩

చ. పొగరెగదొట్టి తొల్లిదొరపోరఁడు సెప్పిన మాటఁబట్టి సం
దుగని మిరాశిగా జరుగుదోవదె మల్పిరి గొల్లలిట్టి వోఁ

దగఁదిక నూరకుండనని నవ్వుల నొప్పు మొగుళ్ళ జీరి బె
ట్టుగ సెలవిచ్చె వాన కసటుంబడి పల్లియ పొల్లు సేయగా౯.

వ. అది విని యారుమూఁడు తెగల మబ్బులు. ౪౫

ఇంద్రవజ్రము. నియ్యానఁ జెల్లింపఁగఁ బోదుమంచుం
నయ్యాటలన్దెప్పున గుంపులౌచు౯
గయ్యాలలై పోయెడు రాచలోనా
వెయ్యారు లేగె న్వనుదారి వేగ౯. ౪౬

వ. కదిసి మదంబుట్టి ముట్టి, ౪౭

సీ. మొదట సన్నపుజల్లు మొనకొల్పి జడి సూపి
బెట్టైన యుఱుములఁ బెచ్చు రేగి
మెఱుపుల తళతళ మిఱుమిట్లు నవరించి
తానుప్ప లంతట రాలఁ జేసి
మొగమెత్తకుండంగ ముసరి వానల ముంచి
వరదల తాకు డవ్వారి బఱపి
చలిగాలి విసరుల జంపుగా నెసగించి
గుడిసెల గోడలఁ గూలఁద్రోసి

గీ. మందఁ జీకాకు సేసిన మంచి గాన
కపుడు గొల్లలు గావవేయనుచు నందు
పట్టిజేరిన వారిఁ జేపట్టఁదలఁచి
దిట్టయై వేల్పుదొర కొప్పుముట్ట లేచె. ౪౮

వ. లేచి యేచిన యలుక నిట్లని డెందంబునం దలంచె. ౪౯

మ. తనకై జన్నము మాసినారనెడు పెన్దప్పించి నూరంచులం
దిన వాల్గాలుపు కిన్కచే గరువమందె న్వానరా నేమిసే
తునొ గందామని కాని మంచిదె యడంతు న్నమ్మి నన్నున్నపీ
రిని నిప్పట్టున గాసిబెట్టి మఱియేరీతి స్సనున్ డాయునో.

ఉ. అప్పటిమాట జాతమని యప్పలె చేరువనున్నగట్టు బా
గొప్పగ మీఁదికెత్తి జడి కోడకు డింతులుఁ బిల్లలుఁ న్బసుల్
తప్పక చేరుఁడన్నఁ జలితాకుల మేనులు జల్దరింపఁగాఁ
దెప్పునఁ జేరి రొక్కమొగి దీవన లిచ్చుచు నాలగాపరుల్.

కం. జడి విడువక కురియఁగ నల
జడి చెడి కడువడకు టుడిగి జతజతలుగఁ ద్రొ
క్కుడుగాకయుండ నిమిడిరి
మిడుకుట లెక్కడివి సామి మెలఁకువఁ గనినన్. ౫౨

కం. బేకామగ రాల్పినుకులు
జోకగు ముత్తెములు గూర్చిచుట్టిన కుచ్చు
లా కొండ గొడుగుఁ బట్టెను
రాకాసుల సూడు చూపఱకు వెఱగొనరన్ ౫౩

గీ. ఏడు రేఁబవళ్ళు నెడమీక జడివట్టి
కురిసికురిసి మబ్బుగుంపు లఱచి
కడకుఁ గడుపు లెండి కడలి కడకు వడి
జరిగె వెల్గుఱేఁడు జగ వెలుంగ. ౫౪

కం. అడిగని గొల్లలు తమ తమ
కదుపులతో బయల్వెడేరి కడువేడుక నిం

పొదవి హరిఁ బొగడసాగిరి
మొదలేటి ముచ్చటలు దలఁచి ముదితలు దామున్. ౫౫

కం. అదిగని మబ్బుల వదరుచు
బెదరక గ్రమ్మరుటకొఱకు బిరుసుపొడుక వా
గ్రదలఁడన మొగులతెగ
ల్పదరి కుదరకున్న నిసివి జేట్పాటు దగన్. ౫౬

వ. ఇట్లని తనలో నుమ్మలించె. ౫౭

సీ. కారులు వదరుచు నోరెఱుంగక మబ్బు
తండంబు నసిపితి దానివలన
మోసంబుగలిగె గట్టె సత్తి గొడుగయ్యెఁ
దెలియంగ నబ్రిమీ దేవునడత
పుడమి బరువు డింప దొడుకు గాపరియింటఁ
బెరుగుదునని తొల్లి బేరుకొనియె
నది మఱచితి నిజం బాతఁడే యీతండు
నమఁ గాచుటకుఁ బుట్టెనని గడించి

గీ. తలఁపు లీనెడుగవి వేల్పువెలఁదులకికి
వెంబడింపంగ జముదోడు వేల్పుటంచుఁ
బొలముఁ లోనుండు వెన్నునిఁ బొగడు వేడ్క
వచ్చెఁ దెఱగంటి దొరలతో వాలి వంగి. ౫౮

వ. వచ్చి,

చ. కనుగవకబ్బురంబగు చొకాటపు నల్లని మేనుపైఁడి ప
చ్చని నునువల్లె యాఁదలపు సంగగు నెమ్మలకన్నులీకల

క్కానవగఁగుల్కు పెద్దపులిగోరుల బిళ్ళయుఁగల్గు గొల్లపి
ల్లని నలసామిఁగాంచి మొదలన్గఱి వాఁకకుఁ బంగటొక్కనిన్

వ. కాంచి నిక్కుదేవుల జక్కని గ్రక్కున డిగ్గి మ్రొక్కి డగ్గుత్తిక నగ్గలంబుగా, ౬౧

ఉ. మేలిమి వన్నెలం బాగడె మిత్తినిఁ దన్నిన మన్నె బొమ్మయు
న్నాలి దినయ్య మీ మొదలు గాంచి గడింపఁగ లేరు నేఁగన
న్జాఁబడునే కనుంగొనలఁ జక్కఁగఁ జూడుము తప్పిపోతి నీ
పాలిటివారికిన్ వెతలు వాటిలఁ జేసితిఁ దప్పుగాచవే. ౬౨

శా. నన్నుం గాచుట కేకదా మొదటి మేనన్ జేప రూపొప్పఁగా
మున్నీటన్ దిరుగాడి రక్కసుని కొమ్మున్ గొమ్ము నన్గ్రుచ్చి పా
ల్వెన్నానించి మలం గుదుర్పఁ బిచి తాఁ బైలైతి బోనంబు తే
కున్నన్ జావని మందొ సంగుటకు మాకోహో పరాకొందితిన్

గీ. ఒంటిగాడవై తివో జగంబులమేల
పయిడికనులవానిఁ బట్టిచంప
నతనితోడుఁ ద్రుంపనైతివి తెరనోటి
దేవరవు తలంప దిక్కు నీవ. ౬౪

శా. బిచ్చం బెత్తుట నాకొసంగెనగదా బైలైతి మున్నొట్టి వె
కచ్చం రాజులగోలు పుచ్చుటలు నేఁగాఁగోర మన్వేల్పవై
దచ్చింబైనిరుకుత్తుకల్ గలుగు పందం జంపి మమ్మందఱ
న్బిచ్చుం బెండ నొనర్చితే మనిమిము న్బైరొక్కం డెనాల్గా పండా

ఉ. ఇచ్చట బుట్టి నన్గలఁచు హెచ్చుగ రాసులనంజు డానుల
న్వ్రిచ్చుటకే గజంబు తొలివాఁడవు మైమఱచిట్లు సేసితిన్

రచ్చలబెట్టకేలుము దొరా పదినూఱులు మ్రొక్కు వాఁడ నా
మెచ్చి ప్రియంబులాడి కలిమి న్దగదీవనలిచ్చి వెన్నుఁడుఁడా.

వ. అంతటం బోక,

గీ. బాసవాల్త్రిచతలపిచ్చు పసి పితికిన
పాలదడిపాల దడిజేసి బత్తి సూపి
పసివిరియె బొంకికరుగంగఁ బదపడి హరి
పల్లెకరుదెంచి వెలమక లెల్లఁ బొగడ. ౬౮

వ. అమ్మరునాటి రేపటిపూట నాటలం దోడివారు దానునలసి మెసవుటకసదుగా నింటినుండి తెచ్చిన వంటకంబు సాలమి డీలుపడి బోనంబులాను వేడుకఁ దోడుకాండ్రతోఁ గప్పు పైఁడివలువ దాలుపు లీదాపునఁ గొందఱు పారులు వేలిమి తొలిపలుకుల చొప్పుఁ దప్పకుండ వ్రేలిమిఁ ద్రిప్పుచున్న వారం దేగి మేమోఁగిర మడిగితిమని వేఁడి వేడి చెడని పసాదంబు దేమ్మని యనిపిన హసాదని గునగుననరిగి వారలా బ్బాపలతో నిపజ్జ నాపదవుల మేపుచుఁ దాడిపక్కసిడంబుల యొడయలు మిమ్మడిగి కమ్మని కూరచారోగిరంబులు దేరఁ బనిచినారన వారు కఁటికడ మంటలుబ్బఁ దబ్బిబ్బులాడెదరు కొంటెలార్యా వంటకంబు మింటి ద్రిమ్మరుల కారగింపు సేయక నే యగ్గినేఁ బోయక నీ యంటి బోయల కీరాదు పొమ్మనిన మఱలుటగిసి వారిగఱిత లరుత పళ్ళెరంబుల కొలఁది మిలమిలని యావకూర వేపుడుకాయలునించిన బువ్వపై ఖివ్వటించి వ్రేబుదుతలబడి యడఁకి శౌరి మ్రొక్కి తెలియని

మగల యుక్కి వంపుమాటలకుఁ బెక్కు బట్టుకుఁడని యప్పన
సేసిన నప్పుడే మెసవి తెప్పున, ౬౯

సీ. వెలఁదుకలార మీ వేఁడుక లోనఁగూడు
నోడయులు దెలియంగ నోపకున్న
మమ్మెఱింగితిరింక మాను మీకిడుములు
మఱిపుట్టుగల్గదు మగలఁ గలిసి
వేలిమి నిగ్గించి వేమరు నా పేరు
మదినిల్పుఁ డనుటయు మంచిదనుచు
జన్నంపుచవికంట జరుగ మస్వేల్పులు
జప్పను లఱిగిన జాడఁ దెలిసి

గీ. యింతులా తొలివేల్పుల చెంతకరిగి
ముత్తి తెరవరు లగుటలు ముచ్చటించి
రాఁడులకుఁగల్గు తెలివి లేదయ్యె మనకుఁ
గోడిగంబయ్యె బ్రతుకని గుదులుకొనిరి.

శా. ఏ వేల్పిచ్చెదగుల్పఁ గోరి దరులందే నగ్గులంగూర్చి చెం
గావుల్మించు జడల్ తిరుల్మెనయ మున్ గాలంటుతో వేడిన
న్బోవన్దెప్పనతాని సామి వెలఁదు ల్బోనంబొసంగ న్మది
న్దావాదంబున మెచ్చె వీడు తొలినేదారిన్ హరిన్ గొల్చిరో
వ. అని తలఁపోయుచు,

కం. ఆవులమేపఁగ వెన్నుఁడు
బో వెంబడి లోయకరిగి పూనిక వెదుకం

ద్రోవఁ గనరామి వారలు
లేవడి కొందముల మందలింపుచుఁ గోదువల్. ౭౩

గీ. మఱలివచ్చి తలఁపుమానక పేర్కొని
రెఱుకవిడక కొల్వ నెఱిగి శౌరి
జన్నమంకుఁగుడిచి సరవి వెన్కటిపుట్టు
కొలలరూపుమాపి కోర్కులొసఁగె. ౭౪

ఉ. అంతమఱొక్కనాఁడడవి కన్నయుఁ దానును బోయి రాలతో
బంతులతోడ నాఁడుతరి బారలుదీరిన పిల్లగుంపులో
సంతసనొక్క పిల్లఁడయి చాపగు మొక్కలి రక్కసుండు గే
లింతలు సేయుచుండఁ గన లెన్బల రాముఁడు వాని చేతఁగుక్

వ. అపుడు.

శా. వాఁడువ్వెత్తుగ నాతని న్బొదివెఁ జేవస్వీపుపైనుండి ము
న్దాడైబల్విడి నేగ నేపడు చులాహా యంచు వాపోవఁగాఁ
దోడైపోవక వెన్నుఁడాడ సిలిచెం దూలింపగాఁ జాలుఁ జా
మూడెన్వీనికి రాము చేతననుచుం మోసంబు బెన్ గూరిమిన్

కం. రేదిరుగుడు దను నలపఁగ
మీఁదెఱుఁగక పచ్చిపీని మే బలు వెంతో
పాదంటఁ జూతునని యపు
డాదట నేమనకయుండె నరగడియ చనన్. ౭౫

ఉ. మ్రాఁకులచాటునన్నిలిచి రాపడి రాముని రాలఁ ద్రోయఁగా
డీకొని రెండు చేతులఁ దొడిం బడకుండ మెడన్బిగించి కా

ల్లాకులఁ బొట్టదట్టి బెడిదంబుగ నేలకు నెట్టి బొమ్మపై
కేకసగొట్టి బిట్టడఁచెఁ గీడ్వడిపావఁగ నాప్రలంబునిన్.

ఉ. విలవిలఁ దన్నుకొంచు విడువే బరువైతివి మోవఁజాలఁ బె
న్బలియుఁడవీవు జంపెదవె పారెద వచ్చిన త్రోవమాని ని
న్గలన కెదుర్పనంచు వెతగార్కొనఁ బల్కు రువాఁడు వేఁడిన
న్బలుకక చావఁద్రొక్కె మెడపట్టునఁ గాలమరించి దిట్టయై.

గీ. నోట ముక్కున నెత్తురు లేటికాల్వ
తోటి సరిబార నూపిరి తొలఁగి చనియె
నపుడు గొల్లలు సంతసమంది గంతు
లంత టంతటఁ బచరింపనైరి చెదర. ౮౧

శా. ఆరాకాసిదురంబున న్మొగులము న్మాజళ్కుబోవంగ జే
జేరారామునిమీఁద మింటఁ గురియించె న్బూలవానల్గురిన్
బేరుల్మ్రోసెను వేల్పు బానిసెలు కన్బింకంబులవ్వారిగా
బారుల్దీరి పొసంగఁబాడి రిగురుల్వట్టంగఁ బెన్మొద్దులన్. ౮౨

వ. అంతట వారలు. ౮౩

ఉ. మాపగుటాలఁ దోలుకొని మందకుఁ జేరిన గొల్లజవ్వను
ల్ద్రోవపడి వచ్చిచూచి వడి ద్రుంగిరి రక్కసులెందఱేని నీ
పాపలఁ జంప నెవ్వఁడొకో పంపెను బెన్పగబట్టి వారుకో
కేపగిదిన్నిజంబగునొ యెప్పుడు విందు మటంచు నెవ్వగన్.

వ. కొంతసే పాడికొని తిరిగిజరిగిరామీఁదట, ౮౪

గీ. ఒక్కనాటి రేపటోపికఁ బొలమున
నాలఁ గాచుచుండి వ్రేలుతాటి

పడగ తెల్ల పామి పజ్జకుఁ జని పల్కు
రున్నరూపుఁ దెలియ నోపికమర, ౮౫

సీ. ఇదటికిఁ జేరువ నెసఁగు తాపులమించు
టడవియుంకులనుంచు నావటముగ
గాడిదెరూపున గడిమెకం బాతండు
గాపాడువాఁడొట గాలికయిన
రాలవు పండులు రక్కసి యెకిమీఁడు
పోరుల మడియని పోటరి యని
యటువోవ వెఱచి యందరుగ రెవ్వరు గానఁ
జక్కఁబంపుదె పండ్ల చవులెఱుంగ

గీ. ననిన మంచిదినా వార లపుడె తూఁగి
నడచి మ్రాఁకుల నూపిన నాల్గుదెసల
రాలి పండిన పండుల నోలినమలి
కూల ద్రోచిరి బెట్టుల గుమురులచట. ౮౬

వ. తెప్పతెప్పనం గూలు మ్రాఁకులు చప్పుడువిప్పగుట నప్పొ
లదిండి మొప్పెయిప్పుడు మ్రాఁకులగుప్ప గూలఁజేయుట కే
దిప్పకాయ లప్పళించిరో నన్నన్నడు గన్న వారు గార్కొ
క్కతన్నువం బెన్కుఁ దిందఁ ద్రుంపుమనది ఖరాసురుండు
దాపుజేరి యోరీ పూరిగఅదినం బుట్టలెక్కనం బోసెను
మానుల పడద్రోచుట బ్రతుకాన వదలి చేసితిరాయను
యడమున పుడమిదేకు వాలుదాలుపమ్మాటవిని తోకద్రొ
క్కన కంటి విక్కలియొనుపున బుస నెఱపుచుఁ గరాసారా

రా ప్రొద్దుగ్రుంకకు మిద్దె యొద్దఁ జేరుతునవిన, నవ్వి వాఁడుఁ
గ్రొవ్వున నీవారొకటి కైకుపేదింపుని యెగతాళిసేసి వాడి
గిట్టలగట్టిమీఁరు వెనుక కాళ్లు గేడించి జాడించి తన్నిన నా
ప్రలంబరక్కసిసూడునాశారిబడితిఁ వింతేరా యెంతో బిరు
సాడితివీ కాలితాపున కేనాయని యాయదుగు లిరుచేతులం
బట్టి గిరగిరం ద్రిప్పి గొప్ప గొప్ప ఱ్ఱాఁకుల నొప్పించి నుడి
వడ వడివిసరి పారవైచిన ౮౮

గీ. తొండవలె వ్రేలఁబడి నేల ద్రుంగుకుబడ
బిట్టు పొరలాడి వానల్ల పెకలిపాఱఁ
గొండగవులెల్ల నిండంగఁ గేకవేసి
మిడిసిపడి చచ్చె దివివారు మేలనంగ. ౮౯

ఉ. గాడిదె రూపురక్కసుఁడు గంతుగొనంబెను సంతసంబుతో
నేడిదె తాడితోపుకడ నిల్వ దిగుల్వారి వోయెనంచు నో
టాడుచుఁ బందులుం జిలుగుటాకులు దెంపుచు నిచ్చవచ్చిన
ట్లోడక సంచరింతు రరుదొప్పఁగఁ గొప్పగు ప్రాపుకల్మిచేఁ

వ. ఇట్లొప్పుచుండ వానతఱిమీఁఱిన. ౯౦

సీ. కఱివాఁక నీరుచొక్కపుఁ దేటఁగనుపట్టె
బురద బిట్టెండలఁ గరుడుగట్టెఁ
గనవాని కసిగుంపు మిసమిస జూపట్టెఁ
గోర మెకంబులు గూడికట్టె
జాజిపూగాయల జతకట్టు నగదొట్టెఁ
దెలిగొక్కెరల వడి పొలముమెట్టెఁ

జేమంతి గన్నేరు చెట్టుల ననవుట్టె
దొరగుంపు కవిసేయు మరులునెట్టెఁ

గీ. జదలురతనంబు వలదెసఁ బొదలఁబట్టె
బీదకాపెత మెతుకబ్బి ప్రేలఁబట్టెఁ
గడవపుట్టువు జమునింటి కడకుఁ జేరి
మింట వెలిగెడు తఱిఁ బస మించిపుడమి ౯౧

ఉ. కన్నుల తుంటవిల్లు నసకంబుగ విచ్చిన పూలకైదువుల్
చెన్నగు నాఱుకాళ్ల తెగ దిక్కని నారియుఁబూని జవ్వనం
పన్నువ గుంపులం గలప నామనినేస్తుఁడు చిల్కవారువం
బెన్నిక మీఱ నెక్కి మవి యెం గొరవంకలదండు వెంటరాఁ

సీ. వక్కలాకులు సున్న మక్కళించిన జాలె
యడకుంబుఁ గుచ్చెళ్ళ యందుదోపి
క్రొత్తముట్లల్లిక కుచ్చులబిల్లట్ట
వడిసేలఁ బేరుగా మెడను వైచి
దున్నఁబోయినవారి దోసిటంబటి దుత్త
కుదురుంచి నడునెత్తి గుంటగుదిపి
చిఱుతవన్ని కుకోల చెరుగు తొగరుకమ్మ
మడత రొండికి దార్చి మలిపి నిలిపి

గీ. కాపుజవరాండ్రు వరిచేల కాపుకొఱకు
నీటుకుల్కలఁ గనఁబడ నెరులు నొసటఁ
గొప్పకందక చిందాడఁ గులుకు నడల
పొలము కగుగుట లొప్ప నవ్వూటలంక. ౯౩

శా. పండె న్నొట్టపువాసపైరుగుమి దిప్పల్గాఁగ పిత్తుల్పైన
ల్బాండేల్గొబ్బెర మ్రాఁకులంగలిగెః దీపుల్మించి నించుల్మసి
న్బండవ్యారిన పెద్దరాజనము మ్రుంపన్గోఁత కాండ్రొప్పఁగా
రెండల్వానలు దోడుతోడ బలు పయ్యేర్వాచసూడుల్దగెన్

గీ. కేలుపవలింటి తెలుఁగున టెక్కరాయఁ
డుదిరి వెన్నెలగాయంగ నొక్కుచుండె
మందకటా వేల్పుచే గ్రోవి మగులువుట్ట
గాణతనముప్పు పడఁజేసె గిరితగుమికి. ౯౪

వ. ఇట్లప్పల్లె మచ్చెకంటుల యుల్లంబు లల్లుకొని పెల్లుకేగి
తమకంబు వెల్లివిరియఁ బాడినగ్రోవి రవళికి మేనులు
పొంగి చెంగున నిండ్ల ముంగిటిచోటుల నీటుగా నిలిచి
పిలువంగాక తముచేతిపనులు విడచి పఱచుచుఁ బూఁబోఁడు
లేమగడ నల్లనయ్యగాక యిల్లేల తల్లి చెల్లెండ్రల్లుండ్రు
మామ మగలేల నని పాసి కాపురంబులు రోసి యడవి
తెరవువట్టె యొకళ్ల నొకళ్ళెచ్చరింపక మచ్చరించి మకరం
దుచ్చిపార కోలవేయు దారి దరియెఱుఁగక కట్టుచెరుంగు
లూడములు కంప జొంపంబులం బెంపగు పొదలగుంపుల
కడ్డంబుగాదాటుచుఁ బాడినపాటచోటుసూటినారాటంబు
నంబోయి తన్నుడాయ నమ్మాయలాడు తాయిలారా
బోయల్రేపొద్దుదాక రారే కడఁలిగి రెట్లైన వత్తురే కద
సత్తులరమర లేక తిరుగు నీసరిప్రొద్దున నెమకం జనుదెం
చితిరే చాలుచాలునని పలికి మఱియు వారు వచ్చిన
ముచ్చటల మచ్చెకంటులవలనఁ దెలిసి మెలపులేనివాఁడ

పోలె పాలుమాలక నేటికోలియని యుగ్గడించి గీటునం
బుమ్ముచు నిట్లనియె, ౯౫

చ. పడఁతుకలార పిల్లలను బానుగుల న్మగల న్మఱునుల
విడచి పెరాసవచ్చితిరె వేమక కాఁపులగూఁపటంచలం
బొసమిన నొండొరులెఱుఁగు పోకలఁబోకురె మేరదప్పి పో
వనుతురె చాలఁజాలఁ దగునా యిటువన్నుటలాపు మీరుచున్

సీ. అమ్మ యెఱిఁగి క్రిమ్మరి యని తిట్టు
నత్తఘుఁ దెలిసిన మొత్తిపడుచుఁ
దోడికోడలు విన్నఁ దూలించు నగతాళి
మామ జూచంటినఁ దామసించు
నక్కసెల్లెండ్రు గన్నప్పుడే కాదంకు
లెవ్వరుగాంచిన నీసడింతు
రొడయని మదినాట నెడఁ దలఁ గొరిగించుఁ
గావపీఁడిది గన్నఁ గలఁత వెట్టు

గీ. మగని బారిఁబడిన మఱియేలుకోనఁజూడఁ
డన్నఁ గన్న నూతినపుడె త్రోయు
లంజెతనము మేలె నంజిలి పడనేల
ముందు మొదలఁ దెలివి మోసపుద్ది. ౯౬

మ. పులులుండుప్పులు నిండియున్న యడవిన్బోరాను వేవెల్గురా
కలవిట్లీసరి పొద్దువచ్చితిరి కాలాక్కల్గొట్టుచున్వెల్తురె
తెలిసెన్ జక్కనఁ బోవు డిండ్లకడల న్దల్వాదియుండుండు మీ
వలపుల్దీరుతు నిట్టిసేఁత దగునే వాల్గంటులారా యనన్.

గీ. కసవుదారివలన విసరిన సుడిగాలి
రూపువానివలనఁ బాపమేగి
వానివలన, తాలవాన పెన్జడిదెబ్బ
వలన మనిచి మరుసబారి విడతె. ౧౧౦

శా. నీచే సోకుడు లేక పూవిలుతుచే విల్వంగ లేమింక వ్రే
తా! రా కనుదమ్ముల్ కోపులము ముఱ్ఱా రారాపు సేయింపుమిం
కే చాయంగన లేను క్రోపు దరిదిక్కే నీవు తాళంగలే
మీచామల్గను వారెవి మతకమే లే జాగు బాగే హరీ. ౧౧౧

మ. తొలి నోము ల్గొనసాగెఁ గానకగుగం దోరంపు వేడ్కన్నిక
ద్దొలకన్గాసెదవంచు వచ్చితిమి మా దోసంబు మోసంబు లె
ట్టులో మాకప్పనసేయ కీయడవి చెట్టుంగుట్టలం డిందిరా
వలఁతి న్నోచ్చుదుమే వెలుంగొతుక మా హాగుట్టు మిట్టాడఁగన్

సీ. పెదవి తేనెలొసంగి బిడెము వోఁ జేయరా
కౌగిఁట బిగియించి కదియరార
చను మొనల్జవుకెత్తఁ బట్టిగొని మనుపరా
పలుగంట్లఁ జెక్కుల నిలిపికొనర
కన్నులు ముద్దాడి కవితనం బునుపరా
నెఱుల విరుల దండ నురిమి చనర
మొగమిచ్చినను మించి ముచ్చటఁ దేర్చరా
మరుగంటి చేతులమూటి కొనర

గీ. యనుచు మరుపూల తావుల నలఁతఁబడుచుఁ
జేడెల్లెల్లను జోహారు సేయుచుండఁ

గనికరము మించి పల్లయ్య గానుపించె
నగచు కడఁతుల ముందఱ నిగులకూర్మి. ౧౧౩

కం. వచ్చిన వెన్నుఁడుఁ గన్గొని
మెచ్చుచు సంతసమునతోడ మేనులు వొంగం
ముచ్చిరుట వెడలి మొదలం
బచ్చి తిరుగఁ బొడమినట్టి చందం బత్వోన్. ౧౧౪

సీ. పల్లుకరించని దేలపలుకుకు వనెయోర్తు
మోసగాఁడని దూరె ముదితయొకతె
చులుక సేసితివి గచ్చుల కాఁడయనెనోర్తు
పిన్న సేఁతలు చెక్కు లెన్నెనోర్తు
పారిపోయినను దప్పదు రాయనె నొకతె
యాగాపదికి వెఱ్ఱియనియె నొకతె
తప్పేమి? యలిగి పోఁదలఁచెదవనె నోర్తు
వలపించి తొలఁగు టొప్పదనె నొకతె

గీ. పలు దెఱంగుల నిట్లని పలుకుచుండ
వినవి యట్టులవాగల వెతలడంగ
నందఱకు నన్ని రూపులై యపుడు మెలఁగె
వేల్పుగుట్ట డెందములఁజిక్కి విసువు లేక. ౧౧౫

వ. ఇట్లా చేడెలుండాను గోడిగంబులాడి చూపుల కూడికల
వేడు మాటలనూడిగంబుల నూడిగంపుసేతల పోడిమలనీడు
జోడులేర్పడ నీడఁ పున్నమ గండు వెన్నెలల బయళ్ల
మొయిళ్లనంటిన మించులవలె సంచయానలంటిరాఁ దిరు

గాడి కప్పురాపగడంబుల సరికూర్చిన పేరులో నానొక్కొ
క్కయవిధ కొక్కెండుగా జతపడి యేర్పఱచిన దొడ్డికట్టు
వడిబొడ్డున బిల్లఁగ్రోవితో మెల్లనఁ బాటఁబాడుచు పిలిచె
నప్పటివారి వేడుక లెట్టివారికి లేవయ్యెనంత ౧౧౬

చ. అలసిలి మాటపాటలఁ బినాతనితోఁ గఱివాఁక నీటిలో
మెలఁగుదమంచుఁ గొమ్మలును మిఱ్ఱగు బావలు నీతకొయ్యలు
నెలఁకులదాపరించుకొని కేకలువేయుచుఁ జేరియొడ్డుపై
వలువలు నిల్పియుందఱు గబాలునదూకిరి నీటిలోపల

వ. చెలరేగి తిరుగులాడుచు ౧౧౮

రగడ. కలికిగులగులబోయెదవునిక్కింపు మొసళులతావుమళ్లుము
జిలునఁబుప్పొడిఁగన్నులంబడఁ జిమ్మకుము తామరలసల్లుము
యువిదపదరకుమిచటవాలుగులొప్పమడుగిదితూరిపయిఁబడుఁ
బవలు బోవిరిసినవి కలువలు బంతిఁగూరుతు దెమ్మువలపకు
ముగుదముందఱ నాచుతీవెలు ముసర సందీదాడఁ బోవకు
తొగరు కెందలిరాకుచాటున దూఁగునం చెలపిందుబోవకు
చెలియయల్లదె కంటివా? కుడిచేతివాలుఁర పెద్దకొక్కెఁగ
పులుకు పులుకున జేపపిల్లలఁ బొడుచుచున్నది తేపకొక్కెర
కడఁతి! చూడవె తెల్లమబ్బులు పండగిలఁబడి నీటనిక్కుచు
సుడులబడి గిరగిరగఁదిరుగుచుఁజొక్కి నావలఁబోవనిక్కుచు
తెలివజొమ్మనసీరు నాపై దిట్టనని ఛిమ్మెద పయినుమిడి
తెరలకుండగఁ దిరిగిచిమ్మినఁ దెప్పరిలలేవెఱఁగి కొనుబడి
బుడుతసామిఁ బనఁటి ఝూఁతలఁ జొయి ముట్టెదఁ జాకుమిత్తఱి

గడఁగ్గి నాతోఁ జలము సేసినఁ గాలఁద్రొక్కుదుమిడుకబిత్తరి
యనుచుఁ బైదలుఁ లీలలాడఁగ నలరి వెన్నుఁడు వారివెంబడి
చనువుమీఱఁగ నీటిలోఁబడి జల్లులాడె మరుద్గుల్పడిరి ౧౧౯

వ. ఇట్లు కొంతసే పప్పొల తెప్పలందేలి యొప్పుల కుప్పలుం
దానునుముప్పిరిగొను వేడుకలం బడుతఱి లిబ్బులబ్బిన
సామిబంటు కొంటెతనంబున శంఖ చూడుండనువాఁడ
కొమ్మలలో నెమ్మొగలవారిఁ గొందఱఁ జిందరవందరసేసి
యెత్తుకొని జరుగఁ గురంగటనున్న వెన్నుండు వెన్నాని
యురికి యోరి పిరికి మొఱకుతనంబేల ప్రేఁతల నాఁగుట
మానుమనిన నా జక్కులయ్య క్రూరిమి బంటు కంటగించి
యెదురై పదరిన పదరకుమని నల్లనయ్య బల్లిదుండుగావున
నెల్లిదంబాడి బాడిసెలంబోని తన వాడి గోరుల వానిం జీరి
కూలిచి డీలుపడకుఁడని చానల నందఱఁ గూడంబెట్టి
యిట్లనియె. ౧౨౦

గీ. మిగుల నిప్పుడు వచ్చిన మేలటంటిఁ
గాని మీయిండ్ల కడకేగి కాపురముల
నుండుఁ డేఁగోరినప్పుడు దండఁజేరి
వలపు గడతేర్తుఁ జనుఁడన వార లరిగె. ౧౨౧

గీ. గీములఁ బరుండ మగవారు కీలెఱిఁగియు
మారుమాటాడకుండి రమ్మాన్యకు జరిగె
కొన్ని నెలలంతఁ గంసుని కోర్కెఁ దీర్ప
వచ్చు రాకాసిమూకల ప్రచ్చు టెఱిఁగి ౧౨౨

కం. వేలుపులు గుంపులై సిరి
నేలెడి దొర గాక మానియే కృష్ణుఁడటం
చోలి గుజగుజల ముచ్చట
పాలై రిత్తెఱఁగు జరుగుబడిగాంచి వడిన్. ౧౨౩

వ. కంసుని తొలుతఁ బంపుడువడిన వారిలో వాఁడుగావున

సీ. కుఱుచగట్టిలఁ ద్రొక్కుడుఱువడి మునుగాడఁ
దోఁక ద్రిప్పుడు గాలి ద్రోఁచు లగలఁ
చికిలింపులను గొల్లచేడెలఁగాఁ జూడఁ
గనుఁగొలఁకుల నెత్తు రినుమడింప
జూలు జాడింపులఁ జుక్కలురిలి రాలఁ
బెను గొరిసుడు చప్పుడులు సెలఁగఁ
జుట్టుపేరెంబుల గట్టులిట్టటుదూల
ముట్టెత్రోపులఁ బసి మొఱలు మీఱ

గీ. మందపైఁ గేశి యనియెడి మదియతట్టు
రూపు నెలవొంద గంసుని ప్రాపు బలిమి
వెన్నుని వడంకఁ జనుదెంచి విజ్జువీగు
టరసి పరువెత్తి రెల్లఱు నచట నలక. ౧౨౪

ఉ. ఈసున రక్కసుండు మదియించు తలఁపున వచ్చుటప్పుడే
రోసి యశోద బిడ్డఁడు గురుల్మ్రోగమ్రాఁకిన నెత్తగట్టి రా
కాసి వెఱవ్వడంకు పసిగాపులపైఁ దగ దీవు పోవఁగాఁ
బాసిన నడ్డపెట్టి జముపాలికిఁ బంపుదు రమ్మటన్న చోన్.

ఉ. వాఁడు గిఱుక్కున న్దిరిగి వాడలచేడెలతోడ బింకము
ల్వాడుటగాదు చిక్కితివి ప్రచ్చెద నిన్నని వెన్కడెక్కల
న్గాడ మొగంబు దన్ని తిరుగన్గరవ న్గమకింప వ్రేల ప్రి
ల్గాఁ డరచేత మొత్తె నొస లాకసమంటి చివుక్కునన్బడన్.

ఉ. వెంటనె లేచి వాఁ డుఱక వేదురనాపయి రానఱింగి ము
క్కంటిలకోరి చేనొడిసి గట్టిగ దాడల నొత్తిపట్టి ము
క్కంటగ జక్కనం బొడిచి యాతని నొంచిన బీరమారి క
న్గంటల నెత్తురుబ్బ బసిఁగూయుచు సొమ్మలు మూంపఁగూలెఁదాన్.

వ. ఇట్లు గూలిన,

గీ. గొంతుకోలు ద్రొక్కి హూర్పుండి యూపిరి
తాపిరించ కుండఁ దల బిగింపఁ
గడుపు దోసపండు గతి ప్రేలి లోగాలి
వెడలిపోయె మేనువడిరె నచట. ౧౩౦

చ. అదిగని గొల్లచేడియలు హా బలురక్కసుఁడేగుదెంచి ని
న్నెదవి మదంబు దక్కువడి పోయె నెఱింగితి మీవు నేల వే
గదుముట కీకటన్నొడమి యావులగాపుల మమ్ము గాచుచీ
మొదలిటి యాపదిట్టిదని ముచ్చటలాడ నెఱుంగవచ్చునే.

వ. అని కొనియ్యాడిరంత.

సీ. ఒకనాఁడు తెరగంటి మొకిమీని వనుపున
జగడాలదిండి విజ్ఞానడిగ్గి
పుడమిని మదిరెలోఁ బొలుపొందు గిన్నెపే
రిటిరాచయింటి వాకిటిబయల్ల

నిలబడి మొగసాలఁ గలవారి గనుపించు
కొని తనరాకడఁ బనుప వారిఁ
దంతిపురమునుండి యరుదెంచి కార్తల
సమరిలచి లోఁజేర్పుమనుచుఁ జెప్పె

గీ. మందలో రామకృష్ణులు మనుట నీదు
పంపుదుల మంద కేగిన బలియులైన
పాలసుదింపుల మడియించి వెలయుచుంటఁ
జెల్లెలికిఁ బుట్టి యామంద్ర జేరుటయును. ౧౩౩

కం. వినుమింకొక్కటి దెల్పెద
వినుగూల్పఁ దలంచినాడు నెరవరివైన
న్నునుముటకు ముందె తగుసం
తనకాపరసికొనుమనుచుఁ దరలె న్దివికిన్. ౧౩౪

కం. ఆయనపోయినపిమ్మట
నేయనువున బ్రతికెదనుచు నెంతయువగలం
సోయిమఱచి మరిదెప్పిరి
పోయెం బెద్దయ్య మేడపొంతకు వడితోన్. ౧౩౫

వ. అట్లుపోయి యాయనంగని నీయాగడంపు సేఁతలెఱింగితి
నెఱుంగనివాఁడపోలియుండి నానాపు నీవయొప్పితి వప్పు
వని నమ్మరాదని జగడించి తెగడి మొగసాలసావడి లేవ
డిగా నీబడుగు ముదుక సినుపగొలుసుల సంకెలల బిగియిం
పుండని తన నమ్మిన బంటులం గ్రమ్మించి చెలియలి
మఱంది నట్లనే కస్తిపాలుసేయించి గట్టిబిరుదులగు జట్టుల

రావించి నట్టువసాలఁ గాపురంబుండ నియమించి తనయింట
నున్న కోరకొమ్ము మొకంబు దెప్పించి యాముందటి గుమ్మా
పుఁబోర నిలువఁగట్టించి తక్కిన నెచ్చెలులనెల్ల రావించి
వారితో మంతనంబునఁ గావిన్నదతయుఁ దెలియం
జెప్పియుఁ గాపుగా నుండుండని చెప్పి తగుమంతురులతో
నలిపిన మంతనంబున నొకయుపమఁ గన్పట్టి సింగాణి
జన్నంబు సేయుదు మేతెండని పిన్నపెద్ద లందఱిం గలసిరాఁ
దోడ్కొని వచ్చుటకై సంపుపల్లె కక్రూరండను బంటుమానిసిం
బిలిపించి యతని కరదంబు బూన్పించియిచ్చి యనిపె
నంత నతండు ౧౩౬

గీ. పోయివచ్చెదనని రాచపొంత విడచి
క్రుంకుమెట్టకుఁ బచ్చని గుజ్జుపయ్య
జరుగునంతకుఁ బల్లియ సరసఁ గరిగెఁ
దోడుకు కాల్దువ్వదనుముంప దూగి నడచి. ౧౩౭

ఉ. త్రోవనుబోవుచుండి మదిఁదోరపు నెమ్మిపొసంగఁజూచు పె
న్దేవరగొల్లవాడ బడి తెంపరి జచ్చినమూకవాపగా
నే వివరించునో తొలఁగు నేరుపు లేకిటు పొమ్మటన్నచో
నీవలకేగుదెంచెనని యెంచు నుపెంచు నయల్కనాదెసన్

చ. మయిదునఁజావమొత్తఁబిలుమంచునసంపెడి చోటనాతని
మ్మోయిఁ జనఁదీరదంచుఁ బెరిమం దెగజెప్పక నిచ్చకంబుగా
మొయికొనుటెన్ని పోకలకు మెట్కువ దళ్కొనెనింక నిక్కము
న్గయికొన కాడిదబ్బరలుగాంచుదునొట్టులు మేలుచాలొగిన్

గీ. అనుచుఁ దలపోసి నిజమూఁడి యచటఁ బ్రతుకు
దనుచు నిబ్బరమంది నల్లయ్య యింటి
ముందఱి రదంబు డిగ్గిన ముచ్చటరసి
జాగుసేయక తపోసె జరుగు పనులు. ౧౪౦

ఉ. ఏలికపంపునం బిలువ నెక్కుడు బత్తిఁ దువచ్చివాఁకిట
న్నాలిడె మేలెదుర్కొనెదఁగాయసి వెన్నుఁడు పిండుకూరిమిం
బ్రేలును దానుబోయి సరవి న్దగుచున్న నగారవించి ముం
గోలున సేమమారసి మొగుల్రొదమించు మెలుంగుతోసనుక్

ఉ. తాత పితాదులేక కొఱతల్లిగఁ ద్రావి మెలంగుచున్న వా
డే తలిదండ్రు లేమవిరి యీవిటవచ్చు పెఱింగి మామ మ
మ్మాతటినేరిచే నెఱిఁగె నిక్కడనుండుట తొంటివోలెనో
లాఁతి నడల్పడిల్పి మఱిలగ్గుఁ దలంచెనొ తెల్పుమంతయుక్.

వ. అని నెయ్యంపుమాటలాడు జట్టువాల్పట్టు దొరతోడ

సీ. అక్రూరుఁ డిట్లను నయ్య గుట్టాడుదు
నెవ్వరు వినఁగూడ దింతవట్టు
సింగాణి జన్నంబు సేయుదు మిందు రాఁ
బిలువుమంచంపె నళ్ దులువమామ
చేపట్టుఁగఁదు మిమ్ము చెఱుపుతలంపున
నానకు వెఱచి యిల్లేను వచ్చి
నాఁడెఁ గుచ్చితుఁడ ముంగాడి నన్మడియించు
మీ దోసమడగించి మొలమినేగి

గీ. పగతుఁబోరిగొను మని కాళ్లపజ్జ వ్రాలి
విన్నపము సేయఁ దిలకించి వెన్నుఁ డపుడు
మన్ననల గొప్పజేసెఁ గానున్న తెఱఁగుఁ
దెలిపి లోఁగల దుడుకుఁబో నులిమొఁగడక. ౧౪౪

కం. నడురేయి జరుగ నిహారం
బడి వేనువయుగుట లేచి పల్లియ వారిం
బడవాళ్లఁ బిలిచిఁ కూరిచి
వడి మదిరెకుఁ బోకఁ దెల్పె వారలకెల్లన్. ౧౪౫

వ. అంత, ౧౪౬

చ. అలిగిన సముద్రరాండ్రఁ గలయ న్మగలన్నలు దాటఁ గేగు వా
రలు పయనంపు వేడుకలు రట్టులొనర్పఁగఁ దాపసుల్మదుం
గులు గొని యేటికయ్యాలను గొబ్బునఁ దానములాడ గుర్తుగా
నలువదగిల్పెఁ దూర్పు దెస నాఁగను జొప్పడె వేగుజుక్కదాక్

ఉ. బాపలుఁ గాక రాదారకుఁ బట్టిన దోసిటనీకు సల్లఁగా
దాపిడియుంచుఁ దెల్పగతి దారసి లెన్దొలుఁదొల్ల నెఱ్ఱసా
దూపున పిచ్చుకుంటి పొగరుండగు వెల్గులువానిఁ జూచి గొ
ల్లాపెలు సల్లలమ్మఁ దల మనాపుకఁ రోపి కెబుంగ బానల్

ఉ. మిక్కుటమైన కూఁతలను మేఁగడు నిక్కఁగ మూఁడు దారులం
గొక్కొరొకోయటంచుఁ బులుగూరిచి కప్పిన చప్పరాలపైఁ
జిక్కులఁ జెక్కలం బఱవి చివ్వుచు నెవ్వడిఁ గాలిగోరులన్
నిక్కి దెసల్ గనుంగొనుచు నేర్పుగఁ గూసెను గోడితండముల్

సీ. చీకటియనునేన్గుటుచు పెస్సింగంబు
జక్కవకవఁగూర్చు జాణకాఁడు
పగలొనరించు నూర్బదుల చేతులవాఁడు
వేల్పులమ్మకు ముద్దు గొల్పువాఁడు
కులుచకోరికెల సోకులమూక పగవాఁడు
పదిరెండురూపులఁ బరగువాఁడు
ఏడుగుఱ్ఱముల తేరెక్కుడు మరకాఁడు
క్షత్రివాఁకయన్గూఁతుఁ గన్నవాఁడు
గీ. పొడుపుగుబ్బలి నిచ్చలు పొదలువాఁడు
గుదియదాలుపు కొడుకుపైఁ గూర్మివాఁడు
వడకు తెవులంటు బాపెడి యొడలివాఁడు
చదలుమూనిక మగపడె మొదటిచక్కి. ౧౫౦

ఉ. అంతటనల్లనయ్య తనయన్న నెదుర్కొని ముచ్చటించె తె
మ్మింతకు వచ్చెదే మదిరయిక్కడఁ బెక్కగనున్న తల్లిని
న్వంతలఁ గూరుతండ్రిఁగని వారలు సంతసమందఁగం సునిం
తింతలుగాఁగఁ జెండి పగఁదీర్పఁగఁబోవలెనంచు దండడీ.
కం. వ్రేపల్లె గొల్లవారికి
బ్రాపై దొరతనమునెఱపు బలియుని నందు
న్గాపై రమ్మని తరలెను
దాపలనల్లయ్య నడువ దళవాయివలెన్. ౧౫౧

వ. ఇల్లేగుతతి గొల్లచేడెలుల్లంబుల వెల్లిగొను తమకంబున
గళవళింపుచు మదిరెనుండి యొక్క మొక్కలిబంటు వచ్చి

సరిప్రొద్దు జరుగుదాక గుసగుసజేసి వెన్నునిఁ గదిలించు
కొని పోయెదునని తిట్టుచు మరలి చనుదెంచు నంతకు
నూపిరి బట్టుదమని గుట్టుమీఱక యుండిరవ్వాల,
ఉ. వచ్చినతేరుపైఁ బసిఁడి పల్వాయుఁ దెల్లని మేఁగలారలన్
మ్మచ్చికనుండఁజేసి పలుమాటలసందడి వచ్చి త్రోవలో
నచ్చపుబత్తినిల్చి దగఁనాదటఁబాపుకొనంగ వాకఁదాఁ
జొచ్చి కనున్గొనె న్మిగుల చోద్యముగా నటనన్నదమ్ములన్
గీ. తేఁమీఁదివారు తెరలి యిచ్చటికెట్లు
వచ్చినారటంచు నిచ్చదలఁచి
మరలిచూచి కనియె నరదంబుపైనుండ
నబ్రమనుచుఁ బొగడనయ్యె వారి. ౧౫౨

వ. అంత నక్రూరుండు వాఁకయందేగాక యరదంబుపైనేగాక
యేదెసంగన్న నాదెసఁ బాముకొన్న గుడుసుపైకెమ్వుఁ
జోదుం గుఱించి హాత్తిన బత్తినిట్టు వలికె. ౧౫౩

చూర్ణిక.

కంటి విన్కలి దంటనొంటినంటి తొంగుండు తమ్మికంటి- మిఱ్ఱు
లేని మట్ట్రాళ్లనఁ దోఁగి నట్రాకిన కుట్రా-పాలమున్నీటి తెలిదీవి
కెలన నున్న బంగరు కోటగల వెలిహజారంబునఁ గొలు
వుండు మన్నదొరా-తీపిగణుపు సింగాణిరాతు గన్నయ్యా-
కన్ను లీకలపురిఁదల దిగుగు నమరించిన సెట్టి- వలమురి గుడు
నువాల్గుదెవిల్బురికత్తి నాలుగు చేతులఁగల జెట్టీ-కొరకొమ్మ
మొఱనఱక లేక విని కరకరి సీటి తిరుగుదు. మెడ నూడనడఁ వినఁ.

తండ్రీ-తొలిపలుకులు దొలంగించిన రక్కసితేని మక్కెవిఱిచి చంపిన చేఁపయొడలిపోఁడా - కడలి మునిఁగి పొడవడఁగిన మల మేబలుపున నిలువరించిన వెన్నుబొచ్చె నమరు తామేటి మేటీ - ఒంటరివై పైఁడికంటి కంటుఁబంటు గెంటి మంటనెత్తిన సామీ - యరమానిసి యరతెర నోటిమొకంబైన మేఁబూని జేజేలసూడు గోరుల ముని మాపునజీకిన వెరవరీ - పొట్టివై దిట్టరక్కసిదొరఁ గట్టిగా మూఁడడుగుల పెట్టు పుడమి నడిగి కొని వాని నడుగున నడఁగఁ బట్టించితిర జగతులు వేల్పు రాచ కప్పనసేసినదిట్టా-చుట్టువాల్దేవర మారురూపురాచతో మొదవుకై జగడించి నేలఁగూల్చిన జన్నిగట్టా - పుడమి పట్టి దొంగరాకాసి పది గొంతులు దరుగు కొలఁకుఁ గడలి కట్టఁ గట్టించిన రాచపట్టీ - యేనెఱింగితి నిపుడు నాడి పులుఁగు సిరెంబుల దొరవై వెలసి మంధజెందిన-చావుకుందు చంటి పడఁతి-సుడిగాలిరాకాసి-కొక్కెర-చిలువ-దూడ-యాఁబోతు గుఱ్ఱపురూపు నల్లద్రాగుసుల మడియించి మించిన నల్లనయ్యా మ్రొక్కులు గైకొనుముని పొగడిన సంతసించి - వెన్నుండా బంటుమానిసికి - గెంటని విన్నాణం బొసంగి - చెలిమి వొసంగ మన్నించె వెండియు, ౧౫౮

మ. ముగురొక్కప్పుడె తేరిపై మదిరెలో మున్జేరిరాఁ ద్రోవరా
సొగసుల్మీరి మిటారులూరి పదుచుల్పోద్దెంబుగా గుంపులై
జగతు ల్మిద్దెలు మేడలెక్కి కని రోజంబూలు పైఁజిమ్ముచున్
నగువాల్జూపులపంఁజుపందనియఁగా నల్లప్పనిం బాడుచున్

వ. ఇట్లు సూచిచూచి తనివి సనక మునరి యొకరి కొకరిట్లని
చెప్పం దొడంగిరి. ౧౫౯

ఉ. గొల్లల పల్లెఁ జేరి చనుగొండలచేఁ దగునంజు డానునీ
పిల్లసిరొమ్ము సేర్చి చనుఁబెట్టినవానిఁగ బీల్చి చంపెఁ గా
లెల్లడఁబర్వవచ్చు పొగతేచిన రక్కసురూపుమాపెఁ బె
న్నల్లల పీల్పులం దురమున న్మడియించె నటంట వింటిరే.

వ. ఆదియునుంగాక,

గీ. పీనుపీడొంద పిక్కంపు నెలది వెలది
పీని పీనాసి నాతఁడు వేల్పువేల్పు
జోదులీడైనపడఁతికి జోడు కదుపు
దలఁపనబ్బంబుగాదు పెక్కు లననేల. ౧౬౨

కం. అని పెక్కువగలఁ బలుకుచుఁ
దనివిసనక చూచి మరలఁ దా దాపై పై
కొను తలఁపుగదుర నచ్చటి
మునుమునుఁ దమి నిలువలేక ముందఱ సనుచున్. ౧౬౩

మ. జతలై గుంపులుగూడి యాడుకొనఁగా సైదోడుతో వేలసం
గతిఁబోఁడ్లోఁటవసించి మాపుకడ రిక్కంబొల్పు పేరింటి సి
బ్బితెఁ బెండ్లాడు బలుండు దానుబురిజెల్వింజూడ వేంచేసి ముం
జతనంబొప్పఁగ రాచపచ్చడములం జాడించు చాకింగనెన్.

మ. దొరకల్లుంద్రము మంచివల్వాలిడుమంతో కూర్మిమేలయ్యెడిం
జిరుబుస్సాడిన కీడుదప్పదనిన జ్జైయెత్తి బిట్టల్కవా

దెలు కన్గొల్కులఁదోప నిట్లనియె నింకీమాటమా రాడిన
న్దరిదాపయ్యెడి రాచవారువిని పంతంబేల పొమ్మ్రొరకన్

గీ. కలుకు బిరుసుటాన గలవాఁడు చుట్టల
న్కనికరంబు లేదు కర్జ మెఱఁగి
యొదిగిదాటుఁడన్న నొదవు రోసంబునఁ
జావమొత్తెఁ గైనిఁజాకివాని

కం. అదిగని తక్కినవారలు
బెదరునఁ గోకలటుపైచి బిరబిర నరక
న్గదిరెడి వేడుకముడిగల
మదికెక్కిన వలువలంది మరలెన్ హరి దాన్. ౧౬౭

సీ. పూలమ్మువానింటి పొంతనిలువ నాతఁ
డెమరుగాఁ జనుదెంచి యిరవుఁ జేర్చి
యడుగులుఁగడిగి కాత్తిఁ దల నమరించి
యేమంటె వినుగంటె నిత్తఱినని
కైవారములు పెక్కుగావించి వలసిన
పూదండ లర్పించి బుజ్జగించె
నాతనిఁ దనవారియం దొక్కనిగఁజూచి
కరిమ్మరి త్రోవలోఁ గాంచుటయ్యెఁ

గీ. గలపములు రాచవారికిఁ గాఁగఁగూర్చి
వెండి బంగారుగిన్నెల నిండనుంచి
వగరిదెనకేగు వంకరనడలదాని
యొడల మువ్వంకలొనరిన బడుగుదాని. ౧౬౮

శా. పొట్టీ కమ్మని గంధమిచ్చెదవె నిన్నొంకంబుగా జేయుదున్
బెట్టుల్జూపిన గూల్తునన్న నది యబ్బెన్సామితోఁ జెల్మియం
చెట్టోవల్కక మ్రొక్కియింటికరుదే నెంతేనిఁగొండాడిరాఁ
బట్టె న్వాన్ననిఁ గ్రొత్తరోపెరిమ మెప్పున్ జేఁడు లేల్పుండినన్

ఉ. వంకరకన్నెఁ జక్కవఱుపం దలఁపొందిన నట్టుకాఁడు నా
కొంకికి రమ్మటన్నఁ జని తేవ నెదుర్పడి చేతులెత్తి ము
వ్వంకలు దీరగుంజి పిదపం దగు సేఁతలబుజ్జగించి నే
బొంకుటలేమ పిన్నరలఁ బొందెదఁ గర్జముదీరఁగొద్దిలోన్.

గీ. అనుచునల్లయ్య దెల్పిన నంతనదియు
డెంద మాసామిమీఁదనే పొందుపఱచె
నంతనటలేచి వేయంచు లమరుకైదు
పూనుదొర రాచవాడ కేంతెని నరిగి. ౧౭౧

సీ. గోడలఁజెక్కిన గొనబు బొమ్మలదానిఁ
బచ్చరాజగతులఁ బరగుదానిఁ
బటికంపుగట్టిన బరగుముంగిటిదానిఁ
గెంపులచూరుల సొంపుదాని
మానికంబుల గూటి మట్టంబుగలదానిఁ
ఖులుదిండి దూలము ల్వొసఁగుదాని
ముత్తెంపుమ్రుగ్గు దళ్కొత్తు నట్టెలుదాని
బంగారు గడపల రంగుదానిఁ
గైదువులు నంపపొదులుం సింగాణి జతలు
మోటకత్తులు బల్లెము లీటె కఠ్ర

లనువుపడగఁ బెంజాతరఁ దనరుదావి
వచ్చి నల్లప్ప బొడ్డుసావడిసిఁ గనియె. ౧౭౨

కం. ఆసావడి గావుసులను
డాసి వెడద వేడిచూడ్కి డక్కొనరిచి కై
సేసిన సింగాణింగొని
దూసి సరంబెక్కుకొనకు గ్రుంగించె వడిన్. ౧౭౩

ఉ. బెట్టుగ నెక్కువెట్టుతఱిఁ బీటలువాఱి సగంబుతుంటలై
మిట్టి బిరాన నేలఁబడె మొలసి యందొక తుంటఁ జేతఁ దాఁ
బట్టి యశాటకున్ననలి పైఁబడుబల్లిదులైన రౌతుల
న్గొట్టెఁ దలల్బదుల్బగులఁ గొంచక నేలకు చేరఁ బారఁగన్.

సీ. అదిగని కాపువారందఱుఁ బైకొన్న
వెన్నుండు కట్టల్క చెన్నుగుల్క
సావడియందున్న జతనంపు కైదువు
ల్వెళపెళ నుగ్గుగాఁ బెర్చి విఱిచి
దెబ్బకునొక్కని దెసలఁ బారఁగఁదోలి
యందున్న వెల్ల నుగ్గొందఁజేసి
నట్టిట్టుల నగ్గిపాలుగా నవరించి
ప్రొద్దుబారెడుదాఁకఁ బోరుసల్పి

గీ. మీఁదొరకు నూపిరిపూట మిగిలె రేపు
రేపకడఁ దనుగూల్పక నాపమనుట
లని వితాకును జెందిన యచటివారి
తోడ సెలవిచ్చి విడిదలఁజాడ నరిగె. ౧౭౪

శా. ఆ రేవేగులవారిచేత విలుతుంటై పోవుటల్వ్యావడి
నారాకూరిమునే యుటల్తనను దుర్గంగంజేయువేం జేయుట
ల్జీరద్దెచ్చిన చాకిఁ జంపుటలు మంచింబొట్టిమున్నించుట
ల్జేరస్నీనులఁ గంటగించి పిలిపించె న్గంసుఁడాల్గాపులన్.

వ. వచ్చిన వేగరివలన

చ. అదివినినందుఁడల్కవడి యావులగాపులతోడ వేగవ
చ్చెద మిది రేయి రామనుట చెంగటి వెన్నుని వీనులాని నో
రదరగ బంటుతోననియె నా చెడుగిప్పుడు పిల్వఁబంపిన
న్మ్రదుగ బిరానవచ్చితివె మోసముగల్గు నిబొమ్మ్మ నెమ్మితోన్.

గీ. తెలివిగల్గిపోయి తెల్లవారినగాని
రామటచుచుఁ దేవ్వరా యటన్న
వడకుతోడజరిగి వాఁడట్లు దెలిపిన
నెన్నుమ్రావటీని కట్టులనియె. ౧౭౫

మ. మనయుంటంగల ముద్దుటేనుగులలో మత్తిల్లిచండాసుదా
నిని గుమ్మంబున నిల్పి గొల్లపిలగానిం ద్రొక్కిమట్టాడఁ బై
కొనఁగాఁ జేయుము వొమ్మటన్నఁజని తాఁకుందమ్మ నేర్పొర్పుమా
లినవాఁడందుకుఁబూనెఁ బాలసులు తాల్మ్రన్జెల్మిఁ బాటింతురే.

ఉ. అంతట మానకాయొడయొఁడవు డెమల్లులఁ బిల్వఁబంచియా
సంతన దెల్పి యాయితపు సంగడికాండ్రును మీరువచ్చి విన్
న్దుర్గింతుమటంచు వచ్చి సయిదోడుల గొల్లల నేలపాలు గా
వింతురుగాక యన్నబలు వేఁడుక బల్కిరి వారునమ్మికన్

చ. పగదగఁగల్గునేల్పుదొర పాముపయింబవళించు చున్న బొ
ట్టుగ సెగకన్నుఁ గల్గుదొర డొక్కపసిండిగనున్న వేల్పు మా
మగటిమివింటఁ బోరునకుమార్కొనఁబూనిక సేయ రట్టిచోఁ
బొగరునవచ్చు గొల్లలకుఁ బోలునె మమ్మలయింపదేవరా.

గీ. పాలుపెరుగు నేతి బలుపులా మాతోడి
సరిపెనంగి బ్రతికి జరుగువారు
గరిడి ప్రొద్దుబోఁడుపుగాక ముందరసేరి
వారిఁగూల్పకున్న వాసిచెడదె. ౧౮౨

వ. జాగేల పోయివచ్చెదమని చాణూరుండు మొదలైన వార
రుగుడు దొర మెరమెర యడంగక డెందంబునఁ గుందాడ
నింతకుమును నాపనుపున నేటితుదకా మందజేర నంద
తేవి శ్రీదిమ్మరులరిగి పోరి యీపాపలచే రూపుమాసిరి
వీరలీజగంబున నన్నడంచుటకై పుట్టిన చుట్టువాల్సామి
మారుమాపులగుట నిక్కంబు నాసరసకీవర క్రిరుమారు
ముమ్మారు దుర మోగిరమ్మగాఁ దిరుగాడు జడదారిచ్చి
యీకతల్ల మొత్తిచెప్పె నాయన మాటవీటిం బుచ్చితి
నమ్మనైతిఁ జెడితినిదియునుంగాక మొట్టమొదటఁజదలాడి
నప్పుడు చెలియలిం గడప నుంకించినదియె తగవు అల్లైన
నింతవుట్టనుగదా! యత్తఱి నావెలఁది పెనిమిటి నోటనాటి
వెన్నుండె మైదుపల్కులాడి తప్పించెనోటు? ఐనంగానిమ్మె
రావతొలివేల్ప నీమలివేల్పుచే మడియింపంబడిన నాయన
మొదలి నెలవుఁజేరెద నదియమేలు చెప్పరాని కొలలోన

రించిన మొదలింటి రక్కసిమూక లీఁగుడుసు [illegible] కైమువుదొర
తోడ జగడించి యెదురుమొగ్గబై సమసి యీతని యిరు
వుసేరుటలు విందుమేకదా జళుకొందియైన చుట్టరికంబున
నైనఁ బగనైన బత్తినైన నెక్కరూపైన తలంపు నెలకొలి
పినవారికి ముత్తిగలుగుట నిజంబని యేదెసనెయ్యది గన్న
వెన్నునిఁగాఁ దలపోయుచు సారెసారెకుఁ గొనియాడుచుండె
మఱియును.

ఉ. అంతట కన్నుమూఁతవడి యంతనె మేల్కను నంతలోవల
స్వాంతలుకొన్నిదోఁచెనొక వేదురుముద్దియ యేడ్పుమోముతోఁ
జెంతలఁజేరి నగ్నవయఁజేరుము దిక్కనీవెయంచు ను
క్కింత మరుంగుఁజూపి చనియెం దుదఁగన్పడు మిత్తిసత్తియై

ఉ. ఆకలఁగాంచి లేచి కలయం బరికించుచు నింటిముంగిట
న్నోబ్రకలఁ బోవుడెండమునఁబొక్కుచునుండఁగ వంగునక్కపె
న్మూకలు నివ్వటిల్లెఁ జెడుగూబలు ఱెక్కలు దట్టిపాఱెఁ బ
ల్గాకులు కేకలందిరిగె గాడిదెగుంపురొద ల్గుదుర్కొనెన్

గీ. ఇట్టికొఱగాని సకినంబు లెల్లఁగాంచి
బ్రతుకు టాససడల్చిరే బట్టబయట
నిలువఁ జిటికె సడల్చినట్టులను బగలు
మొగము గనవయ్యెఁ గాకరా మొలకమించె. ౧౮౭

మ. తొలినాడాడిన మాటఁబట్టి నిదురన్నూగాడుచున్ లేచి వే
ములుగోలంగొని దొడ్డిలోన వెదుకన్మక్కారుగా నున్నయే
న్గులలో నెన్మిది చోటులంజమురు కాగుల్కొద్దిగా జారు మొ
క్కలినొక్కొనుఁగుఁగాంచితెచ్చినిలిపిన్గల్కందఁగానెల్లరున్

సీ. బుసముక్కు కొనల వెక్కసముసూపెడు దానిఁ
గసగస రావుల మెసవుదాని
సిగిరంబు లన నెత్తి సిస్తుగుబ్బలదాని
నడుగు ద్రొక్కుడుల రాల్గెడుపుదానిఁ
బలుకొమ్ము దుగదుగ చెలువమ్ము గలదానిఁ
జెటలఁ బోలిన చెవులదానిఁ
జంద్రడనిప్పులోనాఁ బోసంగు కన్నులదానిఁ
గుఱుచతోఁక పిఱుంద మెఱయుదాని

గీ. వేల్పు మన్నిజగంబందు వెల్లగబ్బి
కొలములోఁబుట్టి పుడమి మేకొన్నదాని
మావుటీఁడాపె వాఁకిటి తావునందు
లోపలికిఁబోవఁగాఁ ద్రోవ దోపకుండ. ౧౮౨

ఉ. వేగిన రామకేశవులు వేగమె నిద్దురలేచి పైనమై
సాగిదొరం గనుంగొనెడుసంబరమెక్కుడుగాఁగఁదూగి రా
గా గడపాగి కొండయనగాఁ గనుపట్టెడుగబ్బిఁజూచి యీ
యాగడ మాదుమాపునది యంచు వచించి నలప్పడోపికన్.

చ. వెనుకటి కాళ్లుచేనొడిసి విక్కుచులాగినఁ గట్టుకంబము
ల్వెనఁగి పెకల్చి గీయనుచుఁ బెద్దయెలుంగున మోరద్రిప్పి వె
న్నని వినుముట్ట బఁత్రిక్రియ నూకొని చిమ్మిన సొమ్మలేక వెం
టనదిగి ముక్కుదన్ని హరిడాపలి కాల నురంబు లుర్లఁగన్

ఉ. అబిరుసైన తన్నునకు నాగి దిగుల్దిగనాడి గబ్బిపై
రా బలిమిన్పకల్బెఁ జెదరన్గుదురు ల్మ్రడి గోరలు న్జెవు

ల్గూబలు ద్రిప్పితెంపె హరి గొప్పకసిం బసవెత్తిమీఁదఱాఁ
గా బరుసైన ముష్టిఁగడఁకన్మలిద్రిప్పినఁగూలెనేన్గు దాన్.

గీ. క్రిందఁబడినదాని గీపెట్టఁగాఁదన్ని
తొండమమరఁబట్టి తూలవినరి
నేలఁ గొట్టఁజచ్చె నాలుక వెలిజాపి
మింట వేల్పుమూక మేలనంగ. ౧౮౩

కం. ఏనుఁగు పీనుంగై పడ
నాన న్మావటి దొలంగె నల్లయ్యకుశి
ద్దోనే తేరఁగ రాముఁడు
తానెదురంగాంచె జెట్టి తండము గరిడిన్. ౧౮౪

గీ. చూచి నడుముగట్టి సోమరులార మీ
లావుఁ జూపిరండు సావునిజము
పోటుబంటులనుచుఁ బొరినమ్మి మీరాచఁ
డోడఁగాంచి దిగులుతోడఁజచ్చు. ౧౮౫

సీ. అని కేరడంబాడ నందు చాణూరుఁడ
న్బలియుండు వడిలేచి పండ్లుగొరికి
పిలగాడవని ముందె తెలియంగఁ జెప్పితిఁ
బాల్నేతి పొగరునఁ బల్కెదార
నీవెంతనాకడ నిలువంగ నోపరు
పుడమిలో నెవ్వరుఁ బోలవినవె
కండ్లకొవ్వణగింతుఁ గదిసిన వెంటనే
త్రుళ్లుపాటిచోప్పటఁ జెల్లఁబోదు

గీ. కానలోనాల కదుపులఁ గాచునిన్నుఁ
గదియ వచ్చిన చచ్చు రక్కసుల గెడపి
విఱ్ఱవీగుచునా పోర బుఱ్ఱఁదెంపి
సంగడీలకు వేడుక సలిపెదఁజుమి. ౧౯౬

శా. మున్నీటం బడిపోయినం గడుపులో మోకాళ్లుసాప్పించిన
న్మన్నుంబై సవరించి డాగిన బిరానన్బాకి నోరొందిన
స్మన్నున్వన్నుకదాటి పోయినను బేర్మిన్బోడి బాపండవై
చన్నం గానల గోఁతులంగలిసినన్ జాఁగొట్టెద న్నిన్ననిన్

గీ. అనుచు నీసడించి యావుల దొరబిడ్డ
నడ్డగించె వాఁడు నంతఁమీద
ముష్టికుండు బలుని ముందర నెదుటాగె
సాటివారుజూచి సంతసింప. ౧౯౭

వ. ఇట్లా జట్టిపోటరు లాగిన నయ్యాల గాపరిపాపలలో లబ్బి
మగం డొచ్చెంబులేని మచ్చరంబునఁ గచ్చకిచ్చగించిన
జట్టింబట్టి పొట్టం గాలదట్టిన వాఁడట్టె లేచి కట్టల్కజట్టు
పట్టినట్టి నేలంగొట్ట నాగొల్లపట్టి పట్టుదప్పించి పైకెగరి
తొగరు కంట మంటలెగయ నడునెత్తి నెత్తురుజొత్తిల్లఁ
జెకొద్ది మొత్తిన నాసామికాఁడు మోము శేపురింపఁ గావ
రమ్మునఁ గడకాళ్లొడిసి చిక్కరిచుకొని దక్కతి వింకనిక్క
కుమని విసరి పసిదొరబిడ్డను బారవైచిన నానల్లనయ్యయ్యు
నెదురొడ్డి దొడ్డి కట్టుగఁజేతులొడ్డి జడ్డిగంబంట బిగించి
యూపిరి వెడలకుండఁ గుత్తుకయొత్తి పట్టిన నామల్లుం

డొల్లెడ సంపుగానక గిజగిజ తన్నుకొన నేలంబెట్టి గొంతు
కోలు కాలందొక్కిన సందులేక లోఁగ్రాలుకొన్న గాలి
వెనుకతూటన దరలెనట్లాతండు మడిసినంగని రాముండంత
దాఁకఁ దనుఁదాకిన పోటరితోఁ బోరిపోరి కూకటిపట్టున
బెట్టు పిడికిట నడచినఁ దొడితొడి వెడలి నెత్తురులతోడ
నోటనూపిరి వెడలి చనియె నిట్లయ్యిద్దరు పెద్దజట్టులుంబడిన
దక్కిన వారొక్కరక్కడ లేక పంచబంగాళంబై రదియుం
తఱము నెఱింగి కంసుండు. ౧౯౯

ఉ. కత్తియు వేడెముల్వేలయఁగా నిరుసేతుల మీరవచ్చినన్
గుత్తుకబంటి యారసము గూరిన వెన్నుఁడు మింటికేగి వా
నెత్తురు బాఱఁదన్ని నడినెత్తిఁ బగిల్చి చరిన్మడఁటు వే
యత్తఱిబాపి మామ నపుడంపె జమున్దొలు వంగ సత్తిచేన్

ఉ. ఆతని తమ్ము లన్న పడఁటూరసి రోసముతోడ వచ్చి గొ
ల్లాతఁడ నిన్నుఁదున్మి పగనార్చెదమంచు నెదుర్చ వాలుచే
నాతులువ ల్బడల్పడఁగ నప్పుడొనర్చెఁ జికాకుసేసెఁ బెక్
రాతికిఁ దాకినం దగరు రాఁబడునే గెలుపై తలంపఁగన్.

గీ. వారిపాటుసూచి వారలఁ గనుపట్టి
వారివార లెల్ల వారుతలఁగి
పారిరంతఁ గంసు పడఁతులు పెడతల
లడచుకొనుచు నేడ్పు రచటఁజేరి. ౨౦౨

శా. మింటన్వేల్పులు పూలవానఁ గురియన్మైన యూపచ్చర
ల్జంటల్గాఁ బలునట్టువల్సలుప నోజంబెట్టుగా మద్దెల

ల్వెట్టఁదట్టుచు మాంవుమోరలు జగన్వేగూడ వాతేఁడును
క్కంటింగూడుకవచ్చి చూచిమరలె నద్దన్నుతోనింటికిన్.

క. వక్కఁడగదాలుపు మది
కెక్కన సంతసముతోడ నెంతయుఁగూర్మిన్
మ్రొక్కుచుఁ దలిదండ్రులఁగని
చిక్కులువాసితిరె యంచు సేమంబరసెన్. ౨౦౪

శా. కన్నీరుబ్బున మించిపారఁ గొడుకున్నారాబుతో నక్కునం
దెన్నంజేరిచి తండ్రిమంటి మీఁకమీఁదే వెంటమన్నించెదో
యన్నన్వారలబోదుజేసి తమతాతా నుగ్రురావించి రా
మన్నంగా నొనరించె నెల్లరు వగల్మానంగనప్పట్టునన్.

గీ. ఆతనిపనుపుననాతుల
కేతీరునగాసితొలఁగి యెసగెడినటుల
నేతికొలఁదితాటోటుల
జేతందెగటార్చఁ గొదువలేదనజగముల్. ౨౦౬

వ. అంతమఱియును.

ఉ. పుట్టిననాటనుండి దనుఁబొందుగఁబెంచిన తండ్రి నందుని
గట్టిగఁ గౌఁగిలించి కొఱగాములువచ్చుట లెచ్చరించి య
ప్పట్టుననుండి రావనుచుఁ బల్కఁకుడెగ్గులు మీఁదఁగీడు లే
తట్టున గల్గినం దలఁప దాకొని మాన్పుదు నెన్నిరీతులన్.

సీ. అనియిట్టులూరార్చి యనిపినఁబయనమై
మందకుఁబోయి రింపొందివార
లన్వాలగొల్లల నాలమందలతోడ
వేడుకమనుపంగ వేగరులను

బనిచియుఁ దానేగుపల్లె నందఱఁజేరి
ముచ్చటలరయుచు ముదితలకుగఁ
గొలకల్గుటియుచు గురిగల నేస్తులఁ
గని కూర్మి నెరపియు గారవమునఁ

గీ. బసిచె నిక్కడ మదిరెలోఁ బెద్దరాచఁ
దుగ్గసేరుండు తేఁడుగా నునిచి తాను
తల్లితండ్రులవలెఁ బజతగవ్వులరసెఁ
గాలయువనాదు లలబరిగాఁ జరిప
ద్వాకరయొసర్చి యచ్చటఁజేరెఁ బిదప. ౨౦౯

కం. యీకతముగించి శుకముని
యేకతమజరించె జరిగ నేలికయును నే
పోకలుఁడిగి నల్లయ్యను
జోకందలపోసి మ్రొక్కిజొక్కుచునుండెన్. ౨౧౦

కం. సిరితేఁడు మేనమామం
దరిగినకత నెవ్వరేనిఁ దగఁ జదివిన నె
ల్లరు వినఁజెప్పిన సిరులం
బెరుగుచుఁ దదిముత్తి గంద్రు పెనువగ లుడుగన్

కం. చందురుఁ దలనమరిచి జడ
లందున వినువాఁకనిలిపి యరమేనునవిం
పొందఁగ మలపట్టం బెను
పొందించుచు నొసటకన్ను నొనరెడుసామీ. ౨౧౨

ఉ. చిచ్చటకన్ను వేదలల చిల్వాట కాలఁ బొసంగుమెట్టె వె
నఁ చెడి బంటు లాగడపు వేషములందు పిసాసులంట కా

డిచ్చుకు వచ్చులోఁగిలట యేవపుబూడెద మేననంట మే
లిచ్చుడిపేరు మీఁకొనరుకొట్టులో యుబ్రము గిత్తితత్తడీ.

పంచచామరం. కడానకొండ వెండిగట్టు కాపురంపుటిక్కవై
బెడంగుమీర మాని చట్టుబిడ్డమీఁది కూర్మి నీ
సడంబు లేక నిల్లటంచు సల్పురీతి నీకువల్
వడింజమర్చు మంచుగంటి వారనున్న వేలుపా.

సీ. ఇవపు పెన్మలబిడ్డ యొకిమీని నెనరు
చేఁదోఁ[illegible] యల్లిక దొలకువాఁడఁ
శాటిబండనుపేర బరగు నిల్వడినొప్పి
పురుషోత్తమాఖ్యఁ బెంపొందినాఁడ
గిన్నెపేరిటివాని వెన్నుండు గూల్చిన
కతలన్ని జతపెట్టఁ గడఁగినాఁడఁ
దెలుఁగునఁ గబ్బంబు గలిగింప సమకట్టి
తిందు మూఁడవపాళి మిటులముగిసె

గీ. దీనినెవ్వరు పుడమిని దీపులమరఁ
జదివినను బెద్దవారికి సరవిదెలుపఁ
దనకు దాని సిరుజ్జేరుఁ దలగుఁ గీడు
లట్టివారికి నల్లయ్య డనువుపరుప. ౨౧౫

కంస విజయము

మూఁడవపాళము ముగిసెను.

తప్పొప్పుల పట్టిక.

పీఠికలో 19 వ పేజీలో

తప్పు. మన కవిగారి అన్నగారైన ఆదెమ్మగారు

ఒప్పు. మన కవిగారి తమ్ముఁడైన ఆదిలక్ష్మమ్మగారు

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు	పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	12	కేము ... సేచి	లేము ... లేచి	38	12	రాలి	రాసి
5	1	ఫుట్టు	ఫుట్టు		15	రబ	రఘురబ
8	20	నతం	యతం	34	2	[illegible]	సేయుటు
9	19	వొట్టు..పాటు	పట్టు...పాటి	37	2	కృగిక	కృలిక
10	6	వేగాలు	వేవెలు		14	ట్టునఁజె	ట్టినచె
,,	10	జుట్టి	జుట్టు	39	[illegible]	రంబబ	రంబ
11	8	ట్లుఁటేని	ట్లున	42	19	పిపాను	పిసాను
	7	బుట్టు	పుట్టు	43	1	రేనిగేస్త	రాయనుంగ
12	16	జేర	చేర	46	2	జిగ్న	జిన్న
	17	వారుఁం	వాగలం		20	బెన్వడిక	చెన్వడిక
13	12	చెనటు	చెనటి	48	6	దాత	తాత
	18	కొమ్మలఁ	కొమ్మలు		14	యద్ద	యద్ద
14	16	నరపుడు	వరపుడు	50	1	పొంద్దువ	పొంద్దు
15	21	కేటుకి	కేటికి		14	తుదిగ	తుది
16	26	వఅలం	వఅలం	51	12	ఫుట్టి	పుట్టు
17	12	పెన్నఁ	పెన్నఁ	54	22	చాటున	చాటున
19	9	దవ్వలుదక్క	దవ్వలుదక్షు	55	7	బొట్టియ	పొట్టియ
	14	సామినిగొల్లడిం	సామియుగొ		16	యద్దైవ	యద్దైన
	,,	టబల్కిసా	ల్లనింటబుట్టువా	56	16	కూటికలు	కూటువలు
28	19	కడపలి	కడపటి		17	కొడు	కొడుదు
29	1	బొట్టి	బొట్టె		22	లూడలు	ల్దూడలు
31	11	లాటు	లాటు	57	20	ద్రొక్కుడు	ద్రొక్కుడు
	20	పబ	పజ		21	యూని	భూని

పుట.	పంక్తి	తప్పు	ఒప్పు
58	8	రుతె	యఁదె
	13	చరి..యమకక	సరి..మడుగక
59	9	వుందు	యుందు
65	1	వశం	వకం
	5	మచ్చ	మచ్చె
	15	దార్చి	దార్చి
	17	గనో	రినో
67	17	తరపురం	తఱపిమొ
68	4	బిరగ్గిజా	చియగ్గిపై
71	2	పడు	పడ
72	17	యుందాక	ఋందాక
73	3	జేయు	జేయుం
75	9	రల్లె	పల్లె
78	14	నొచ్చెనె	నొచ్చెగె
80	11	సబో	సంబో
82	9	కన్పె	కన్పె
83	4	దప్పుడు	దప్పుడు
84	8	నీటు	నేపు
84	8	గొల్లడఁ	గొల్లఁడ
	11	తడరటినుంచి	తడవులనుండి
		దాలుపనామొ	దాలివియాము
85	19	వెట్లు	లెట్లు
86	10	జాలరనిఁ	జాలరని
87	8	ల్వెను	ల్పెవి
	4	పుంబాపల్ల	పున్నాయన్గ
		విందూర	లందావి
	5	గాఁద్రేశతి	లొప్పుంశేని
		తీరో	తీయో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
89	11	టులవాద	టులఁద
90	4	తకన్ర్రుటు టు	తకన్ర్రుటుకటు
92	4	వాటినిం	వానినిం
	19	బ్రద్ధి	స్పద్ధ
93	1	త్మోరదం	త్మదం
	3	గాబా	గాఁబా
	4	త్రెంపు	తెంపు
	8	పయ్యా	వయ్య
	19	జెపుము	జెప్పుము
94	9	గట్టు	గట్టి
95	19	నుంచి	నుండి
97	4	ధలంటు	దలంటు
98	4	బొట్టు	బొట్టు
101	19	బ్రజ	పజ
102	4	తోఁజనియుపా	తో వెలలెఁబా
103	21	వను	పను
105	1	నవ్వుల	దవ్వుల
106	13	చేకాపు	చేకాయ
107	6	జేట్పాటు	చేడ్పాటు
112	8	తోటి	తోడి
113	21	యడ	ఇడ
114	2	రోకటి	రోఁకటి
	10	గేక	గ్రూఁక
117	14	లీఁడిది	లీఁడిబి
118	6	పైదది	పైదలి
	21	ప్రూనఁథి	ప్రూనపి
119	1	బొగడఁటా	బొగడత
120	17	కవి	కలి

పుట.	పంక్తి	తప్పు	ఒప్పు
121	6	బజ్యోరె	బమరె
122	11	జిలున	జిలుఁగు
124	18	తలఁపున	తలంపున
127	4	దత	దంత
	20	బెరిమం	బెరిమెం
128	4	తసోసె	తలఁపోసె
	11	తటి	తతి
129	17	దలమ	దల
130	1	నేస్నుజు	నేస్నుఁజెజు
	8	కత్రి	కతి
131	19	దిగుగు	దిగుగ
	20	మవాగ్లు	సువాగ్గ
	21	నఱక	నఱ
132	4	మంట	మంటి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
133	8	తిర	తి
134	2	వినిపం	వినఁబం
137	2	నాగా	న్గాగా
	18	యొపయొడపు	యొపయఁడపు
	19	వచ్చిరె	వచ్చినె
	20	వచ్చి	వచ్చు
138	15	దాచ్చి	దారివచ్చి
	16	కతల్ల	కతయొల్ల
139	8	ాోవల	ాోపల
	13	డెండము	డెందము
144	8	వక్రి	పక్రి
145	3	నేస్తుల	యునఁగుల
	17	దది	దుది

1-7 పద్యమునఁ బ్రాగస్థానమున నఱసున్న వలదు.

58వ పద్యము పిదప "అనికలంబి కందుఁజూపి" అనియుండును.

రెడ్డిరాణి

సచిత్రమాసపత్రిక

౧౯౨౩ అక్టోబరునుండి వెలువడుచున్నది.

మత, సాంఘిక, చారిత్రిక వ్యావసాయక విద్యావిషయములుండును.

సోదరులారా!

మన రెడ్డిసంఘమునకు చేయవలసిన పను లనేకము లున్నవి. వానిలో ఇపుడు క్రొత్తగా చేయవలసిన ప్రధానమైనపని రెడ్డిసంఘముయొక్క—పూర్వపు ఔన్నత్యమును వెల్లడిసేయుట.

పూర్వము రెడ్డిరాజులు పాలించిన సంస్థానముల వైభవము, రెడ్డియోధులు చేసిన యుద్ధముల ఇతిహాసము, రెడ్డిదాతలు చేసిన దానముల వివరములు, రెడ్డిపండితులు చూపిన అసమాన వైదుష్యము, రెడ్డికవులుచేసిన మధుర కవిత్వము, వారిచరిత్రలు, వారియొక్కయు వారునివసించిన కోటలయొక్కయు రూప పటములు, నవీనపద్ధతుల ననుసరించిన వ్యవసాయపు పనులు, పారిశ్రామిక పద్ధతులు, వర్తకరీతులు, ఇంక నిట్టివి అనేకములు ప్రకటించుటవలన నవీన రెడ్డిసంఘమున అనంతమైన చలనమును గలిగింప వచ్చును. కలిగింపవలెను. కలిగించుటకు మేము కటిబద్ధులమై ఉన్నాము.

ప్రయాసకు వెనుదీయకుండ ఈపనులన్నియు మేము నిర్వహించెదము. కులజులెల్లరును చందాదారులై మాకు తోడ్పడ గోరెదము. సంవత్సర చందా రు. 3-0-0 మాత్రమే

రెడ్డి బ్రదర్సు. రాయవరము, గోదావరి జిల్లా

భారతీ గ్రంథమండలి, సత్తెనపల్లి.

౧ విజయ.

ఇయ్యది చరిత్రాత్మకపరిశోధకనవల. ఇందాంధ్రవ్యక్తిత్వమును నాంధ్రయువతీలలామల ధీరత్వమును వెల్లివిరియుచున్నవి. విజయుని పరాక్రమ విజృంభణవిశేషమును గాంచిన ప్రత్యాంధ్రుని హృదయమునం దాశ్చర్యమును, వీరోత్సాహమును బరోపకార పరాయణత్వమును శరీరత్యాగత్వమును గలుగక మానవనియే నొక్కి చెప్పవచ్చును. వెల రు ౧-౦-౦

౨ హిమ్మత్ సింగ్.

భారతీయుల పౌరుషము, వీరోత్సాహము, మాతృదేశసేవానిరతి, జాతీయజీవనవికాసము, పెద్దలయందు గౌరవమును సమ్మిళితముం జేసి భాషాపాటవముతోడ నుత్సాహసంజనకముగ రచియింపంబడిన చారిత్రికనవల. మీపూర్వుల ఔన్నత్యము నొకసారి స్మరించి మీదేశమునుగాంచుడు. మీధర్మము, మీఆశయము, మీసంకల్పములను స్థిరీకరింపుడు. ఈవిషయముల నన్నింటి నభివృద్ధి బఱచుకొనందలంతురేని నిజముగ వెంటనే యీగ్రంథమును జదువవలయును. హిమ్మత్ సింగుని సాహసము, ధైర్యము, ఎత్తుగడలు, పితృభక్తి అత్యద్భుతముగ వర్ణింపంబడినవి. సవతితల్లియొక్క కుట్రలు, రాజవిద్రోహుల దుష్ప్రయత్నములు అవి విధ్వంసమగుట హృదయరంజకముగ కథకుం దగిన భాషలో వర్ణింపంబడినవి. ఆంగ్లమును జదువనేర్చిన ప్రతి భారతీయుండును జదువ వలసిన గ్రంథము ౨౭౦ పుటలు గ్రంథము వెల రు ౧-౮

3 లోకనాయక శతకము.

భక్తిప్రతిపాదితమై, సర్వమతసమ్మతమై, నిసర్గనిర్మలనీతిబోధకమై, వినయసౌశీల్య సంభావనమై వఱలు నీలోకనాయకశతకము మతవివక్షత లేక సర్వాంధ్రులుం బఠింపవలసినది. వెల రు ౦-3-౦

రాంబోవు గ్రంథము.

ముకుందవిలాసము.

ఇదియొక ప్రాచీన కవీంద్ర విరచిత ప్రబంధరాజము. ప్రాచీన పండిత మనీషుండగు కాణాద పెద్దన విరచిత గ్రంథము ఇందు భద్రాపరిణయము సలక్షణముగను, నవరసభరితముగను వర్ణింపంబడినది. కవిత్వ మనర్ఘమముగను నిరాతంకముగను, అచ్చటచ్చట ద్వ్యర్థిగను, ఆనంద దాయకముగను, సులభ గ్రాహ్యముగను, భావగర్భితముగను, విపులముగను నుండి చదువరుల నుత్సాహపరులం జేయును. చదువంజదువ నువిళ్ళూరంజేయును. పెద్దన వ్రాసిన కావ్యమన పెద్దనదా. అందరును జదివియే దీరవలయును. త్వరలో వెలువడును.

భారతీ గ్రంథమండలి, సత్తెనపల్లి. } గాదె రామకోటిరెడ్డి, సంపాదకుఁడు.

విద్యార్థి

మాసపత్రిక.

ఇందు మత, సాంఘిక, నైతి, కార్థిక కవిత్వసహకార, చారిత్రక, గ్రామపునర్నిర్మాణ, భాషా, వ్యవసాయక, పారిశ్రామిక విద్యావిషయిక గద్యపద్య వ్యాసములు ప్రచురింపఁబడుచుండును. క్రౌను 32 పుటలు. చందా చాలా స్వల్పము. సం॥ నకు అ ౹౹ మాత్రమే! తపాలాచీట్ల నంపవచ్చును. ప్రోత్సహింపుడు!

సంపాదకుఁడు—

విద్యార్థి సత్తెనపల్లి

...దారులకు
గ్రంథాలయములకు

బహుమానము.

ఈ క్రింద వివరించిన రూ 9—0—0 విలువగల పది గ్రంథములు ఒకసారి కోరినవారికి పోస్టేజితో సహా రూ 4-0-0 మాత్రమే. ఈగ్రంథము లొకసారి కోరినవారు చందాదారులుగ ప్రవేశింప దలంచిన ప్రవేశ రుసుము లేకయే చేరవచ్చును.

1 ఉగ్రభైరవము (కేలికో డిటెక్టివ్ నవల, చిత్రపటముతో సహా 160 పుటలు. 2 సర్వమంగళ (సాంఘికనవల రెండు కేలికో బైండు 216 పుటలు) 3 పద్మరాగము (డిటెక్టివ్ నవల 245 పుటలు) 4 చపల లేక చాంద్ బీబీ (డిటెక్టివ్ నవల 237 పుటలు) 5 విషమ రహస్యము (డిటెక్టివ్ నవల 226 పుటలు) 6 కాళీఘట్ట రహస్యములు (డిటెక్టివునవల 173 పుటలు) (The mysteries of Calcutti) 7 దుర్గాదాస్ 5 అంకములనాటకం.) 8 కాంతాపహారణము (5 అంకముల నాటకం) 9 మురళీధ్వని (భావకవిత) 10 గాంధీశతకము ...ములు.)

షరా:— రెండుగాని అంతకు హెచ్చుగాగాని కోరిన యెడల ఖర్చులు మాత్రమే భరించెదము. విలువ ప్రత్యేకము

వలయువారు:— భాగవతుల నృసింహశర్మ, వేగుజుక్క గ్రంథమాల, పూడిపెద్దివారివీధి,
బరంపురం, (గంజాంజిల్లా) అని వ్రాయవలెను.

రత్నగిరి

ఆంధ్రమునను కన్నడమునను ప్రకటింపఁబడు మాసపత్త్రిక.

ఆంధ్ర, ద్రవిడ, కర్ణాటక రాష్ట్రములందలి 35 లక్షల జనసంఖ్యగల రెడ్ల పూర్వాపరస్థితిగతులను దెలుపు పత్త్రికారాజ మిది యొకటియే!

సాహిత్య, మత, సాంఘిక, రాజకీయ, చారిత్రిక, వైజ్ఞానిక, వ్యవసాయిక, విద్యావిషయక, ఆరోగ్యాది వివిధ విషయముల గూర్చిన వ్యాసములును, కథలు, నాటకములు, నవలలు, పద్యములు, ఉత్తమ మహాశయులజీవితములు, మున్నగునవి ప్రకటింపఁబడును.

ప్రకటనలు సులభరేటున కంగీకరింతుము. చందాను మొదట మనియార్డరుగా బంపవలెను. సంవత్సర చందా 2 మాత్రమే.

మేనేజరు „రత్నగిరి„,
హోసూరు పోస్టు, సేలంజిల్లా

END OF
TITLE